జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం

ఆదిలాబాద్, హైదరాబాద్ | గురువారం 22 జనవరి 2026 | సంపుటి: 18 | సంచిక: 317 | పేజీలు: 12 | వెల: రూ.5 | RNI No : TELTEL/2008/24799

విశ్వావసు నామ సంవత్సరం , పుష్య మాసము , ఉత్తరాయణము , హేమంత ఋతువు , సూర్యోదయం : 06:44 AM , సూర్యాస్తమయం : 06:15 PM. దిన ఆనందాది యోగము : శుభ యోగము, ఫలితము: కార్య జయము

Published from ADILABAD, RANGAREDDY (HYDERABAD), NIZAMABAD, WARANGAL http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com

## ఢిల్లీలో మరోమారు క్షీణించిన గాలి నాణ్యత

న్యూఢిల్లీ,జనవరి21(ప్రజాజ్యోతి): ఢిల్లీలో గాలి నాణ్యత మరింతగా క్షీణించాయి. గతంకంటే గాలి నాణ్యతలు కొంత మెరుగుపడినప్పటికీ.. ఎక్యూఐ స్థాయిలు వెరీపూర్ కేటగిరీలోనే కొనసాగతున్నాయి. బుధవారం ఉదయం 9 గంటలకు ఎక్యూఐ 339గా వద్ద నమోదైంది.

మిగతా1 2లో..

## గణతంత్ర దినోత్సవ వేళ ఉగ్రదాడులకు ప్లాన్

హెచ్చరించిన నిఘా వర్గాలు

న్యూఢిల్లీ,జనవరి21(ప్రజాజ్యోతి): గణతంత్ర దినోత్సవాన్ని లక్ష్యంగా చేసుకుని భారత్‌లో ఉగ్రదాడులు జరిగే అవకాశాలున్నాయని నిఘా వర్గాల తాజా సమాచారం. ఈ సమాచారంతో

మిగతా 2లో..

## ఐరోపా దేశాల తీరుపై ట్రంప్ అసహనం

అమెరికాలో ఆర్థికంగా ఎంతో అభివృద్ధి సాధించాం

గ్రీన్ లాండ్‌పై వెనకడుగు లేదన్న ట్రంప్




దావోస్,జనవరి21(ప్రజాజ్యోతి): ఐరోపా దేశాలపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. ఐరోపా కూటమి సరైన దిశలో వెళ్లడం లేదని విమర్శించారు. పెద్దఎత్తున వచ్చే వలసలపై ఇక్కడ నియంత్రణ లేదన్నారు. స్విట్జర్లాండ్ లోని దావోస్ వేదికగా జరుగుతున్న 'ప్రపంచ ఆర్థిక వేదిక సదస్సులో పాల్గొని ప్రసంగించిన ఆయన.. తన పాలనలో అమెరికా అభివృద్ధి పథంలో అద్భుతంగా దూసుకెళ్తుందన్నారు. దేశంలో ద్రవ్యోల్బణాన్ని కట్టడి చేశామని, ప్రపంచ ఆర్థిక ఇంజిన్‌గా అమెరికా నిలుస్తోందన్నారు. ఈ సదస్సుకు హాజరైన ఎంతో మంది మిత్రులు, కొందరు శత్రువులకు శుభాకాంక్షలు. నన్ను ఎన్నుకున్నందుకు అమెరికా ప్రజలు సంతోషంగా ఉన్నారు.

మిగతా 12లో..

# 12,500 కోట్ల పెట్టుబడి

## హైదరాబాద్‌లో రీసెర్చ్ సంస్థ ఏర్పాటుకు బ్లైజ్ అంగీకారం

### రష్మీ గ్రూప్ 12500 కోట్లతో స్టీల్ ప్లాంట్ ఏర్పాటు

వివిధ సంస్థలతో చర్చలు.. ఎంవోయూలు

వేయికోట్ల పెట్టుబడులకు సర్గడ్ సంస్థతో ఎంవోయు

దావోస్ సదస్సుకు ఫాలో అప్ హైదరాబాద్ సదస్సు

వరల్డ్ ఎకనమిక్ ఫోరమ్‌లో సీఎం రేవంత్ ప్రతిపాదన



### దావోస్ వేదికపై చిరు ప్రత్యక్షం



హైదరాబాద్,జనవరి21(ప్రజాజ్యోతి): స్విట్జర్లాండ్‌లోని దావోస్‌లో జరుగుతున్న ప్రపంచ ఆర్థిక సదస్సులో మెగాస్టార్ చిరంజీవి తళుక్కుమన్నారు. తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డితో కలిసి ప్రముఖ సినీనటుడు

మిగతా 12లో..

హైదరాబాద్,జనవరి21(ప్రజాజ్యోతి): వరల్డ్ ఎనమామిక్ ఫోరం ఫాలోఅప్ సదస్సును ఏటా నిర్వహించాలని తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి ప్రతిపాదించారు. దావోస్‌లో జరుగుతున్న సదస్సులో ఆయన ఈ అంశాన్ని ప్రస్తావించారు. ప్రతి సంవత్సరం జులైలో హైదరాబాద్‌లో దీన్ని నిర్వహించాలని కోరారు. సీఎం ప్రతిపాదనకు గ్లోబల్ బిజినెస్ లీడర్లు, పాలసీ నిర్ణేతలు మద్దతు తెలిపారు. ఇదిలావుంటే వివిధ కంపెనీల ప్రతినిధులతో భేటీ అయిన సీఎం రేవంత్ పలు రంగాల్లో పెట్టుబడులకు సంబంధించి ఒప్పందాలు కుదుర్చుకున్నారు. స్విట్జర్లాండ్‌లోని దావోస్‌లో జరుగుతున్న వరల్డ్ ఎకనామిక్ ఫోరమ్ 2026 సదస్సు సందర్భంగా అమెరికాకు చెందిన సర్గడ్ సంస్థతో తెలంగాణ ప్రభుత్వం కీలక అవగాహన ఒప్పందం కుదుర్చుకుంది. ప్రపంచ ఆర్థిక సదస్సులో సీఎం రేవంత్ రెడ్డితో ఆ సంస్థ సీఈఓ భేటీ అయ్యారు. ఈ సందర్భంగా తెలంగాణలో మెయింటెనెన్స్, రిపేర్ అండ్ ఓవర్‌హాల్ యూనిట్‌ను ఏర్పాటు చేసేందుకు ఆ సంస్థ ముందుకు వచ్చింది. రాబోయే 3 నుంచి 5 సంవత్సరాల్లో రూ. 1,000 కోట్ల పెట్టుబడులకు రాష్ట్ర ప్రభుత్వంతో ఒప్పందం కుదుర్చుకుంది. ఈ ఎమ్ఆర్ఓ కేంద్రాన్ని వరంగల్ లేదా ఆదిలాబాద్‌లో ఏర్పాటు చేసేందుకు ప్రణాళికలు సిద్ధమవుతున్నాయి. దీంతో రాష్ట్రం.. విమానయాన, ఏరోస్పేస్ రంగాల్లో మరింత బలోపేతమయ్యే అవకాశం ఉంది. అలాగే.. కాలిఫోర్నియా కేంద్రంగా ఉన్న బ్లైజ్ కంపెనీతో

మిగతా 2లో..

# కొనసాగుతోన్న సీఎం దావోస్ పర్యటన

- పలు కంపనీల ప్రతినిధులతో భేటీ
- టాటా ఛైర్మన్‌తో సీఎం రేవంత్ భేటీ
- స్టేడియాల అభివృద్ధికి సహకరించాలని వినతి
- తెలంగాణలో ఏబీ ఇన్‌బెవ్ యూనిట్ విస్తరణకు సిద్ధం
- హైదరాబాద్‌లో తొలి స్విస్ మాల్ ఏర్పాటుకు సిద్ధం
- దావోస్ వేదికగా సీఎం రేవంత్ రెడ్డితో అవగాహన
- తెలంగాణలో క్లీన్ ఎనర్జీ రంగంలో పెట్టుబడి
- 6వేల కోట్ల పెట్టుబడికి స్లోవేకియా సంస్థ అంగీకారం
- సీఎం రేవంత్‌తో సంస్థ ప్రతినిధుల భేటీ
- రాష్ట్రంలో తొలి బ్యూటీ టెక్ గ్లోబల్ కెపాబిలిటీ సెంటర్
- సీఎం రేవంత్‌తో లోరియల్ సంస్థ సిఇవో భేటీ

దావోస్,జనవరి21(ప్రజాజ్యోతి): తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి దావోస్ పర్యటన కొనసాగుతోంది. బుధవారం ఆయన టాటా గ్రూప్ ఛైర్మన్ నటరాజన్ చంద్రశేఖరన్‌తో భేటీ అయ్యారు. ఈ సందర్భంగా హైదరాబాద్‌లో స్టేడియాల అభివృద్ధికి సహకరించాలని ఆయన్ను సీఎం కోరారు. విజన్-2047 లక్ష్యాలు, పెట్టుబడులకు ఉన్న అనుకూల విధానాలను వివరించారు. హైదరాబాద్‌లో స్టేడియాల అభివృద్ధికి టాటా గ్రూప్ సంసిద్ధత వ్యక్తం చేసింది. మూసీ నది పునరుజ్జీవంలో భాగస్వామ్యానికి, రాష్ట్రంలో హోటళ్లు, రిసార్ట్స్ ఏర్పాటుపై చంద్రశేఖరన్ ఆసక్తి చూపారు. రాష్ట్రంలో కొత్త మ్యానుఫాక్చరింగ్ యూనిట్ల ఏర్పాటుపై కూడా ఇరువురి మధ్య చర్చ జరిగింది. ఇదిలావుంటే ప్రపంచంలో అతిపెద్ద బీరు తయారీ సంస్థగా పేరుగాంచిన ఏబీ ఇన్‌బెవ్ , తెలంగాణలో ఇప్పటికే ఉన్న తన తయారీ యూనిట్‌ను విస్తరించేందుకు భారీగా పెట్టుబడి పెట్టనున్నట్లు వెల్లడించింది. ఈ కంపెనీ ప్రపంచవ్యాప్తంగా 50కుపైగా దేశాల్లో సంస్థ కార్యకలాపాలు నిర్వహిస్తోంది. ప్రపంచ ఆర్థిక

మిగతా 2లో..





# ఒకేరోజు ముగ్గురు రైతుల ఆత్మహత్య

## తెలంగాణ దుర్భర పరిస్థితులకు నిదర్శనం

## ప్రభుత్వ తీరుపై మండిపడ్డ బీఆర్ఎస్ నేత కేటీఆర్

రైతులకు 25 లక్షల చొప్పన ఎక్స్‌గ్రేషియా డిమాండ్

మున్సిపల్ ఎననికలకు మేం సిద్ధం

స్థానిక సమస్యల ఆధారంగానే ప్రజల తీర్పు

కాంగ్రెస్‌కు ఓటేస్తే జిల్లాలు ఎత్తేయడం ఖాయం

హైదరాబాద్,జనవరి21(ప్రజాజ్యోతి): తెలంగాణలో ఒకే రోజు ముగ్గురు అన్నదాతలు ఆత్మహత్య చేసుకోవడం అత్యంత ఆందోళన కరమని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆవేదన వ్యక్తం చేశారు. సమైక్యరాష్ట్రంనాటి సంక్షోభ పరిస్థితులు తెలంగాణవ్యాప్తంగా నెలకొని ఉన్నాయనడానికి వేర్వేరు ప్రాంతాల్లో జరిగిన ఈ ఘటనలే నిదర్శనమని అన్నారు. ఆదిలాబాద్, మెదక్, జయశంకర్ భూపాలపల్లి జిల్లాల్లో ముగ్గురు రైతుల నిండు ప్రాణాలను పొట్టన పెట్టుకున్న పాపం ముమ్మాటికీ ఈ చేతకాని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిదే అని మండిపడ్డారు. భూపాలపల్లిలో కోడెల సదానందం, మెదక్ లో దేవ్ సోత్ సర్వేశ్, ఆదిలాబాద్ లో జాదవ్ అంకుష్ కుటుంబాలకు ప్రభుత్వం వెంటనే 25 లక్షల ఎక్స్ గ్రేషియా చెల్లించి ఆదుకోవాలని కేటీఆర్ డిమాండ్ చేశారు. ఈ ముగ్గురు రైతుల ఆత్మహత్యలకు అప్పులే ప్రధాన కారణం కావడం, రేవంత్ సర్కారు మోసాలను, అబద్ధపు హామీల పేరిట చేసిన తీరని ద్రోహాన్ని

మిగతా 2లో..

## రాజకీయ ప్రయోగశాలగా సింగరేణి

బీఆర్ఎస్ బాటలోనే కాంగ్రెస్ పయనం

అన్ని రకాలుగా సింగరేణి విధ్వంసం

ప్రభుత్వం కోరితే సిబిఐ విచారణకు సిద్ధం

కేంద్రమంత్రి కిషన్ రెడ్డి వెల్లడి



న్యూఢిల్లీ,జనవరి21(ప్రజాజ్యోతి): సింగరేణిని రాజకీయ ప్రయోగశాలగా మార్చారని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి ఆరోపించారు. గతంలో బీఆర్ఎస్, ఇప్పుడు కాంగ్రెస్ విధ్వంసం చేస్తున్నాయన్ని ÷ర్ అయ్యారు. నైనీ కోలి విషయంలో కేంద్రం సహకారం అందిస్తోందన్నారు. ఢిల్లీలో కిషన్ రెడ్డి మాట్లాడుతూ 'సింగరేణిని అన్ని రకాలుగా విధ్వంసం చేశారు. బీఆర్ఎస్ ఎలా పనిచేసిందో కాంగ్రెస్ అలానే పనిచేస్తుందన్నారు. దేశ బొగ్గు

మిగతా 12లో..

## మేడారంలో జాతర సందడి

భారీగా తరలి వస్తున్న భక్త జనం

ఘనంగా మండమెలిగె పండగ నిర్వహణ

గద్దెల వద్ద పూజారుల ప్రత్యేక పూజలు

ములుగు, జనవరి21(ప్రజాజ్యోతి): మేడారం సమ్మక్క సారలమ్మ దేవతల మండ మెలిగే పండు గను పూజారులు

మిగతా 12లో..

## 47 మంది కమిషనర్ల బదిలీ

తక్షణం విధుల్లో చేరాలని ఆదేశం

హైదరాబాద్,జనవరి21 (ప్రజాజ్యోతి): మున్సిపల్ ఎన్నికలకు ముందు పలువురు కమిషనర్లను ప్రభుత్వం బదిలీ చేసింది. తెలంగాణలో మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం బదిలీలు చేపట్టింది. ఏకంగా 47 మంది మున్సిపల్ కమిషనర్లను బదిలీ చేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. తక్షణమే విధుల్లో చేరాలని అధికారులకు ఆదేశాలు ఇచ్చింది.

మిగతా 12లో..

## మున్సిపల్ ఎన్నికలకు జాగృతి దూరం

ఎవరు కోరినా మద్దతు ఇస్తాం

ఫోన్ ట్యాపింగ్ తుదిదశకు చేరుతుందన్న నమ్మకం లేదు

మీడియాతో జాగృతి అధ్యక్షురాలు కవిత



హైదరాబాద్,జనవరి21(ప్రజాజ్యోతి): జాగృతి ఇంకా పూర్తిస్థాయి రాజకీయ పార్టీగా మారలేదని.. అందుకే ఈ ఎన్నికల్లో పోటీ చేయడం లేదని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత స్పష్టం చేశారు. త్వరలో జరగనున్న మున్సిపల్ ఎన్నికలపై కవిత కీలక వ్యాఖ్యలు చేశారు. తెలంగాణ ఉద్యమకారుడు ముచ్చర్ల సత్యనారాయణ జయంతి సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో కవిత మాట్లాడారు. మున్సిపల్ ఎన్నికల్లో ఎవరు మద్దతు కోరినా ఇస్తామని కవిత తెలిపారు. అవసరమైన చోట తనతో పాటు జాగృతి నేతలు ప్రచారం చేస్తారని చెప్పారు. ఫోన్ ట్యాపింగ్ కేసు తుదిదశకు

మిగతా 12లో..

# సంపాదకీయం

## లోక్‌పాల్ తోనే రాజకీయ అవినీతికి అడ్డుకట్ట !

త్వం శుంఠ అంటే..త్వం శుంఠ అన్నట్లుగా తెలుగు రాష్ట్రాల్లో రాజకీయాలు నడుస్తున్నాయి. అధికారంలో ఉన్నప్పుడు అవినీతికి తెగించడం..వేలకోట్లు సంపాదించడం..అధికారం పోయాక, అధికారంలో ఉన్న పార్టీల అవినీతి గురించి ప్రశ్నించడం చూస్తున్నాం. అధికారంలో ఉన్న వారు, అధికారంలో ఉండి విపక్షం లోకి వచ్చిన వారు చేసిన అవినీతి వల్ల ఇప్పుడు తెలుగు రాష్ట్రాల్లో కోలుకోలేని అప్పుల్లో కూరుకుని పోయాయి. ఇది వాస్తవం. విభజన వల్ల జరిగిన మేలు ఇదే. ఇందుకు నాలుగు పార్టీల నాయకులు బాధ్యులు. బిఆర్‌ఎస్‌గా మారిన టిఆర్‌ఎస్, కాంగ్రెస్, తెలుగుదేశం, వైకాపాలు ఈ అప్పులకు బాధ్యత వహించాలి. తెలుగు రాష్ట్రాల అప్పులను ఈ పార్టీల నుంచి వసూలు చేయాలి. అప్పుడే ఈ రెండు రాష్ట్రాలు అప్పుల ఊబినుండి బయటపడతాయి. ఇకపోతే నేతలకు సవాళ్లు విసురకోవడం అలవాటుగా మారింది. అధికారంలో ఉండగా తాము చేసిన తప్పులను కప్పి పుచ్చుకునేందుకు, ఇప్పుడు అధికారంలో ఉన్న పార్టీలను నిందస్తున్నారు. ఇందులో ఎవ్వరేమీ తక్కువ తినలేదు. అందుకే రాజకీయ అవినీతిపై ఉన్నతస్థాయి దర్యాప్తు జరగాలి. సాధారణ పోలీసులతో ఇది సాధ్యం కాదు. ప్రత్యేక వ్యవస్థను రూపొందించాలి. అన్నా హజారే కోరినట్లుగా లోక్‌పాల్ వ్యవస్థను తీసుకుని రావాలి. అప్పుడే స్వతంత్ర దర్యాప్తు కొనసాగుతుంది. అవినీతిపై నిగ్గు తేలుస్తారు. రాజీకయ పార్టీలు అవినీతికి పాల్పడితే కఠిన చర్యలకు చట్టాలు తేవాలి. ప్రస్తుత సమాజంలో బాగా వేళ్లూనుకున్న అవినీతి ఎక్కడయినా ఉందంటే అది రాజకీయ పార్టీల్లోనే. పటిష్ట లోక్‌పాల్ వ్యవ్‌స్థ ద్వారానే అవినీతి నేతలను శిక్షించగలం. అందుకు ప్రజా ఉద్యమాలు రావాలి. ఆప్ ఉద్యమంలా కాకుండా ప్రజలు, మేధావులు కలసి ఉద్యమించాలి. ఇక తెలుగు రాష్ట్రాల విషయాలకు వస్తే జగన్, వైకాపా అవినీతిపై ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదు. కెసిఆర్, ఆయన కుటుంబం, బిఆర్‌ఎస్ నేతల అవినీతిపైనా చర్యలు ముందుకు సాగడం లేదు. తాజాగా కాంగ్రెస్ అవినీతి బట్టబయలు అయ్యింది. ఈ క్రమంలో వీరి అవినీతిపై చర్యలు ఉంటాయనుకోవడం కూడా అత్యాశే అవుతుంది. తెలంగాణ రాజకీయాలను కుదిపేస్తున్న ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంలో సిట్ తన దర్యాప్తును ముమ్మరం చేసింది. రెండేళ్లుగా సాలీడు దారంలా సాగుతోంది. ఇందులో భాగంగా తాజాగా మాజీ మంత్రి హరీష్‌రావును సిట్ అధికారులు 7 గంటలపాటు విచారించారు. సిట్ విచారణపై ఇప్పుడు బిఆర్‌ఎస్ నేతలు ఎదురుదాడికి దిగుతున్నారు. రేవంత్ రెడ్డి నీకు దమ్ముంటే నాకు నోటీసులు ఇవ్వడం కాదని, రాజకీయంగా కొట్లాడుదాం అని హరీష్ రావు సవాల్ విసిరారు. కాళేశ్వరం సహా అనేక అవినీతి కేసులు ఉన్నా ఆ పార్టీ నేతలు బరితెగించి మాట్లాడుతున్నారు. వారి అవినీతిని ప్రశ్నిస్తున్న అధికార కాంగ్రెస్ నేతలు తామూ అవినీతి బురదలో కూరుకు పోయారు. ఒక్కో మంత్రి మీద ఒక్కో అవినీతి బయటపడుతోంది. దీనినిబట్ట అవినీతి రాజకీయ పార్టీల హక్కుగా మారిందని అర్థం చేసుకోవాలి. ఫోన్ ట్యాపింగ్, ఈ కార్ రేసు, కాళేశ్వరం వంటివనీ పిచ్చకుంట్ల, లొట్టపీసు కేసులని బిఆర్‌ఎస్ వాదిస్తోంది. కాగ్రెస్ పై ప్రజలు తిరగబడే రోజులు దగ్గర లోనే ఉన్నాయని హరీష్ రావు వ్యాఖ్యానించడం, ఆయన తప్పించుకునే రాజకీయ తెలివిని ప్రదర్శించారని గుర్తించాలి. ఇకపోతే సింగరేణి సంస్థ నిబంధనలు మార్చి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తన బావమరిదికి రూ.1,600 కోట్ల టెండర్లు కట్టబెట్టారని బిఆర్‌ఎస్ నేతలు ఆరోపిస్తున్నారు. బొగ్గు కుంభకోణంపై నిగ్గు తేల్చడం కోసం సీబీఐతో విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ సర్కార్ అనేక కుంభకోణాలకు పాల్పడిందని, రాష్ట్రాన్ని అధోగతి పాలు చేసిందని మండిపడ్డారు. మంత్రుల వద్ద వాటాల పంచాయితీ నడుస్తున్నదని దుయ్యబట్టారు. గతంలో సింగరేణిపై ఏ ప్రభుత్వం కూడా అజమాయిషి చేయలేదని, కానీ, రేవంత్ సర్కార్ మాత్రం అజమాయిషీ చేస్తూ, తద్వారా సంస్థను నిర్వీర్యం చేస్తున్నదని దుయ్యబట్టారు. మొత్తానికి వజ్రాన్ని వజ్రంతోనే కోయాలని అంటారు. అవినీతి ఆరోపణలను అవినీతి ఆరోపణలతో తిప్పికొట్టడం ఇప్పుడు రాజకీయ పార్టీలకు అలవాటుగా మారింది. సింగరేణి సంస్థకు నష్టం చేకూరేలా చేస్తున్నారన్న ఆరోపణలు వచ్చినప్పుడు దానిని సరిదిద్దుకొని సంస్థ ఖజానాకు గండి పడకుండా చర్యలు తీసుకోవాల్సిన బాధ్యత అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీది. సింగరేణిపై కాంగరెస్, బిఆర్‌ఎస్ పార్టీలు గద్దల్లా పడి దోచుకుంటున్నారని బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు రామచంద్రరావు ఆరోపించారు. బొగ్గు మంత్రిగా ఉన్నా కిషన్ రెడ్డి ఏం చేస్తున్నట్లు అన్నది చెప్పాలి. కేంద్రం నిజాయితీగా ఎందుకు వ్యవహరించడం లేదు. అవినీతిపరులను ఎందుకు బోను ఎక్కించడం లేదు. ఇవన్నీ శేష ప్రశ్నలు. సాధారణ టెండర్లలోనూ బిడ్ వేసే ముందు కాంట్రాక్టర్లు పనిచేసే ప్రాంతాన్ని సందర్శించి టెండర్ నోటిఫికేషన్‌లో పేర్కొన్న వివరాలతో బేరీజు వేసుకుంటారు. ప్రీబిడ్ సమావేశంలో తమ అనుభవాలు, సమస్యలు, అభ్యంతరాలను అధికారుల ముందు ఉంచి పరిష్కారాలు, వెసులుబాట్లను ప్రతిపాదిస్తారు. కానీ సింగరేణి టెండర్లు మైనింగ్‌కు సంబంధించినవైనందున భౌగోళిక పరిస్థితులతో ముడిపడి ఉంటుంది. అవినీతి వ్యవహారాలు పునరావృతం కాకుండా ఉండాలంటే కచ్చితంగా టెండర్ నోటిఫికేషన్‌లోనే కొత్త షరతులు పెట్టాల్సి ఉ ంటుంది. ఒడిశా అంగూల్ జిల్లాలోని నైని కోల్‌బ్లాక్‌ను 2015లో దక్కించుకున్న సింగరేణి సంస్థ, 2200 ఎకరాల విస్తీర్ణంలోని ఆ బ్లాకులో 200 ఎకరాల విస్తీర్ణానికి బీఆర్‌ఎస్ హయాంలోనే టెండర్లు పూర్తి చేసి, పనులు అప్పగించింది. కాంపిటీటివ్ బిడ్డింగ్ విధానంలో ఐదేండ్ల పాటు బొగ్గు వెలికితీతకు పిలిచిన ఆ టెండర్లలో ఐదు సంస్థలు పోటీపడ్డాయి. చివరికి వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డికి చెందిన వీపీఆర్ సంస్థ టెండర్ దక్కించుకున్నది. రోజుకు 30వేల క్యూబిక్ మీటర్ల ఓబీని ఈ సంస్థ వెలికి తీస్తున్నది. అతను కూడా రాజకీయ పార్టీకి చెందిన వాడే ఆవడంతో అవినీతికి ఆస్కారం ఏర్పడింది. టెండర్ విధానాన్ని పారదర్శకంగా నిర్వహించాలనుకుంటే సైట్‌ను పరిశీలించిన ప్రతి కంపెనీకి ఇప్పటికే సర్టిఫికెట్లు జారీ చేయాల్సి ఉన్నది. ఆ మేరకు సుశీ కంపెనీతో పాటు పలు కంపెనీలు కూడా పదేపదే అధికారులకు ఫోన్ చేసి తమకు సర్టిఫికెట్ జారీ చేయాలని కోరుతున్నా అధికారులు జారీ చేయలేదంటే.. ప్రభుత్వ పెద్దల ఆదేశాల కోసం వేచి చూస్తున్నారనేది బహిరంగ రహస్యం. అయితే నైనీ టెండర్లకు సంబంధించి అసలు ఈ సర్టిఫికెట్ ఎవరు జారీ చేయాలనే దానిపైనా సింగరేణిలో స్పష్టత లేదనే ప్రచారం జరుగుతుందంటే పక్రియ ఎంత గుడ్డిగా కొనసాగుతున్నదో అర్థం చేసుకోవచ్చు. ఈ వ్యవహారంలో విచారణ జరగాలి. కాంగ్రెస్ రెండేళ్ల పాలనలో వస్తున్న ఆరోపణలపై విచారణ జరగాలి. బిఆర్‌ఎస్ పదేళ్ల పాపాలపైనా విచారణ సాగాలి. చంద్రబాబు, జగన్ పాపాలపైనా విచారణ జరగాలి. అందుకు లోక్‌పాల్ ఒక్కటే శరణ్యం.

## ఒకేరోజు ముగ్గురు రైతుల ఆత్మహత్య

మొదటిపేజీ తరువాయి..

అడుగడుగునా ఎత్తిచూపుతోందని అన్నారు. రుణమాఫీ పేరిట చేసిన నయవంచనకు తోడు, పెట్టుబడి సాయానికి పాతరేయడం, చివరికి యూరియాను కూడా ఎగ్గొట్టి దిగుబడిని దెబ్బతీయడంతో కాంగ్రెస్ పాలనలో తెలంగాణ అన్నదాత పరిస్థితి అనాథలా మారిందని అన్నారు. కేవలం రెండేళ్ల కాలంలోనే దాదాపు 900 మంది రైతులు గుండెపగిలి బలవన్మరణాలకు పాల్పడినా ఈ సన్నాసి సర్కారుకు ఇప్పటికీ సోయి రాలేదని కేటీఆర్ మండిపడ్డారు. పదేళ్లు ధైర్యంగా బతికిన రైతు కుటుంబాల్లో ఇవాళ మోగుతున్న ఈ మరణమృదంగానికి రేవంత్ సర్కారు భారీ మూల్యం చెల్లించుకోక తప్పదని హెచ్చరించారు. అన్నదాతలారా.. దయచేసి ధైర్యం కోల్పోకండి. మరో మూడేళ్లు ఓపిక పట్టండని సూచించారు. ఈ వ్యవసాయ వ్యతిరేక కాంగ్రెస్ పార్టీని, రైతు ద్రోహి రేవంత్ ను గద్దెదించుదామని.. మన తెలంగాణలో వ్యవసాయరంగానికి మళ్లీ మంచిరోజులు తెచ్చుకుందామని అన్నారు. వివరాల్లోకి వెళితే.. అప్పుల బాధతో ముగ్గురు రైతులు ఆత్మహత్య చేసుకున్నారు. ఈ విషాద ఘటనలు జయశంకర్ భూపాలపల్లి, మెదక్, ఆదిలాబాద్ జిల్లాల్లో చోటుచేసుకున్నాయి. స్థానికులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. భూపాలపల్లి జిల్లా కాటారం గ్రామానికి చెందిన కోడెల సదానందం (42) పోతులవాయి శివారులో తనకున్న 4 ఎకరాల్లో పత్తి పంట సాగుచేశాడు. పెట్టుబడుల కోసం తెచ్చిన రూ.2 లక్షలకుపైగా అప్పు అలాగే ఉండిపోయింది. అప్పులు తీర్చేమార్గం లేక తీవ్ర మనోవేదనకు గురవుతున్నాడు. ఈ నేపథ్యంలో సోమవారం రాత్రి ఇం ట్లో ఉరేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. మంగళవారం స్థానికులు పోలీసులకు సమాచారం ఇచ్చారు. మృతుడికి భార్య రమ, ఇద్దరు పిల్లలు ఉన్నారు. కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నట్టు కాటారం ఎస్సై శ్రీనివాస్ తెలిపారు.మెదక్ జిల్లా కౌడిపల్లి మండలం బతుకమ్మతండాకు చెందిన రైతు దేవ్‌సోత్ సర్వేశ్ (57) తనకున్న ఎకరం ఐదు గుంటల పొలంలో బోరు వేశాడు. ఇల్లు కట్టి, ఇద్దరు కుమారుల పెండ్లి చేయడానికి రూ.8 లక్షల వరకు అప్పు చేశాడు. అప్పులు ఎక్కువయ్యే సరికి వాటిని ఎలా తీర్చాలో తెలియక మానసికంగా కుంగిపోయాడు. ఈ క్రమంలో ఈనెల 11న పెద్దకొడుకు అనిల్‌కు ఫోన్‌చేసి గడ్డిమందు తాగినట్టు చెప్పాడు.

## ఢిల్లీలో మరోమారు క్షీణించిన గాలి నాణ్యత

మొదటిపేజీ తరువాయి..

దీంతో కేంద్ర కాలుష్య నియంత్రణ మండలి (సిపిసిబి) వీటి స్థాయిల్ని వెరీపూర్ కేటగిరీలో వర్గీకరించింది. మంగళవారం ఎక్యూఐ 395 స్థాయిల వద్ద నమోదైంది. నిన్నటికంటే ఈరోజుకి గాలి నాణ్యతలు మెరుగుపడ్డాయని సిపిసిబి వెల్లడించింది. ఃూగా, ఢిల్లీలో 30 వాతావరణ పర్యవేక్షణా కేంద్రాల్లో గాలి నాణ్యతలు 'వెరీ పూర్' కేటగిరీలోనే నమోదయ్యాయి. ఎనిమిది కేంద్రాల్లో పూర్ కేటగిరీలో ఎక్యూఐ స్థాయిలు నమోదైనట్లు సమీర్ యాప్ సమాచారం తెలిపినట్లు సిపిసిబి పేర్కొంది. ఇక ఢిల్లీలో జహంగిర్‌పూర్‌లో గాలి నాణ్యతలు పేలవంగా నమోదయ్యాయి. అక్కడ ఎక్యూఐ స్థాయిలు 390గా నమోదైనట్లు సిపిసిబి పేర్కొంది.

## గణతంత్ర దినోత్సవ వేళ ఉగ్రదాడులకు ప్లాన్

మొదటిపేజీ తరువాయి..

ఢిల్లీలో భద్రతా బలగాలు బుధవారంనాడు అప్రమత్తమయ్యాయి. పాకిస్థాన్ నిఘా సంస్థ ఐఎస్‌ఐ ఈ ఉగ్రదాడులకు సహకరించనున్నట్టు నిఘా వర్గాలు పేర్కొన్నాయి. జనవరి 26న దేశంలోని పలు ప్రాంతాల్లో జరిపే ఈ దాడులకు '26-26' అనే కోడ్ నేమ్ పెట్టినట్టు తెలిపాయి. దేశంలోని పలు ఆలయాలు, నగరాలతో పాటు అయోధ్యలోని రామాలయం, జమ్మూలోని రఘునాథ్ ఆలయం ఉగ్రవాదుల టా÷-గ్గ÷ట్‌లో ఉన్నట్టు భద్రతా బలగాలు తెలిపాయి.

## కలానికి సంకెళ్లు.. అవినీతికి కిరీటాలా?

### నాలుగో స్తంభంపై సాగుతున్న 'వ్యవస్థీకృత' దాడి!

ప్రజాస్వామ్యానికి నాలుగో స్తంభంగా విరాజిల్లుతున్న పత్రికా రంగం నేడు మునుపెన్నడూ లేని విధంగా అత్యంత దయనీయమైన స్థితిని, మనుగడ సంక్షోభాన్ని ఎదుర్కొంటోంది. సమాజంలోని కుళ్లును కడిగేయాల్సిన కలం యోధులు, నేడు వ్యవస్థీకృత నేరాలుగా మారుతున్న అధికారిక అక్రమాల మధ్య నలిగిపోతున్నారు. ఒకవైపు ప్రభుత్వ యంత్రాంగంలో కీలక పాత్రలు పోషిస్తూ, ప్రజల సొమ్మును పరోక్షంగా దోచుకుంటున్న అధికారులకు కొదవ లేదు. వారి విలాసవంతమైన జీవితాలకు, లక్షల రూపాయల వేతనాలకు తోడుగా 'లంచం' అనే అదనపు ఆదాయం ఒక హక్కుగా మారిపోయింది. కానీ, సమాజ హితం కోసం, రేయింబవళ్లు శ్రమిస్తూ, ఎండనక వాననక గ్రామ గ్రామాన తిరుగుతూ వాస్తవాలను వెలికితీసే వర్కింగ్ జర్నలిస్టుల జీవితాలు మాత్రం అంధకారంలో ఉన్నాయి. వారికి అటు పత్రికా యజమాన్యం నుండి కనీస గౌరవ వేతనం అందదు, ఇటు ప్రభుత్వం నుండి ఎటువంటి సామాజిక భద్రత లేదా ఆర్థిక ప్రోత్సాహం ఉండదు. కేవలం అక్షరం మీద ఉన్న మక్కువతో, సమాజాన్ని మార్చాలనే తపనతో వృత్తిలోకి వచ్చిన విలేకరులను నేడు ఒక టార్గెట్‌గా మార్చుకోవడం వెనుక పెద్ద కుట్ర దాగి ఉంది. అధికారుల అవినీతి సామ్రాజ్యానికి అడ్డు వస్తున్నారనో, లేదా తమ అక్రమాలను ప్రశ్నిస్తున్నారనో నెపంతో జర్నలిస్టుల మీద 'బ్లాక్ మెయిల్' ముద్ర వేయడం ఇప్పుడు ఒక ఫ్యాషన్‌గా మారింది. లక్షల జీతం తీసుకునే వాడు వేలల్లో లంచం అడిగితే అది 'అలవాటు'గా చూసే ఈ సమాజం, ఆకలితో అలమటిస్తూ, కుటుంబ పోషణ కోసం, తన సంస్థ ఇచ్చిన ప్రకటనల టార్గెట్ల కోసం ఒక అధికారిని సంప్రదించిన జర్నలిస్టును మాత్రం 'నేరస్థుడి'గా చిత్రీకరించడం ఎంతవరకు న్యాయం? ఇది కేవలం వ్యక్తిగత దాడి కాదు, అక్షరం మీద, భావ వ్యక్తీకరణ స్వేచ్ఛ మీద జరుగుతున్న అత్యంత హేయమైన దాడి. పోలీసు యంత్రాంగం కూడా వాస్తవాలను విచారించకుండా, అధికారుల అడుగులకు మడుగులొత్తుతూ జర్నలిస్టుల మీద అక్రమ కేసులు బనాయించడం, వారిని మానసిక శోభకు గురిచేయడం ప్రజాస్వామ్యానికే గొడ్డలి పెట్టు. అధికారి అవినీతికి 'నీతి' రంగు పులుముతూ, జర్నలిస్టుల ఆకలి కేకలను 'అవినీతి'గా ముద్ర వేస్తున్న ఈ ద్వంద్వ నీతి పాలనలో నిజమైన పారదర్శకత ఎక్కడ ఉంది? రాజకీయ బలం, అధికార గర్వం తోడైనప్పుడు అక్షరం బలహీనపడ కూడదు, కానీ నేటి పరిస్థితులు కలానికి సంకెళ్లు వేసి, అవినీతికి కిరీటాలు పెడుతున్నాయి.

**జీతగాళ్ల విచ్చలవిడితనం – క్షేత్రస్థాయి యోధుల దైన్యం:**

ప్రభుత్వ యంత్రాంగంలో ఉన్నతాధికారులకు సమాజం అపారమైన గౌరవాన్ని ఇస్తోంది. వారికి నెలకు లక్షల రూపాయల వేతనం, భత్యాలు, అధికారం అన్నీ ఉన్నాయి. కానీ, ఆకలి తీరని ఆశతో వారు సాగించే అవినీతి పర్వం వర్ణనాతీతం. గ్రామీణ ప్రాంతాల్లో జరుగుతున్న అభివృద్ధి పనుల్లో 2 శాతం నుండి 5 శాతం వరకు 'కమిషన్లు' ఇస్తేనే బిల్లులు పాస్ అయ్యే పరిస్థితి నేడు బహిరంగ రహస్యం. విచిత్రమేమిటంటే, ఏసీబీ దాడుల్లో దొరికిపోయి, అడ్డంగా బుక్కైన అధికారులు కూడా సాంకేతిక లొసుగులతో 'క్లీన్ చీట్' తెచ్చుకుని, తిరిగి అదే కుర్చీలో కూర్చుని అక్రమాలకు పాల్పడుతున్నారు. వారిపై పోలీసులు 'బ్లాక్ మెయిల్' కేసులు పెట్టరు, వారి కుటుంబాలను రోడ్డున పడేయరు.
మరి కనీస వేతనం లేని వర్కింగ్ జర్నలిస్టు పరిస్థితి ఏమిటి? పత్రికా సంస్థలు క్షేత్రస్థాయి విలేకరులకు రూపాయి జీతం ఇవ్వకపోగా, సంస్థ మనుగడ కోసం ప్రకటనలు (Ads) తీసుకురావాలని వేలల్లో టార్గెట్లు విధిస్తున్నాయి. ప్రభుత్వం నుండి ఏ విధమైన నెలవారీ సాయం అందదు. ఈ క్రమంలో ప్రకటనల కోసం అధికారులను సంప్రదించినప్పుడు, వారు తమ అక్రమాలను ప్రశ్నిస్తారనే భయంతో జర్నలిస్టులపై 'బ్లాక్ మెయిల్' ముద్ర వేస్తున్నారు. జర్నలిస్టును ఆర్థికంగా, సామాజికంగా దెబ్బతీస్తే అక్రమాలకు అడ్డుండదనేది అధికారుల అంతర్యం.

**పోలీసు వత్తాసు.. చట్టం పక్షపాత వైఖరి!:**

ఒక జర్నలిస్టు అవినీతిని ఎండగడితే, ఆ అధికారి తన పలుకుబడితో పోలీసులపై ఒత్తిడి తెచ్చి అక్రమ కేసులు బనాయిస్తున్నారు. విచారణ లేకుండానే జర్నలిస్టులను అరెస్ట్ చేయడం, లాకప్‌లలో చిత్రహింసలు పెట్టడం వంటి సంఘటనలు చూస్తుంటే చట్టం ఎవరి కోసం పనిచేస్తుందో అర్థం కావడం లేదు. అధికారి చేస్తే అది 'సిస్టమ్' లోని దోషం.. జర్నలిస్టు తన కుటుంబ పోషణ కోసం, సంస్థ టార్గెట్ల కోసం చేసే ప్రయత్నం 'అవినీతి'గా చిత్రీకరించబడటం అత్యంత దారుణం. జర్నలిస్టును టార్గెట్ చేయడం అంటే ఆ కుటుంబం మొత్తాన్ని సామాజికంగా వెలివేయడమే.

**అక్షరం అమ్ముడుపోవాలా? ఆకలి తీరాలా?:**

నేటి జర్నలిజం అగ్నిపరీక్షను ఎదుర్కొంటోంది. యజమాన్యాల ఒత్తిడి, అధికారుల ఎదురింపులు, పోలీసుల అరెస్టుల మధ్య ఒక సామాన్య విలేకరి నలిగిపోతున్నాడు. గ్రామాల్లో జరిగే చిన్న చిన్న తప్పిదాలను కూడా భూతద్దంలో చూపే వ్యవస్థ, కోట్లు కొల్లగొట్టే అధికారులను మాత్రం సెల్యూట్లతో గౌరవిస్తోంది. జర్నలిస్టు కూడా మనిషేనని, అతనికీ ఆకలి ఉంటుందని, ఒక కుటుంబాన్ని పోషించాలనే బాధ్యత ఉంటుందని ఈ వ్యవస్థ గుర్తించడం లేదు. ప్రభుత్వం జర్నలిస్టులకు వేతన భద్రత కల్పించకపోవడం, సంస్థలు వారిని కేవలం ప్రకటనల సాధనాలుగా చూడటం వల్లనే ఈ సమస్య ఉత్పన్నమవుతోంది.

**వ్యవస్థ మారాలి.. కలం నిలబడాలి!:**

అధికారులు చేస్తే నీతి.. జర్నలిస్టు చేస్తే అవినీతి అనడం నేటి రాజకీయ, పాలనా వ్యవస్థల దివాళాకోరుతనానికి నిదర్శనం. అక్షరాన్ని ఆయుధంగా మలుచుకుని సామాజిక హితం కోరే జర్నలిస్టులను నేరస్థులుగా చూడటం మానుకోవాలి. అధికారుల అక్రమ సంపాదనపై ఉన్న దృష్టి, జర్నలిస్టుల కనీస అవసరాలపై కూడా ఉండాలి. కలానికి సంకెళ్లు వేసి సమాజాన్ని బాగుచేయాలనుకోవడం పొరపాటు. పత్రికా యజమాన్యాలు తమ ఉద్యోగులకు గౌరవ వేతనం ఇవ్వాలి, ప్రభుత్వం వారికి రక్షణ కల్పించాలి. అప్పుడే నిజమైన ప్రజాస్వామ్యం పరిఢవిల్లుతుంది.




వెంక గారి భూమయ్య సీనియర్ జర్నలిస్ట్ విశ్లేషణ
9848559863

## 12,500 కోట్ల పెట్టుబడి

మొదటిపేజీ తరువాయి..

మరో ఎంవోయూ కుదిరింది. వరల్డ్ ఎకనమిక్ ఫోరమ్ వేదికపై సీఎం రేవంత్ రెడ్డితో సీఈఓ దినాకర్ మునగాలా సమావేశమయ్యారు. హెల్త్‌కేర్, మాన్యుఫ్యాక్చరింగ్, ఎఐ ఎనర్జీ రంగాల్లో పైలట్ ప్రాజెక్టులపై చర్చలు జరిగాయి. తక్కువ విద్యుత్ వినియోగంతో ఎఐహార్డ్‌వేర్, ఫుల్-స్టాక్ సాఫ్ట్‌వేర్ అభివృద్ధిలో బ్లైజ్ సంస్థ అగ్రగామి. ఈ ఒప్పందం ద్వారా హైదరాబాద్‌లో రీసెర్చ్ అండ్ డెవలప్మెంట్ సెంటర్ విస్తరణకు బ్లైజ్ నిర్ణయం తీసుకుంది. ఈ ఒప్పందంతో తెలంగాణలో ఎలక్ట్రానిక్స్, సెమీ కండక్టర్, ఎఐ రంగాలకు ఊపిరి లభించనుంది. తెలంగాణను ఎఐ డేటా సెంటర్ హబ్‌గా మార్చడమే లక్ష్యమని రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. తెలంగాణ ఎఐ ఇన్నోవేషన్ హబ్ ప్రారంభంకానుందని మంత్రి శ్రీధర్ బాబు ప్రకటించారు. అంతేకాకుండా.. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని 'తెలంగాణ రైజింగ్' బృందం రష్మి గ్రూప్‌తో స్టీల్ ప్లాంట్ ఏర్పాటుకు సంబంధించిన భారీ ఎంవోయూ కుదుర్చుకుంది. తెలంగాణలో రష్మి గ్రూప్ ఆధునిక స్టీల్ ప్లాంట్‌ను ఏర్పాటు చేసేందుకు ముందుకు వచ్చింది. దీనికి సుమారు 12,500 కోట్ల రూపాయల పెట్టుబడి పెట్టనుంది.

ఈ ప్రాజెక్ట్ ద్వారా రాష్ట్రంలో 12 వేల మందికి ప్రత్యక్షంగా, పరోక్ష ఉద్యోగాలు కల్పించే అవకాశం ఉంది. డక్టైల్ ఐరన్ పైపుల తయారీలో అంతర్జాతీయంగా గుర్తింపు పొందిన రష్మి గ్రూప్... ఆసియా, యూరప్, ఆఫ్రికా, అమెరికా దేశాల్లో విస్తృత కార్యకలాపాలు నిర్వహిస్తోంది. తెలంగాణ ప్రభుత్వం ఈ ప్రాజెక్టుకు అవసరమైన అన్ని అనుమతులు, బొగ్గు లింకేజీలు అందిస్తామని హామీ ఇచ్చింది. గ్రీన్ మాన్యుఫ్యాక్చరింగ్, సర్క్యులర్ ఎకానమీ విధానాలపై కూడా భాగస్వామ్య చర్చలు జరిగాయి. కాగా.. సీఎం రేవంత్.. జనవరి 20 నుంచి 23 వరకు దావోస్‌లోని డబ్ల్యూఈఎఫ్ 2026 సదస్సులో పాల్గొననున్నారు. పర్యటనలో సీఎంతో పాటు ఐటీ, పరిశ్రమల మంత్రులు డి.శ్రీధర్ బాబు, పొంగులేటి శ్రీనివాస రెడ్డి, స్పెషల్ చీఫ్ సెక్రెటరీలు జయేశ్ రంజన్, సంజయ్ కుమార్, సీఎం స్పెషల్ సెక్రెటరీ అజిత్ రెడ్డి తదితరులు ఉన్నారు.



## కొనసాగుతోన్న సీఎం దావోస్ పర్యటన

మొదటిపేజీ తరువాయి..

వేదికసదస్సులో భాగంగా దావోస్‌లో.. ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి నేతృత్వంలోని 'తెలంగాణ రైజింగ్' ప్రతినిధి బృందం ఏబీ ఇన్‌బెవ్ చీఫ్ లీగల్ అండ్ కార్పొరేట్ అ్గ÷ర్స్ ఆఫీసర్ జాన్ బ్లడ్తో సమావేశమయ్యారు. తెలంగాణలో ప్రస్తుతం రెండు తయారీ యూనిట్లు నిర్వహిస్తున్న ఏబీ ఇన్‌బెవ్, సుమారు 600 మందికి ఉపాధి కల్పిస్తోంది. రాష్ట్రానికి కొత్త పెట్టుబడి లభించినందుకు ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి సంతోషం వ్యక్తం చేశారు. 'తెలంగాణ రైజింగ్ 2047' విజన్‌లో భాగంగా 2047 నాటికి రాష్ట్రాన్ని 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దే దిశగా ఆదాయ వృద్ధి, సామర్థ్య నిర్మాణమే కీలకమని ముఖ్యమంత్రి వ్యాఖ్యానించారు. ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు మాట్లాడుతూ.. విధాన స్థిరత్వం, ప్రపంచ స్థాయి మౌలిక వసతులు, వ్యాపార సౌలభ్యంతో తెలంగాణలో పెట్టుబడిదారుల్లో దీర్ఘకాలికంగా విశ్వాసం పెరుగుతోందని తెలిపారు. ఈ సమావేశంలో సర్క్యులర్ వాటర్ వినియోగం, మహిళా సాధికారత, విద్య, నైపుణ్యాభివృద్ధిపై దృష్టి సారించిన సీఎస్ఆర్ వ్యయాలు వంటి అంశాల్లో తెలంగాణతో కలిసి పనిచేసే అవకాశాలపై కూడా చర్చించారు. ప్రపంచ ఆర్థిక వేదిక దావోస్‌లో తెలంగాణ ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి, స్విట్జర్లాండ్‌లోని వాడ్ రాష్ట్ర ముఖ్యమంత్రి క్రిస్టెల్ లూసియర్ బ్రోడార్‌తో కీలక సమావేశం నిర్వహించారు. ఈ భేటీలో భారత్-స్విట్జర్లాండ్ స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం నేపథ్యంలో రెండు రాష్ట్రాల మధ్య సహకార పెంపుపై చర్చించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలంగాణ రైజింగ్-2047 విజన్‌ను స్విస్ ప్రతినిధులకు వివరించారు. హైదరాబాద్‌లో ప్రపంచంలోనే తొలిసారి 'స్విస్ మాల్' ఏర్పాటు చేయాలనే ఆలోచనను ముఖ్యమంత్రి ప్రతిపాదించగా, స్విస్ బృందం వెంటనే సానుకూలంగా స్పందించింది. ఇద్దరు ముఖ్యమంత్రులు ఫుట్‌బాల్ ఆటగాళ్లే కావడంతో, క్రీడల రంగంలో భాగస్వామ్యంపై కూడా విస్తృతంగా చర్చించారు. క్రీడా శిక్షణ, మౌలిక వసతుల అభివృద్ధిలో కలిసి పనిచేయవచ్చని అభిప్రాయపడ్డారు. సంస్కృతి, విద్య, నైపుణ్యాభివృద్ధి, శిక్షణ రంగాల్లో.. ముఖ్యంగా హాస్పిటాలిటీ మేనేజ్‌మెంట్, క్రీడల విభాగాల్లో.. పరస్పర సహకారానికి అవకాశాలపై లీడర్లు అభిప్రాయాలు పంచుకున్నారు. రిటైల్ , లైఫ్ సైన్సెస్‌లో రంగాల్లో అవకాశాలపై చర్చించారు. మహిళా సాధికారతకు సంబంధించి స్వయం సహాయక సంఘాల కార్యక్రమాలపై స్విస్ బృందం ఆసక్తి కనబరిచింది. సహకార అంశాలు పరిశీలించేందుకు త్వరలోనే స్విట్జర్లాండ్ బృందం హైదరాబాద్‌కు వస్తుందని వాడ్ రాష్ట్ర పరిశ్రమలు, ఆర్థిక శాఖ మంత్రి ఇసబెల్ మోరెట్ తెలిపారు. క్లీన్ ఎనర్జీ రంగంలో తెలంగాణ మరో ముందడుగు వేసింది. రూ.6 వేల కోట్ల పెట్టుబడితో స్మాల్ మాడ్యులర్ రియాక్టర్ (ఎస్ఎంఆర్) ఆధారిత విద్యుత్ ప్రాజెక్ట్ అభివృద్ధికి స్లోవాకియాకు చెందిన న్యూక్లర్ ప్రొడక్ట్స్ సంస్థ ముందుకు వచ్చింది. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వానికి ఆ సంస్థ ఎక్స్ ప్రెషన్ ఆఫ్ ఇంట్రెస్ట్ (ఈఓఐ) సమర్పించింది. దావోస్‌లో జరిగిన ప్రపంచ ఆర్థిక వేదిక-2026 సమావేశాల సందర్భంగా, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో సంస్థ ప్రతినిధులు భేటీ అయ్యారు. ఈ సమావేశంలో ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ఐక్యూ క్యాపిటల్ గ్రూప్ ఛైర్మన్ డా. జాన్ బాబిక్, గ్రూప్ సీఈఓ , డైరెక్టర్ అనిల్ కుమార్ బావిసెట్టి, గ్రీన్ హౌస్ ఎన్విరో సీఈఓ , డైరెక్టర్ మొలుగు శ్రీపాల్ రెడ్డి, స్లోవాక్ రిపబ్లిక్ కాన్సుల్ మాటుస్ జెమెస్ పాల్గొన్నారు.

# ఆదివాసీ జాతరలు దేశ సమైక్యతకు ప్రతీకలు





- బాసర నుండి భద్రాచలం వరకు దేవాలయాల అభివృద్ధి
- రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి, స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క
- నాగోబాను దర్శించుకుని ప్రత్యేక పూజలు

**ఆదిలాబాద్ బ్యూరో, జనవరి 21, (ప్రజాజ్యోతి) :** ఆదివాసి గిరిజనుల జాతరలు దేశ సమైక్యతకు ప్రతీకలు అని, బాసర నుండి భద్రాచలం వరకు దేవాలయాల అభివృద్ధికి కృషి చేస్తున్నట్లు తెలంగాణ రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి, స్త్రీ, శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూ య (సీతక్క) అన్నారు. ఆది వాసీల ఆరాధ్య దైవమైన కేస్లా పూర్ నాగోబా జాతరలో కుల మతాలకు అతీతంగా భక్తులు పాల్గొనడం దేశ సమైక్యతకు, గొప్ప సంస్కృతికి నిదర్శనమని రాష్ట్ర పంచాయ తీరాజ్, గ్రా మీణాభివృద్ధి, స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ (సీతక్క) అన్నారు. మంగ ళవారం ఇంద్రవెల్లి మండలంలోని కేస్లాపూర్ నాగోబాను ద ర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మీడియాతో మాట్లాడు తూ, నాగోబా ఆలయంతో పా టు ఈ ప్రాంత అభివృద్ధికి ప్ర భుత్వం కట్టుబడి ఉందని, భవి ష్యత్తులో భక్తులకు మరిన్ని సౌకర్యాలు కల్పించేందుకు, మెస్రం వంశస్తులు, పూజారుల సూచనల మేరకు అభివృద్ధి పనులు చేపడతామన్నారు.



సాగునీరు, తాగునీరు కోసం నిధులు కేటాయించేలా ముఖ్యమంత్రి ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటు న్నారనీ తెలిపారు. గోదావరి పరివాహక ప్రాంతమైన బాసర నుంచి భద్రాచలం వరకు ఉన్న అటవీ ప్రాంతంలోని పురాతన దేవాలయాలను గుర్తించి, వాటిని అభివృద్ధి చేసే అంశంపై మంత్రివర్గంలో చర్చించడం జరిగిందని, గోదావరి పుష్కరాల నాటికి ఈ దేవాలయాలను క లుపుతూ ఒక పర్యాటక స ర్క్యూట్ ఏర్పాటు చేసి, భక్తులకు వసతులు కల్పించే ఆలోచ నలో ప్రభుత్వం ఉందనీ అన్నారు. ఆదివాసీలు చెట్లను, పుట్ట లను, నీటిని, జంతువులను పూజించడం ద్వారా ప్రకృతిని కాపాడుకుంటున్నారనీ, మెస్రం వంశస్తులు గంగాజలం తెచ్చి, ఎంతో నిష్ఠతో సంప్రదాయాల ను పాటిస్తూ ఈ జాతరను నిర్వహించడం అభినంద నీయ మన్నారు. నాగోబా జాతర ఈ నెల 25తో ముగుస్తుండగా, 28వ తేదీన ఆసియాలోనే అతిపెద్దదైన మేడారం సమ్మ క్క- సారలమ్మ జాతర ప్రారంభ మవుతుందని, ఈ మహా జాత రకు ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ప్రజలు, భక్తులు, అధికారు లు అందరూ తరలిరావాలని మంత్రి సీతక్క ఆహ్వానించారు. అంతకుముందు ఆలయ కమి టీ సభ్యులు మంత్రినీ శాలువా తో సత్కరించి, నాగోబా చిత్ర పటాన్ని అందించారు. ఈ కా ర్యక్రమంలో జిల్లా కలెక్టర్ రాజ ర్షి షా, ఎస్పీ అఖిల్ మహాజన్, ఐటిడిఏ పీఓ యువరాజ్ మ ర్మాట్, ఖానాపూర్ ఎమ్మెల్యే వె డ్మ బొజ్జు, ప్రజాప్రతినిధులు, అధికారులు, మెస్రం వంశీయు లు పాల్గొన్నారు.

## 32 మంది లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మీ' షాదీ ముబారక్' చెక్కుల పంపిణీ



**ఆసిఫాబాద్,జనవరి 21 (ప్రజాజ్యోతి) :** ఆసిఫాబాద్ జిల్లా కెరమెరి మండల కేంద్రంలోని ఎంపిడిఓ కార్యాలయంలో ఆసిఫాబాద్ ఎమ్మెల్యే కోవ లక్ష్మి మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన 32 మంది లబ్ధిదారులకు 'కళ్యాణ లక్ష్మి','షాదీ ముబారక్' చెక్కులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు రాథోడ్ అంబాజీ, సర్పంచ్ ఆనంద్ రావు, నిషాని సర్పంచ్ అంబారావు, మెట్ట పిప్పిరి సర్పంచ్ కొద్దు, అగర్ వాడ సర్పంచ్ రోజా, ఇందాపూర్ సర్పంచ్ బుచ్చయ్య మాజీ ఎంపీపీ మోతీరామ్, మాజీ వైస్ ఎంపీపీ కలాం,మాజీ ఎంపీటీసీ ఇస్తేకర్, యునుస్, రూపులల్, కంబాల వినేష్, నిషార్, పెందోర్ శ్రీనివాస్, పలు అధికారులు పాల్గొన్నారు.

## ఉదయం పూట ప్రజా సమస్యలపై ఆరా



**ఆసిఫాబాద్, జనవరి 21 (ప్రజాజ్యోతి) :** ఆసిఫాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని పలు వార్డుల్లో ఉదయం పూట ఆసిఫాబాద్ నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి అజ్మీర శ్యామ్ నాయక్, మార్కెట్ కమిటీ చైర్మన్ మంగతో కలిసి ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రజలు ఎదుర్కొంటున్న పలు సమస్యలను తప్పకుండా అధికారుల దృష్టికి తీసుకొని వెళ్లి పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. రాబోయే మున్సిపాలిటీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని ఆదరించాలని కోరారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎండీ నిజాం ఓయూ జేఏసీ నాయకులు అనిల్ కమ్మే, మార్కెట్ డైరెక్టర్ వైరాగాడే మారుతీ, నాయకులు జాడి అశోక్ మరియు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి సీతక్కను కలిసిన కంది శ్రీనివాస రెడ్డి



**ఆదిలాబాద్ బ్యూరో, జనవరి 21, (ప్రజా జ్యోతి) :** ఆదిలాబాద్ జిల్లా పర్యటనకు వచ్చిన రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి, స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్కను ఆదిలాబాద్ కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఇంచార్జ్ కంది శ్రీనివాస రెడ్డి మర్యాద పూర్వకంగా కలిశారు. ఉట్నూర్ మండల కేంద్రంలోని ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు నివాసంలో ఆమెను కలిసి పూలబొకే అందించి స్వాగతం పలికారు. శాలువాతో సత్కరించారు. అనంతరంఆదిలాబాద్ నియోజకవర్గ రాజకీయాల గురించి అడిగి తెలుసు కున్నారు. కార్యక్రమంలో ఎమ్మె ల్యే వెడ్మ బొజ్జు, ఆసిఫాబాద్ డీసీసీ అధ్యక్షురాలు ఆత్రం సుగుణ, యూత్ కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి శాంతన్ రావు,మాజీ కౌన్సిలర్ సందా నర్సింగ్, చిన్నయ్య, దేరా కృష్ణారెడ్డి, నరేష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## వీహబ్ ఆధ్వర్యంలో జిల్లా మహిళా పరిశ్రామిక వేత్తలకు "ర్యాంప్ వుమెన్ అక్సెలేరేషన్ ప్రోగ్రాం"పై అవగాహన



**ఆదిలాబాద్ బ్యూరో, జనవరి 21, (ప్రజా జ్యోతి) :** వీ హబ్ (ప్రభుత్వ ఐ టి ఈ అండ్ సి వుమెన్ ఎంటర్ ప్రెనె యుజర్ హబ్,) ఆధ్వర్యంలో జి ల్లాలోని స్వయం సహాయక సం ఘాల మహిళలు, మహిళా పరిశ్రామికవేత్తలకు ర్యాంప్ (రైసింగ్ అండ్ యాక్సిలరేటింగ్ ఎం ఎస్ ఎం ఈ పెర్ఫార్మెన్స్ స్కీమ్) ప్రోగ్రాంపై బుధవారం ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలోని టీటీడీసీ భవనంలో అవగాహ న కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వీ హబ్ డైరె క్టర్ జాహిద్ షేక్, అసోసియేట్ డైరెక్టర్ శ్రీ ఉషా, జీఎం డిఐసి పద్మభూషణ్, సెర్ప్ డీఏంఎస్ వెంకట సాయి ప్రసాద్, శోభా రాణి, ఏపిఎమ్ మాధవ్ పద్మ, ఎల్‌డిఎం ఉత్పల్ లుపాల్గొని మహిళా పారిశ్రామికవేత్తలను ఉద్దేశించి మాట్లాడారు. వరల్డ్ బ్యాంక్, కేంద్ర ప్రభుత్వ మిని స్ట్రీ ఆఫ్ ఎంఎస్ఎం ఈ ఆధ్వర్యంలో చేపడుతున్న ఈ ప్రో గ్రాం ద్వారా మహిళల ఆధ్వ ర్యంలో నడుస్తున్న వ్యాపారా లు/ ఎం ఎస్ ఎం ఈ లకు బి జినెస్ యక్సలరేషన్ సపోర్ట్ అం దనుంది. రెండు సంవత్సరాల పాటు కొనసాగనున్న ఈ ప్రో గ్రాంలో రాష్ట్ర వ్యాప్తంగా ఎంపి కైన మహిళా పరిశ్రామిక వేత్త లకు తమ బిజినెస్ అభివృద్ధిని వేగవంతం చేసుకొని తమ ఆ దాయాన్ని పెంచుకునే అవకా శం లభిస్తుంది అని వీ హబ్ - సోషల్ ఇంపాక్ట్ & ఎంట్రప్రెన్యూషిప్ విభాగం అసోసియేట్ డైరెక్టర్ శ్రీ ఉషా తెలిపారు. దీనిలో భాగంగా టెక్స్టైల్, ఫుడ్ ప్రాసెసింగ్, మాన్యుఫ్యాక్చ రింగ్, హస్తకళలు వంటి రంగా ల్లోని వ్యాపారాలకు బిజినెస్ నైపుణ్యాలపై శిక్షణ, ప్రాడక్ట్ డెవలప్మెంట్ & డైవర్సిఫికేషన్, బ్రాండింగ్ & మార్కెట్ యాక్సె స్, క్రెడిట్ లింకేజ్, ఎక్స్పర్ట్ మెం?టరింగ్ మద్దతు అందను ది అని తెలిపారు. కాగా నిర్వ హించిన ఈ అవగాహన కార్య క్రమంలో ప్రోగ్రాం పైన అవగా హన కల్పించి వారి నుంచి దర ఖాస్తులు తీసుకున్నారు. ఈ కా ర్యక్రమంలో వీ హబ్ సభ్యులు డా. సల్మాన్, సాయి రామ్, వీ ఘన, శ్రీకర్, ఈడిసి మేనేజర్ పృథ్వి, పిఎం ఎఫ్ ఎం ఈ మే నేజర్ నవీన్ పాల్గొన్నారు.

## క్రీడాకారులకు వాలీబాల్ కిట్ అందజేత

- ఎర్రగుంట సర్పంచ్ పొట్టే ఉమా మహేష్ ఆధ్వర్యంలో....
- పెంచికల్ పేట్ ఎస్సై అనిల్ కుమార్..



**చింతలమానేపల్లి:జనవరి 21,(ప్రజాజ్యోతి) :** కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా పెంచికల్పేట్ మండలం బొంబాయిగూడ గ్రామ పంచాయతీ పరిధిలోని ఎర్రగుంట గిరిజన గ్రామంలో సర్పంచి పొట్టే ఉమా మహేష్ ఆధ్వర్యంలో ఎస్సై అనిల్ కుమార్ చేతుల మీదుగా క్రీడాకారులకు వాలీబాల్ కిట్ అందజేశారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ యువత చదువుతో పాటు క్రీడల్లో రాణించాలని అన్నారు. క్రీడలు మానసిక ఉల్లాసాన్ని పెంపొందించడంతో పాటు వ్యక్తుల మధ్య పోటీతత్వం పెంచుతాయని క్రీడల వల్ల యువత శారీరకంగా మనకంగా దృఢంగా తయారవుతారని తెలిపారు. యువత చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ పాగిడే రఘునాథ్, వార్డు మెంబర్ మల్లేష్, సామాజిక కార్యకర్త చప్పిడి ప్రకాశ్, గ్రామస్తులు పాల్గొన్నారు.

## కేస్లాపూర్ నాగోబా ఆలయాన్ని దర్శించుకున్న మాజీ ఎంపీ, రా జ్ గోండ్ సేవ సమితి రాష్ట్ర అ ధ్యక్షులు సోయం బాపూరావు

**ఆదిలాబాద్ బ్యూరో, జనవరి 21, (ప్రజా జ్యోతి) :** ఆదిలాబాద్ జిల్లా ఇంద్రవెల్లి మండలం లోని ప్రసిద్ధి పుణ్య క్షేత్రం కేస్లాపూర్ నాగోబా ఆల యాన్ని మాజీ ఎంపీ, రాజ్ గోం డ్ సేవా సమితి రాష్ట్ర అధ్యక్షు లు సోయం బాపూరావు దర్శి ంచుకున్నారు. సోయం వెంట మాజీ డిసిసిబి చైర్మన్ అడ్డిబో జారెడ్డి సైతం దర్శించు కున్నా రు. ముందుగా ఆలయానికి చేరుకున్న వారికి ఆలయ అర్చ కులు, నిర్వాహకులు ఘన స్వాగతం పలికి శాలువాతో సన్మానించి నాగోబా జ్ఞాపికను అందజేశారు. అనంతరం ఆల యంలో పూజలు చేశారు. వీరి వెంట రాజ్ గోండ్ సేవా సమితి రాష్ట్ర ఉపాధ్యక్షులు సేడ్మకి ఆ నంద్ రావు తదితరులు ఉన్నా రు.





## మార్కండేయ స్వామి జయంతి శోభాయాత్రలో పాల్గొన్న అజ్మీర శ్యామ్ నాయక్



**ఆసిఫాబాద్ టౌన్ జనవరి 21 ప్రజా జ్యోతి :** భక్త మార్కండేయ స్వామి జయంతిని పురస్కరించుకుని ఆసిఫాబాద్ పట్టణంలో పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా నిర్వహించిన శోభాయాత్ర కార్యక్రమంలో ఆసిఫాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి అజ్మీర. శ్యామ్ నాయక్ గారు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఆయన మార్కెట్ కమిటీ చైర్పర్సన్ మంగ గారితో కలిసి శోభాయాత్రలో పాల్గొని భక్తులకు అభివాదం చేశారు. ఈ సందర్భంగా అజ్మీర. శ్యామ్ నాయక్ గారు మాట్లాడుతూ, భక్తి, సంప్రదాయాలను కాపాడుకుంటూ ఐకమత్యంతో ముందుకు సాగాలని ఆకాంక్షించారు. భక్తి, సంప్రదాయాలను కాపాడుకుంటూ ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో పద్మశాలి సంఘం జిల్లా అధ్యక్షుడు ఇరుకుల ఆంజనేయులు, పట్టణ అధ్యక్షుడు హనుమండ్ల శ్రీకాంత్, గౌరవ అధ్యక్షులు లింగయ్య, మార్కెట్ కమిటీ సభ్యులు విశ్వనాథ్, సంఘం నాయకులు గాజుల సైలేందర్, శ్రీకాంత్, కిరణ్, మోహన్ తదితరులు పాల్గొన్నారు.

## ఈ నెల 22న జరిగే నాగోభా దర్బార్‌కు సెలవు ప్రకటించాలి

కలెక్టర్‌కు వినతి పత్రం: తుడుందెబ్బ జిల్లా ప్రధాన కార్యదర్శి మారుతీ



**ఆసిఫాబాద్, జనవరి 21 (ప్రజాజ్యోతి) :** ఆదిలాబాద్ జిల్లా ఇంద్రవెల్లి మండలం కేస్లాపూర్ లో ఈనెల 22 న ఆదివాసుల ఆరాధ్య దైవం నాగోబా జాతర మహోత్సవాలు సందర్భంగా దర్బార్ కార్యక్రమానికి కొమరంభీం ఆసిఫాబాద్ జిల్లాలో ప్రభుత్వ మరియు ప్రైవేటు శాఖల అన్నిటికి కూడా హాలిడే ప్రకటించాలని,తుడుందెబ్బ జిల్లా అధ్యక్షుడు కోవ విజయ్ కుమార్ ఆదేశానుసారం జిల్లా ప్రధాన కార్యదర్శి పెందోర్ మారుతి జిల్లా కలెక్టర్ హరితకి వినతి పత్రం అందించడం జరిగిందని తెలిపారు. ఆదివాసులతో పాటు కొమురంభీం ఆసిఫాబాద్ జిల్లా నుంచి అధిక సంఖ్యలో ప్రజలు ఉద్యోగులు కూడా తరలివచ్చే అవకాశం ఉంటుందన్నారు. కొమరంభీం ఆసిఫాబాద్ జిల్లా అంతట ప్రభుత్వ మరియు ప్రైవేటు సాకలు అన్నిటికీ కూడా హాలిడే ప్రకటించాలని కోరారు.

## విబీజిరామ్‌జి చట్టాన్ని తక్షణమే రద్దు చేయాలి

- ఎంజిఎన్ఆర్ ఈజిఏ చట్టాన్ని పునరుద్ధించాలి
- సభలలో తీర్మానం చేయాలి
- ఆదిలాబాద్ డీసీసీ డా నరేష్ జాదవ్



**ఆదిలాబాద్ బ్యూరో, జనవరి 21, (ప్రజా జ్యోతి) :** కేంద్ర ప్రభుత్వం కొత్తగా అమ లు చేసే యోచనలో ఉన్న విబి జీ రామ్ జి చట్టాన్ని తక్షణమే రద్దు చేయాలని యథావిధిగా ఎంజి ఎన్ ఆర్ ఈజిఏ చట్టాన్ని పునరుద్ధరించాలని డిసిసి అ ధ్యక్షుడు నరేష్ జాదవ్ డిమాం డ్ చేశారు. బుధవారం ఆది లాబాద్ జిల్లా డీసీసీ కార్యాల యం లో నిర్వహించిన ప్రెస్ మీట్ లో ఆదిలాబాద్ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నరేష్ జాదవ్ మాట్లాడుతూ గ్రామీణ పేదలకు ఉపాధి క ల్పించాలనే సదుద్దేశం తో గ తం లో కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకు వచ్చిన జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం లో మహా త్మా గాంధీ పేరు తొలగించడం అన్యాయం అని, గతంలో ఈ చట్టం ద్వారా 100 రోజుల పని హక్కు ఉండేదని కాని ఇప్పు డు బీజేపీ ప్రభుత్వం తెచ్చిన వీబీ జి రామ్ జి పథకం ద్వారా కేంద్రం నోటిఫై చేసి బడ్జెట్ కేటా యిస్తే నే పని ఉంటుందని, ఉపాధి హామీ పథకం పాత చట్టంలో 100 % కేంద్రం నిధు లు ఇచ్చేదని, ఇప్పుడు కేంద్రం తన వాటాని తగ్గించుకొని రాష్ట్ర ప్రభుత్వాలపై భారం వేయ డం వలన నిధుల కొరత తో ప నులు ఆగిపోయి గ్రామీణ పేద లకు ఉపాధి లేకుండా పోయే అవకాశం ఉందని ఆయన తె లిపారు. ఈ నేపథ్యం లో ఏఐ సీ సీ "మన్ రేగా బచావో సంగ్రా మ్" ఉద్యమ పిలుపు లో భా గంగా గ్రామీణ పేదలకు ఉపాధి కల్పించే జాతీయఉపాధి హామీ చట్టాన్ని గాంధీ పేరు యధా విధిగా కొనసాగించాలని ఎంజి ఎన్ ఆర్? ఇజిఏస్ చట్టాన్ని రద్దు చేయదాన్ని వ్యతిరేకిస్తూ జ నవరి 26 గణతంత్ర దినోత్స వం నాడు గ్రామ సభలలో తీ ర్మానం చేయాలని పిలుపు ని చ్చారు. ఈ కార్యక్రమం లో ప్ర తి నియోజకవర్గం ఇంచార్జిలు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు, మం డల కాంగ్రెస్ అధ్యక్షులు కచ్చి తం గా ఈ కార్యక్రమం లో పాల్గొనాలని టీపీసీసీ నాయకత్వం ఆదేశించిందని ఆదిలాబాద్ డీసీసీ అధ్యక్షులు డా నరేష్ జాదవ్ గారు తెలిపారు. ఈ కార్యక్రమం లో ఆయన తో పా టు టీపీసీసీ మాజీ జనరల్ సెక్రటరీ గంద్రత్ సుజాత, మా జీ డీసీసీ అధ్యక్షులు సాజిద్ ఖాన్, మాజీ మార్కెట్ చైర్మన్ అల్లూరి సంజీవ రెడ్డి, మాజీ డీ సీసీబీ చైర్మన్ అడ్డి భోజ రెడ్డి, జిల్లా కాంగ్రెస్ ఓబీసీ సెల్ అధ్య క్షులు అంబకంటి అశోక్, యూ త్ కాంగ్రెస్ రాష్ట్ర జనరల్ సెక్రట రీ శాంతన్ రావు, ఐఎన్ టీ యు సి జిల్లా అధ్యక్షులు మునిగేలా నర్సింగ్, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు గుడిపెల్లి నగేష్, కాంగ్రెస్ నాయకులు కార్యక ర్తలు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ క్యాలెండర్ ఆవిష్కరణ



**జన్నారం, జనవరి21(ప్రజాజ్యోతి) :** బిఆర్ఎస్ పార్టీ ఖానాపూర్ నియోజకవర్గ ఇన్చార్జ్ భూక్య జాన్సన్ నాయక్ ఆదేశాల మేరకు బుధవారం రోజున పొనకల్ పట్టణ కమిటీ అధ్యక్షుడు బలసాని శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో భారత రాష్ట్ర సమితి క్యాలెండర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను చేయడంలో పూర్తిగా విఫలమైందని, ఎన్నికల్లో ఇచ్చిన హామీలు అమలు చేసేంతవరకు ప్రజల పక్షాన బీఆర్ఎస్ పార్టీ పోరాడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి సులువ జనార్దన్,జిల్లా అధికార ప్రతినిధి సిటిమల భరత్ కుమార్, మండల నాయకులు ఫజల్ ఖాన్, ఓల్లాల నర్సా గౌడ్,పట్టణ ఉపాధ్యక్షులు దాసరి శ్రీనివాస్, సాగర్, ప్రవీణ్, కొండపల్లి మహేష్ ముదురుకోల రవి, కూడల శ్రీధర్ రావు, బలవేది రవి, కుంభాల రాజన్న, అజీమ్, వాకలి రాజు తదితరులు పాల్గొన్నారు.

# 220 కేవీ సబ్ స్టేషన్ ఏర్పాటుకు మంత్రి వాకిటి శ్రీహరి స్థల పరిశీలన

మఖ్తల్ నియోజకవర్గ ప్రతినిధి, జనవరి 21 (ప్రజా జ్యోతి): మఖ్తల్ నియోజకవర్గ కేంద్రంలో 70 కోట్లతో 220 కేవీ సబ్ స్టేషన్ ఎర్పాటుకు బుధవారం మంత్రి వాకిటి శ్రీహరి స్థలాన్ని పరిశీలించారు. నారాయణపేట జిల్లా మఖ్తల్ పట్టణం హైవేకు ఆనుకుని ఉండటం, భవిష్యత్తులో మరింతగా అభివృద్ధి





అయ్యే అవకాశం ఉండడం వల్ల ఇప్పటికే 150 పడకల ఆసుపత్రి, ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ ఏర్పాటు, కోర్టు లాంటివి అందుబాటులో రావడం, భవిష్యత్తులో మరిన్ని కీలక కార్యాలయాలు సైతం మఖ్తల్ కు వచ్చే అవకాశం ఉండటంతో ముందస్తుగా కరెంట్ కష్టాలు ఉండరాదనే ముందు చూపుతో 220 కేవీ సబ్ స్టేషన్ కోసం 70 కోట్ల రూపాయల నిధులను మంత్రి వాకిటి శ్రీహరి కేటాయించారని, అతి త్వరలో పనులు ప్రారంభమవుతాయని అధికారులు తెలిపారు. కార్యక్రమంలో తాసిల్దార్ సతీష్ కుమార్,మున్సిపల్ కమిషనర్ శ్రీరామ్, ఇంజనీర్ నాగ శివ అధికారులతో పాటు కాంగ్రెస్ టౌన్ ప్రెసిడెంట్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# వేసవిలో తాగునీటి ఎద్దడి నివారణకు ప్రత్యేక చర్యలు

## ముందస్తు చర్యలతో నిరంతర నీటి సరఫరా కొనసాగాలి : మిషన్ భగీరథ అధికారులకు జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి ఆదేశాలు

మహబూబ్‌నగర్, జనవరి 21 ( ప్రజా జ్యోతి బ్యూరో ) రాబోయే వేసవి కాలాన్ని దృష్టిలో పెట్టుకొని జిల్లాలోని అన్ని మండలాల గ్రామాలు, హాబిటేషన్లకు మిషన్ భగీరథ ద్వారా నిరంతర తాగునీటి సరఫరా కొనసాగేందుకు ముందస్తు చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి సంబంధిత అధికారులను ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో మిషన్ భగీరథ అధికారులతో నిర్వహించిన సమగ్ర సమీక్ష సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ, గ్రామాల వారీగా తాగునీటి డిమాండ్, సరఫరా వివరాలు, ఎదురవుతున్న సమస్యలపై సమగ్ర నివేదికలు సమర్పించాలని సూచించారు. పైప్‌లైన్ మరమ్మతులు, పంప్‌సెట్‌ల పనితీరు, ఓవర్‌హెడ్ ట్యాంకుల సంరక్షణ, టెయిల్ ఎండ్ హాబిటేషన్లలో అవసరమైతే స్థానిక బోరు బావుల ఏర్పాటుపై ప్రత్యేక దృష్టి పెట్టాలని తెలిపారు. ఫిబ్రవరి 1వ తేదీ నాటికి






ప్రతి గ్రామంలో ప్రత్యేక డ్రైవ్ నిర్వహించి తాగునీటి సమస్యలు, అందుబాటులో ఉన్న నీటి వనరులు, పైప్‌లైన్‌ల పనితీరు వంటి అంశాలను గుర్తించాలని ఆదేశించారు. కేంద్ర ప్రభుత్వ జల్ సేవా ఆంకలన్ పథకం కింద ప్రతి గ్రామ పంచాయతీ తాగునీటి సరఫరాకు సంబంధించిన వివరాలను ఫిబ్రవరి చివరి నాటికి 100 శాతం అప్‌డేట్ చేయాలని స్పష్టం చేశారు. ఈ ప్రక్రియలో భాగంగా గ్రామ నీటి, పారిశుధ్య కమిటీలు (జల్ పాణి సమితులు) ఏర్పాటు చేయాలని, జనవరి 26లోపు గ్రామ సభలు నిర్వహించి ఆమోదం పొందాలని తెలిపారు. అనంతరం ఫిబ్రవరి చివరి నాటికి పంచాయతీ కార్యదర్శులు జల్ సేవా ఆంకలన్ పోర్టల్‌లో పూర్తి వివరాలు నమోదు చేయాలని ఆదేశించారు. ప్రతి మండలంలో ఎంపిడివో, మండల ఏ ఈ, ఇన్‌చార్జ్ ఏ ఈ, పంచాయతీ కార్యదర్శి, సర్పంచ్‌లతో మండల స్థాయి బృందాలు ఏర్పాటు చేసి గ్రామాల వారీగా, మండలాల వారీగా నీటి అవసరాలు, మౌలిక సదుపాయాల మరమ్మతులపై సమగ్ర నివేదికలు సిద్ధం చేయాలని కలెక్టర్ సూచించారు. తాగునీటి సరఫరా తక్కువగా ఉన్న ప్రాంతాల్లో ప్రత్యామ్నాయ నీటి వనరులను గుర్తించి తక్షణ చర్యలు చేపట్టి వేసవి ప్రారంభానికి ముందే సమస్యలను పరిష్కరించాలని ఆదేశించారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్, జిల్లా పంచాయతీ అధికారి వెంకట్ రెడ్డి, ఎంపిడివో లు, మిషన్ భగీరథ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్లు, డిప్యూటీ ఇంజినీర్లు, అసిస్టెంట్ ఇంజినీర్లు తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సై ని కలిసిన రాయికోడ్ ఉపసర్పంచ్, గ్రామ నాయకులు

నర్వ జనవరి 21 ప్రజా జ్యోతి : నారాయణపేట జిల్లా నర్వ మండలం రాయికోడ్ గ్రామ ఉపసర్పంచ్ గా ఎన్నికైన మ్యాతరి గోపాల్ బుధవారం సాయంత్రం నర్వ ఎస్సై పబ్బతి రమేష్ ను మర్యాద పూర్వకం గా కలిశారు. ఈ సందర్భంగా ఎస్సై కి స్వీట్ ను అందించారు.ప్రభుత్వము ఈనెల 13 నుండి 26 వరకు నిర్వహిస్తున్న అరైవ్ – అలైవ్ కార్యక్రమం లో బాగంగా రాయికోడ్ గ్రామంలో రోడ్డు భద్రతపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించి గ్రామస్తులకు అవగాహన కల్పించాలని ఎస్సై దృష్టికి తీసుకు రావడంతో ఎస్సై స్పందించి రాయి కోడ్ లో కార్యక్రమం ఏర్పాటు చేసి అవగాహన కల్పిస్తామన్నారు. ఎస్సై నీ కలిసిన వారిలో నారా వెంకటేష్, మల్లన్ కోటి శంకర్,నౌసు వెంకటయ్య, పింజారి ఖాసీం తదితరులు ఉన్నారు.

# రాజకీయాల నాయకుల చేతుల్లో భుత్పూర్ పోలీస్ స్టేషన్.?

## దాడులు చేసినవారికి రక్షణ... ఫిర్యాదు చేసినవారిపట్ల నిర్లక్ష్యం..?

మహబూబ్‌నగర్, జనవరి 21 ( ప్రజా జ్యోతి బ్యూరో ) భూత్పూర్ మండలంలో చట్టసంరక్షణ వ్యవస్థ ఎవరి మాట వింటోంది.? ప్రజలదా... రాజకీయ పెద్దలదా? అన్న ప్రశ్నలు మరోసారి తెరపైకి వచ్చాయి. మద్దిగట్ల గ్రామానికి చెందిన బీ.వెంకటేష్ గౌడ్‌పై కాంగ్రెస్ పార్టీ భూత్పూర్ మండల అధ్యక్షుడు కేసిరెడ్డి శ్రీనివాసరెడ్డి, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు భూపతిరెడ్డి విచక్షణారహితంగా దాడి చేశారని బాధితులు ఆరోపిస్తున్నారు. ఈ ఘటనపై భూత్పూర్ ఎస్సై చంద్రశేఖర్‌కు ఫిర్యాదు ఇవ్వగా, చట్టం కంటే రాజకీయ బలమే ఎక్కువ అన్నట్లు పోలీసులు నిర్లక్ష్యంగా వ్యవహరించారని బాధిత వర్గాలు వాపోతున్నాయి. సదరు భాదితునికి భుత్పూర్ పోలీస్ స్టేషన్‌లో న్యాయం దొరకక పోవడంతో, మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో జిల్లా ఎస్పీ కార్యాలయానికి చేరుకొని అడిషనల్ ఎస్పీ రత్నంకు ఫిర్యాదు చేశారు. ఇదిలా వుండగా గత



సంవత్సరం నవంబర్ 27వ తేదీన కేసిరెడ్డి శ్రీనివాసరెడ్డి జడ్చర్ల పోలీస్ స్టేషన్‌లో కానిస్టేబుల్‌పై దాడి చేసి, ఎస్సైని దుర్భాషలాడిన సంఘటనలు ఉన్నాయి. ఈ విషయం ప్రజా జ్యోతి దిన పత్రికలో " పోలీసుల గల్లా పట్టిన కాంగ్రెస్ నేత " జడ్చర్ల పోలీస్ స్టేషన్లో హల్చల్ అని వార్తా కథనం కుడా వచ్చింది, పోలీస్ స్టేషన్ సాక్షిగా పోలీసుల పై దాడులు జరిగాయి "అప్పుడూ చర్యలు లేవు... ఇప్పుడూ స్పందన లేదు.?" అన్న ప్రశ్నలే వినిపిస్తున్నాయి. దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి ఏకపక్ష ధోరణి అవలంబిస్తూ,



ప్రతిపక్ష బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలపై మానసిక, భౌతిక దాడులు, అక్రమ కేసులు బనాయిస్తున్నారని కూడా ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. అధికార పార్టీవారిపట్ల చట్టం మౌనంగా ఉండగా, ప్రతిపక్షాలపై మాత్రం చట్టం ఉరిమిపడుతోందన్న విమర్శలు బలంగా వినిపిస్తున్నాయి. పోలీసు స్టేషన్ ప్రజల రక్షణకేనా.? లేక రాజకీయ శక్తులకు సేవలు చేసే కార్యాలయమా.? అనే ప్రశ్నలు "ప్రజా పాలన"లో సామాన్యుడిని కలవరపెడుతున్నాయి. న్యాయం కోసం ఫిర్యాదు చేసినవారే తిరుగులేని నిరాశకు గురవుతున్న పరిస్థితి ప్రజాస్వామ్యానికి మచ్చగా మారుతోందని విమర్శకులు అంటున్నారు. ఇప్పటికైనా జిల్లా ఉన్నతాధికారులు స్పందించి, రాజకీయాలకు అతీతంగా న్యాయం చేస్తారా? లేక ఈ ఫిర్యాదూ కుడా ఫైళ్లలోనే మగ్గిపోతుందా? అన్నది వేచి చూడాలి.

# దివ్యాంగుల సమస్యల పరిష్కారానికి కలెక్టర్ ప్రత్యేక చొరవ

## ఐడీఓసీలో ప్రత్యేక ప్రజావాణి... 140 దరఖాస్తుల స్వీకరణ

వనపర్తి ప్రతినిధి, జనవరి 21 (ప్రజా జ్యోతి): జిల్లాలోని దివ్యాంగుల సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకొని వేగంగా



పరిష్కరించాలనే ఉద్దేశంతో జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి బుధవారం ఐడీఓసీ సమావేశ మందిరంలో ప్రత్యేక ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దివ్యాంగుల నుంచి స్వయంగా ఫిర్యాదులు, అభ్యర్థనలు స్వీకరించారు. దివ్యాంగులు తమ సమస్యలను దరఖాస్తు రూపంలో అందజేయాలన్న ఉద్దేశంతో జనవరి 21న ప్రత్యేక ప్రజావాణి నిర్వహిస్తున్నట్లు ముందుగానే వివిధ మాధ్యమాల ద్వారా సమాచారం అందించారు. దానికి అనుగుణంగా జిల్లా సంక్షేమ శాఖ, జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖల ఆధ్వర్యంలో అన్ని జిల్లా అధికారుల సమక్షంలో ఈ కార్యక్రమం నిర్వహించారు. ఈ ప్రజావాణిలో సదరం సర్టిఫికెట్లు, దివ్యాంగుల పింఛన్లు, మూడు చక్రాల వాహనాలు, ఇందిరమ్మ ఇళ్లు, గృహ జ్యోతి, ఉపాధి వంటి అంశాలపై మొత్తం 140 మంది దివ్యాంగులు దరఖాస్తులు సమర్పించారు. అనంతరం పట్టణంలోని బాలసదనానికి పీడీ డీఆర్డీఓ ఉమాదేవి తన స్వంత నిధులతో కొనుగోలు చేసిన ఎలక్ట్రిక్ గ్రైండర్‌ను జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా జిల్లా సంక్షేమ అధికారికి అందజేశారు. దివ్యాంగుల సమస్యలపై జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ప్రత్యేక చొరవ తీసుకొని ప్రజావాణి నిర్వహించడంపై సమాఖ్య అధ్యక్షుడు మీసాల మోహన్‌తో పాటు దివ్యాంగులు కృతజ్ఞతలు తెలిపారు. ఇంతవరకు ఎలాంటి కలెక్టర్ దివ్యాంగుల సమస్యలపై ఇంత శ్రద్ధ చూపలేదని, తమ సమస్యలకు పరిష్కారం లభిస్తోందని ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ (లోకల్ బాడీస్) యాదయ్య, పీడీ డీఆర్డీఓ ఉమాదేవి, జిల్లా సంక్షేమ అధికారి సుధారాణి తదితర జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# మహిళా సర్పంచులు స్వతంత్రంగా ముందడుగు వేయాలి

## గ్రామ బడ్జెట్ పారదర్శకంగా నిర్వహించి అభివృద్ధికి నాయకత్వం వహించాలి : జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి

మహబూబ్‌నగర్, జనవరి 21 ( ప్రజా జ్యోతి బ్యూరో ) మహిళా సర్పంచులు స్వతంత్రంగా






నిర్ణయాలు తీసుకుంటూ గ్రామాభివృద్ధిలో కీలక పాత్ర పోషించాలని, గ్రామ బడ్జెట్‌ను పారదర్శకంగా, సమర్థంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి సూచించారు. బుధవారం బండమిదిపల్లి దుర్గాబాయి మహిళా శిశు వికాస కేంద్రంలో నిర్వహించిన గ్రామపంచాయతీ సర్పంచుల ఓరియంటేషన్ శిక్షణ కార్యక్రమంలో నూతనంగా ఎన్నికైన మహిళా సర్పంచులను ఉద్దేశించి మాట్లాడారు. మహమ్మదాబాద్, గండీడ్, హన్వాడ, మహబూబ్‌నగర్ రూరల్ మండలాలకు చెందిన నూతన సర్పంచులకు జనవరి 19 నుంచి 23 వరకు తొలి విడత శిక్షణ కార్యక్రమం కొనసాగుతున్నట్లు తెలిపారు. సర్పంచుల విధులు, బాధ్యతలపై సమగ్ర అవగాహన కల్పించడమే ఈ శిక్షణ లక్ష్యమని పేర్కొంటూ, కార్యక్రమాన్ని పూర్తిస్థాయిలో వినియోగించుకొని గ్రామ సంక్షేమం, అభివృద్ధి అంశాలపై పట్టు సాధించాలని సూచించారు. పంచాయతీ రాజ్ చట్టం–1993, 73వ రాజ్యాంగ సవరణ ద్వారా సర్పంచులకు కల్పించిన అధికారాలపై శిక్షణలో అవగాహన కల్పిస్తున్నట్లు తెలిపారు. సర్పంచులకు అందించిన మార్గదర్శక పుస్తకం, నియమావళిని తప్పనిసరిగా అధ్యయనం చేసి చట్టాలు, నిబంధనలు, విధానాలపై స్పష్టత పొందాలని ఆదేశించారు. గ్రామ పంచాయతీలో గ్రామ సభ అత్యంత ముఖ్యమైన వ్యవస్థ అని పేర్కొన్న కలెక్టర్, ప్రతి రెండు నెలలకు ఒకసారి గ్రామ సభలు నిర్వహించి ప్రజా సమస్యలు, అభివృద్ధి అంశాలపై చర్చించాలన్నారు. గ్రామ సభల్లో పేదలు, వికలాంగులు, వృద్ధులు, మహిళలు, పిల్లల సంక్షేమానికి ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు. పారిశుధ్యం, తాగునీరు, హరితహారం అంశాలతో పాటు ఉపాధి హామీ పథకం కింద చేపట్టే పనులకు ప్రత్యేక దృష్టి సారించాలని అన్నారు. గ్రామ సంఘాల భవనాలు (వీఓ భవనాలు), అంగన్‌వాడీ కేంద్రాల్లో మరుగుదొడ్లు, ప్రాథమిక పాఠశాలల్లో ప్రహరీ గోడలు, మరుగుదొడ్లు నిర్మించడంతో పాటు ప్రతి పిల్లవాడిని ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించే బాధ్యత సర్పంచులదేనని స్పష్టం చేశారు. పంచాయతీ కార్యదర్శులతో సమన్వయంతో పనిచేసి ప్రభుత్వ విధానాలు, నిబంధనలను కచ్చితంగా పాటించాలని, గ్రామ సభ అనుమతి లేకుండా ఎలాంటి అభివృద్ధి పనులు చేపట్టరాదని హెచ్చరించారు. మహిళా సర్పంచులు ధైర్యంగా, స్వతంత్రంగా పనిచేస్తూ గ్రామాభివృద్ధికి నాయకత్వం వహించాలని, ఆదాయం, వ్యయాల మధ్య సమతుల్యత పాటిస్తూ బడ్జెట్ కేటాయింపులు చేయాలని సూచించారు. ప్రతి సర్పంచ్ తమ గ్రామ పంచాయతీని ఆదర్శ గ్రామ పంచాయతీగా తీర్చిదిద్దే లక్ష్యంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో డీపీఓ వెంకట రెడ్డి, ట్రైనీ డీపీఓ నిఖిల, డీఎల్‌పీఓ రామ్‌మోహన్, సర్పంచులు తదితరులు పాల్గొన్నారు.

# క్రమశిక్షణతోనే ఉన్నత లక్ష్యాలను సాధించగలుగుతాం:జిల్లా కలెక్టర్ బి.ఎం.సంతోష్

గద్వాల జనవరి 21(ప్రజా జ్యోతి ప్రతినిధి): ప్రతి ఒక్కరూ జీవితంలో ఉన్నత లక్ష్యాలను సాధించేందుకు క్రమశిక్షణ అలవర్చుకొని,ప్రణాళిక బద్ధంగా ముందుకెళ్లాలని జిల్లా కలెక్టర్ బి.ఎం.సంతోష్ పిలుపునిచ్చారు.పిఎం శ్రీ స్కూల్ కార్యక్రమాల్లో భాగంగా బుధవారం మల్దకల్ జడ్పిహెచ్ఎస్ పదోతరగతి విద్యార్థినిలు కలెక్టర్ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్లో గర్ల్స్ చైల్డ్ ఇంట్రక్షన్ విత్ రోల్ మోడల్ గా జిల్లా కలెక్టర్





తో సమావేశమై ముఖాముఖి మాట్లాడారు.ఈ సందర్భంగా పలువురు విద్యార్థినిలు కలెక్టర్ కావడానికి రోల్ మోడల్, ప్రిపరేషన్,తదితర అంశాలపై మాట్లాడారు.కలెక్టర్ సంతోష్ స్పందిస్తూ తాను ఇంజనీరింగ్ ఫైనల్ ఇయర్ లో ఉన్నప్పుడే మైసూర్లో వివిధ సందర్భాల్లో జరిగిన కార్యక్రమాల్లో అప్పటి కలెక్టర్ పాల్గొనగా ఆయనకు అందరూ ఇస్తున్న గౌరవం,విలువ చూడడం జరిగిందని దాంతో సివిల్స్ సాధించే దిశగా సాధన మొదలుపెట్టానన్నారు. ఇతర ఉద్యోగాలతో పోలిస్తే కలెక్టర్ కావడం వలన ప్రజలకు మెరుగైన సేవలందించేందుకు ఎక్కువ అవకాశం ఉందని పేర్కొన్నారు.డాక్టర్లు,ఇంజనీర్లు,తదితర ఉద్యోగాలు చేసేవారు తమ పరిధిలో ఉద్యోగానికి న్యాయం చేస్తారని,జిల్లా కలెక్టర్ అన్ని శాఖల్లో సంబంధిత అధికారులు మెరుగైన పనితీరు కనబరిచేందుకు కృషి చేయడం జరుగుతుందన్నారు.తాను రెండుసార్లు సివిల్స్ సాధించడంలో విఫలమైనప్పటికీ తన తల్లిదండ్రులు,సోదరుడి ప్రోత్సాహంతో మూడో ప్రయత్నంలో ఐఏఎస్ సాధించడం జరిగిందన్నారు.విద్యార్థులు ఏ ఉద్యోగం సాధించాలన్న ఇప్పటినుంచే పత్రికలు చదువుతూ కరెంట్ అఫైర్స్ పై పట్టు సాధించాలని,అలాగే సంబంధిత ఉద్యోగానికి అవసరమైన సబ్జెక్టులపై పూర్తి అవగాహన అవసరమన్నారు.పదో తరగతి పరీక్షల్లో మంచి ఫలితాలు సాధించేందుకు టైం టేబుల్ ప్రకారం ఏకాగ్రతతో ఆయా సబ్జెక్టులు సాధన చేయాలని సూచించారు.ప్రతి ఒక్కరి జీవితంలో స్నేహితుల పాత్ర ముఖ్యమని, కొంత సమయాన్ని వారితో గడిపేందుకు కేటాయించాలన్నారు.తాను తరచూ పాఠశాలలు సందర్శించినప్పుడు విద్యార్థులు పాఠాలను అర్థం చేసుకొని చదవాలని సూచిస్తున్నట్లు చెప్పారు.ప్రతి విద్యార్థి సమాజంలో మంచి మార్పు రావడానికి తమ వంతుగా కృషి చేయాలని కలెక్టర్ పిలుపునిచ్చారు.అనంతరం పాఠశాల యాజమాన్యం, విద్యార్థినిలు కలెక్టర్ ను సన్మానించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల జిహెచ్ఎం సురేష్, ఉపాధ్యాయులు జాకీర్ హుస్సేన్,నాగేశ్వరరావు,లోకేశ్వరి,సుజాత,పద్మ,మాధవి లత, తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు భద్రత వారోత్సవాల్లో సూచనలను పాటిస్తే ప్రమాదాలు తగ్గుతాయి

## –మఖ్తల్ సి.ఐ రాంలాల్ రాథోడ్

మఖ్తల్ నియోజకవర్గ ప్రతినిధి, జనవరి 21 (ప్రజా జ్యోతి): నెల రోజులపాటు రోడ్ ట్రాన్స్పోర్ట్ అండ్ సివిల్ పోలీస్ వాళ్ళు



నిర్వహించిన రోడ్డు భద్రత వారోత్సవాల సందర్భంగా అధికారులు చేసిన సూచనలను ప్రతి వాహన దారుడు పాటిస్తే ప్రమాదాల నుండి తప్పించుకోగల్గుతామని సిఐ రామ్ లాల్ అన్నారు. బుధవారం సాయంత్రం మఖ్తల్ పోలీస్ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ వాహన దారుల పాదాచారుల ప్రజల యోగక్షేమాలు భద్రతపై తమ ప్రత్యేక దృష్టి ఉంటుందని ప్రజల మేలుకోసమే పోలీస్ డిపార్ట్మెంట్ పనిచేస్తుందని అందులో భాగంగా జనవరి నుంచి నెల చివరి వరకు రోడ్డు భద్రత భరోత్సవాలను దీనినే ప్రజలకు అవగాహన కలిగించడానికి అన్న స్పృహ ప్రతి ఒక్కరికి రావాలని రామ్ లాల్ అన్నారు. ఎస్సై లు బాగ్యలక్ష్మి రెడ్డి,రమాదేవి సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రజల అభ్యున్నతే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం

- ఎమ్మెల్యే నాగరాజు
- దేవన్నపేటలో రూ.60 లక్షల అభివృద్ధి పనులకు శంకుస్థాపన

హసన్‌పర్తి, జనవరి-21(ప్రజాజ్యోతి) : ప్రజల అభ్యున్నతే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం నిరంతరం ముందుకు సాగుతోందని వర్ధన్నపేట నియోజకవర్గ శాసనసభ్యుడు కే.ఆర్. నాగరాజు అన్నారు. అవసరమున్న ప్రతి డివిజన్‌లో పార్టీలకు అతీతంగా చరిత్రలో నిలిచే విధంగా అభివృద్ధి కార్యక్రమాలు అమలు చేస్తున్నామని తెలిపారు. నియోజకవర్గ అభివృద్ధి కార్యక్రమాల్లో భాగంగా నేడు 65వ డివిజన్ హసన్?పర్తి మండల పరిధిలోని దేవన్నపేట గ్రామంలో సుమారు రూ.60 లక్షలతో చేపట్టనున్న సీసీ రోడ్డు, కాలువల నిర్మాణ పనులకు శాసనసభ్యుడు నాగరాజు, మేయర్ గుండు సుధారాణి కలిసి శంకుస్థాపన చేశారు. అనంతరం గ్రామంలో ఉప కేంద్రం ఏర్పాటు చేయాలని ఏఎన్ఎం, ఆశ కార్యకర్తలు శాసనసభ్యుడికి వినతిపత్రం అందజేశారు. దీనిపై స్పందించిన ఆయన, త్వరలోనే



సంబంధిత అధికారులతో మాట్లాడి కేంద్రం ఏర్పాటు కోసం కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా శాసనసభ్యుడు మాట్లాడుతూ.. అభివృద్ధి పనుల్లో నాణ్యత ప్రమాణాలు తప్పనిసరిగా పాటించాలని స్పష్టం చేశారు. ఎక్కడైనా నిర్లక్ష్యం కనిపిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. చేపట్టిన పనులను అధికారులు క్షేత్రస్థాయిలోనే పర్యవేక్షిస్తూ ప్రజలకు పూర్తి స్థాయిలో ప్రయోజనం కలిగేలా చూడాలని ఆదేశించారు. చాలా కాలంగా పెండింగ్‌లో ఉన్న సమస్యలను ఒక్కొక్కటిగా పరిష్కరిస్తూ గ్రామాలు, డివిజన్ల రూపురేఖలు మారేలా అభివృద్ధి చేస్తామని హామీ ఇచ్చారు.
ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ గుగులోతు దివ్య, డివిజన్ అధ్యక్షుడు అయ్యాల రాజిరెడ్డి, గ్రామ పార్టీ అధ్యక్షుడు మల్లేశం, ఆత్మకూరు వ్యవసాయ మార్కెట్ ఉపాధ్యక్షుడు తంగెళ్ళపల్లి తిరుపతి, హసన్?పర్తి మండల పార్టీ అధ్యక్షుడు పోరెడ్డి మహేందర్ రెడ్డి, నాయకులు పోలేపాక అశోక్, మాట్ల విష్ణు, సునీల్, యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు ఆవుల పవన్, బత్తుల స్వాతి తదితరులు పాల్గొన్నారు.

# గులాబీ జెండా ఎగరడం ఖాయం..

- మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి



పరకాల, జనవరి 21, (ప్రజా జ్యోతి) : త్వరలో జరగనున్న మున్సిపల్ ఎన్నికల్లో పరకాల గడ్డపై గులాబీ జెండా ఎగరవేయడం ఖాయమని పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి ధీమా వ్యక్తం చేశారు. బుధవారం పరకాల పట్టణంలోని 4వ, 16వ వార్డులకు చెందిన పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఆ పార్టీ విధానాలపై తీవ్ర అసంతృప్తితో తమ పదవులకు రాజీనామా చేసి మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి సమక్షంలో భారత రాష్ట్ర సమితి (బిఆర్ఎస్) పార్టీలో చేరారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే వారికి గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఆయన మాట్లాడుతూ "ప్రజల సమస్యలపై పోరాటం చేయలేని కాంగ్రెస్ పార్టీ నుంచి బయటికి వచ్చి, తెలంగాణ అభివృద్ధి కోసం నిరంతరం పనిచేస్తున్న బిఆర్ఎస్ పార్టీలో చేరడం అభినందనీయం. బిఆర్ఎస్ అనేది కేవలం ఒక రాజకీయ పార్టీ మాత్రమే కాదు, తెలంగాణ ఆత్మగౌరవానికి ప్రతీక. పరకాల అభివృద్ధి, ప్రజల సంక్షేమమే లక్ష్యంగా అందరం కలిసికట్టుగా ముందుకు సాగుదాం" అని పిలుపునిచ్చారు. బిఆర్ఎస్ పార్టీలో ఏకు రమేష్, మోరే రాజకుమార్, గోవిందు రాజేందర్, మోరే సారంగపాణి, బొచ్చు దేవరాజు, గోవింద రాజు, పసుల పవన్ కళ్యాణ్, కోగిల శ్రీకాంత్, గోవింద అజయ్, నిశాంత్ తదితరులు చేరారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, యూత్ నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.



# హసన్‌పర్తిలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన



హసన్‌పర్తి, జనవరి-21(ప్రజాజ్యోతి) : వర్ధన్నపేట నియోజకవర్గంలోని హసన్?పర్తి ప్రాంతంలో పలు అభివృద్ధి పనులకు ప్రజాప్రతినిధులు శంకుస్థాపనలు చేశారు. సుమారు రూ. కోటి 40 లక్షల వ్యయంతో చేపట్టనున్న రహదారి, మురుగు నీటి కాలువలు, తాగునీటి పైప్‌లైన్, వ్యాయామ కేంద్రం నిర్మాణ పనులకు వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు కడియం కావ్య, నగర మేయర్ గుండు సుధారాణి, ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు కలిసి కొబ్బరికాయ కొట్టి పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా 66వ డివిజన్‌లోని గాంధీ విగ్రహం సమీపంలో సుమారు రూ. కోటి 20 లక్షల నిధులతో రహదారి, కాలువల నిర్మాణ పనులకు, విజయ గార్డెన్స్ సమీపంలో రూ. 14 లక్షలతో పైప్‌లైన్ పనులకు, హసన్?పర్తి పెద్ద చెరువు వద్ద రూ. 4.99 లక్షలతో వ్యాయామ కేంద్ర నిర్మాణానికి శంకుస్థాపన జరిగింది. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే నాగరాజు మాట్లాడుతూ, వర్ధన్నపేట నియోజకవర్గ అభివృద్ధే తన జీవిత లక్ష్యమని, ప్రజల నమ్మకానికి తగ్గట్టుగా పాలన అందించడమే తన బాధ్యత అని స్పష్టం చేశారు. ఎన్నో సంవత్సరాలుగా నిర్లక్ష్యానికి గురైన ప్రాంతాలను అభివృద్ధి పథంలోకి తీసుకురావాలనే సంకల్పంతో ప్రభుత్వం పనిచేస్తోందన్నారు. తాగునీరు, పారిశుద్ధ్యం, రహదారులు, ఆరోగ్యం, క్రీడా వసతులు వంటి మౌలిక సదుపాయాలపై ప్రత్యేక దృష్టి సారించి ప్రతి డివిజన్‌లో సమానంగా అభివృద్ధి పనులు చేపడుతున్నామని తెలిపారు. కోట్ల రూపాయల నిధులు మంజూరు చేసి ప్రజా పయోగ కార్యక్రమాలను అమలు చేస్తున్నామని చెప్పారు. నాణ్యతలో రాజీ లేదు అభివృద్ధి పనుల్లో నాణ్యతే ప్రధానమని, నాణ్యత ప్రమాణాలు పాటించని కాంట్రాక్టర్లు, అధికారులు ఎవరైనా సరే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ప్రతి పనిని క్షేత్రస్థాయిలో పర్యవేక్షిస్తూ ప్రజలకు నిజంగా ఉపయోగపడేలా పూర్తి చేయాలని అధికారులకు ఆదేశించినట్లు వెల్లడించారు. ప్రతిపక్షాల తప్పుడు ప్రచారాలను ప్రజలు నమ్మవద్దని, వాస్తవాలే తన పాలనకు నిదర్శనమని చెప్పారు. కులమత భేదాలు లేకుండా ప్రతి ఒక్కరికీ న్యాయం చేసే పాలన అందిస్తున్నామని తెలిపారు. ప్రజల ఆశీర్వాదాలు, సహకారంతో వర్ధన్నపేట నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చెందిన నియోజకవర్గంగా తీర్చిదిద్దుతామని, రానున్న రోజుల్లో మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేపడతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ గురుమూర్తి శివకుమార్, డివిజన్ అధ్యక్షుడు కనపర్తి కిరణ్, ఆత్మకూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ ఉపాధ్యక్షుడు తంగెళ్లపల్లి తిరుపతి, హసన్?పర్తి మండల పార్టీ అధ్యక్షుడు పోరెడ్డి మహేందర్ రెడ్డి, ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# బీజేపీ నిరసన




## పరకాలకు అన్యాయం చేసిన పార్టీలు బీఆర్ఎస్ కాంగ్రెస్

పరకాల, జనవరి 21, (ప్రజాజ్యోతి) : పరకాల పట్టణంలో నెలకొన్న సమస్యల పరిష్కారానికి డిమాండ్ చేస్తూ బీజేపీ ఆధ్వర్యంలో పాత మున్సిపాలిటీ కార్యాలయం ఎదుట నిరసన కార్యక్రమం నిర్వహించారు. పరకాల పట్టణ బీజేపీ అధ్యక్షుడు గాజుల నిరంజన్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ పగడాల కాళీ ప్రసాద్ రావు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డాక్టర్ సిరంగి సంతోష్ కుమార్, కాచం గురు ప్రసాద్ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ కాళీ ప్రసాద్ రావు మాట్లాడుతూ పరకాల అభివృద్ధిని బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలు నిర్లక్ష్యం చేశాయని విమర్శించారు. గతంలో బీఆర్ఎస్ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి కమిషన్ల కోసమే పనులు ప్రారంభించారని, ప్రస్తుతం కాంగ్రెస్ ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి కమిషన్ రాకపోవడంతో అభివృద్ధి పనులను పట్టించుకోవడం లేదని ఆరోపించారు. పరకాల పట్టణంలో టూ లెట్ బోర్డుల పరిస్థితి దయనీయంగా మారిందని, వ్యాపారాలు లేక వ్యాపారస్తులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. రాష్ట్రంలో కొత్త జిల్లాల ఏర్పాటుకు ఉద్యమం జరిగిన సమయంలో అప్పటి ఎమ్మెల్యే విదేశీ పర్యటనల్లో మునిగిపోయారని ఎద్దేవా చేశారు. ప్రస్తుతం జిల్లాల పునర్వ్యవస్థీకరణపై కాంగ్రెస్ ప్రభుత్వం చర్యలు చేపడుతున్నా పరకాలకు అమరవీర జిల్లా, మెడికల్ కాలేజీ తీసుకురావడంలో ఎమ్మెల్యే విఫలమయ్యారని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఈ అంశాలపై స్పందించకపోతే ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. ఒకవేళ రాజీనామా చేస్తే మళ్లీ బీజేపీ తరఫున గెలిపిస్తామని పేర్కొన్నారు. పరకాలలో ఇంటిగ్రేటెడ్ మార్కెట్, ఇంటిగ్రేటెడ్ స్కూల్ ఇప్పటికీ కాగితాలకే పరిమితమయ్యాయని అన్నారు. రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో బీజేపీని 22 వార్డుల్లో గెలిపిస్తే పరకాల అభివృద్ధిని చేసి చూపెడతామని హామీ ఇచ్చారు. కేంద్రంలో బీజేపీ అధికారంలో ఉందని, రాష్ట్రం నుంచి ఎనిమిది మంది ఎంపీలు ఉన్నారని, ఢిల్లీ స్థాయిలో పోరాడి అయినా పరకాల అభివృద్ధిని సాధిస్తామని ధీమా వ్యక్తం చేశారు. కమిషన్లకు అతీతంగా పనిచేసే పార్టీ బీజేపీ మాత్రమేనని ఈ సందర్భంగా నాయకులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో చందుపట్ల రాజేందర్ రెడ్డి, ఆర్పి జయంత్ లాల్, దేవునూరి మేఘనాథ్, కొలనుపాక భద్రయ్య, బెజ్జంకి పూర్ణచారి, ఎర్ర రామన్న, సంఘ పురుషోత్తం, దగ్గు విజేందర్ రావు, కుక్కల విజయ్, బొచ్చు సోమరాజు, ఎరుకల దివాకర్, నాగెల్లి రంజిత్, రూరల్ అధ్యక్షులు కాసగాని రాజ్ కుమార్, పాలకుర్తి తిరుపతి, సల్లం సురేష్, పైండ్ల రంజిత్, వెలిశెట్టి శారద, వేముల సదారాణి, దంచనాదుల సత్యనారాయణ, పావుశెట్టి శ్రీనివాస్, దుబాసి కృష్ణ ప్రసాద్, కక్కు రాజు, బూత్ అధ్యక్షులు ఆకుల శ్రీధర్, సాదా మధుకర్, కృపేందర్ రెడ్డి, మరాఠి నర్సింగ్, ముత్యాల దేవేందర్, దాము సతీష్, సంగా నరేష్, తడక విక్రం, బీరం రాజిరెడ్డి, దాసరి వెంకటేశ్వర్లు, చంద్రమోహన్, పల్లె బోయిన భద్రయ్య, గునిగంటి రఘుపతి తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా అభివృద్ధికి కృషి చేయాలి

- కుడా చైర్మన్ ఇనుగాల



హనుమకొండ జిల్లా ప్రతినిధి, జనవరి 21, (ప్రజా జ్యోతి) : హనుమకొండ జిల్లా పరిధిలో వివిధ మండలాల నుండి భూ యజమానులు 130 ఎకరాలలో కాకతీయ పట్టణాభివృద్ధి సంస్థతో లాండ్ పూలింగ్ ద్వారా అభివృద్ధి పరచుటకు గాను ముందుకు రావడం జరిగినది. అందులో ఆత్మకూరుకు సంబంధించిన భూ యజమానులు తమ స్వంత భూములను 21 ఎకరాలు అభివృద్ధి కొరకు ఇచ్చి కుడా వారితో డెవలప్మెంట్ అగ్రిమెంట్ రిజిస్ట్రేషన్ చేసినారు. ఈ సందర్భముగా కుడా చైర్మన్ ఇనుగాల వెంకట్రామ్ రెడ్డి, వైస్ చైర్మన్ చాహత్ బాజపాయి భూ యాజమానులను అభినందించి త్వరలోనే వారి భాగస్వామ్యంతో డెవలప్మెంట్ పనులు పూర్తి చేయగలమని తెలిపినారు. రియల్ ఎస్టేట్ మార్కెట్ పరిస్థితుల దృష్ట్యా, కుడా వారిని ఆసక్తిగల భూ యజమానులు సంప్రదించినచో వరంగల్ మరియు హనుమకొండ జిల్లాలో ప్రణాళిక బద్ధమైన లేఔట్ భూముల అభివృద్ధి జరుగుతుందని అందులో అన్ని సౌకర్యములతో మోడల్ లేఔట్ జరుపబడుతుందని తెలిపినారు. అదే విధంగా, వడ్డేపల్లి ఫిల్టర్ బెడ్ సమీపంలో ఉనికిచర్ల వద్ద పూర్తి సౌకర్యాలతో రోడ్డు లు వేసి 145 ఎకరములలో కుడా వారిచే లావుని పట్టాదారుల భాగస్వామ్యంతో యూని సిటీ మోడల్ లేఔట్ ని అభివృద్ధి పరుస్తున్నాము.

# నూతన ఎంపిడిఓను మర్యాదపూర్వకంగా కలిసిన సిబ్బంది



పరకాల, జనవరి 21, (ప్రజా జ్యోతి) : పరకాల మండల పరిషత్ అభివృద్ధి అధికారిగా రవీందర్ ఇటీవల బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా మండల పరిషత్ కార్యాలయ సిబ్బంది, తెలంగాణ ఎంప్లాయిస్ అసోసియేషన్ ప్రతినిధులు ఆయనను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా నూతనంగా బాధ్యతలు చేపట్టిన రవీందర్ ను తెలంగాణ ఎంప్లాయిస్ అసోసియేషన్ హనుమకొండ జిల్లా ప్రధాన కార్యదర్శి గోవింద నవీన్ కుమార్, కార్యాలయ సిబ్బంది కలిసి శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయనకు పూలబొకేలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. మండల అభివృద్ధికి మరియు ప్రజా సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని ఈ సందర్భంగా ఎంపిడిఓ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కార్యాలయ పర్యవేక్షకులు శైలజ, ఏఈ శ్రీలత, ఈసీ రజనీకాంత్, టైపిస్ట్ మసూద్ అలీ, జూనియర్ సహాయకులు ప్రియాంక, శ్రీలక్ష్మి, కార్యాలయ సహాయకులు వరుణ్, బిక్షపతి తదితరులు పాల్గొన్నారు.

## డీసీఎం ఓనర్ అధ్యక్షునిగా బల్సుగూరి ఐలయ్య ఎన్నిక



పరకాల జనవరి 21 (ప్రజా జ్యోతి) : పరకాల డీసీఎం ఓనర్స్ అధ్యక్షునిగా బల్సుగూరి ఐలయ్య, ఉపాధ్యక్షుడిగా కంచం నాగరాజు ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు డీసీఎం ఓనర్స్ తెలిపారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు ఐలయ్య మాట్లాడుతూ నా ఎన్నిక కు సహకరించిన ఓనర్స్ అందరికీ ధన్యవాదాలు తెలియజేశారు. డ్రైవర్లకు ఓనర్లకు ఎలాంటి సమస్య వచ్చినా కూడా మీ ముందుండి ఆ సమస్యను పరిష్కరించే దిశగా ముందుకెళ్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి బుర్ర సదానందం, కోశాధికారి సురేష్, గౌరవ అధ్యక్షులు తౌడు శీను, మేకల ఎంకన్న, కక్కర్ల నాగరాజు, ఓనర్స్ బిక్షపతి, శ్రీను, దేవేందర్, రామ్మూర్తి, శ్రీను, రవీందర్, సదానందం, శ్రీనివాస్, పాపా అజయ్, శివకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# కాజీపేట ఆర్ & బి పనుల పరిశీలన

పనులు వేగవంతం చేయాలని ఎమ్మెల్యే నాయిని ఆదేశాలు





హనుమకొండ జిల్లా ప్రతినిధి, జనవరి 21, (ప్రజా జ్యోతి): కాజీపేట ఫాతిమా నగర్‌లో నిర్మాణంలో ఉన్న రైల్వే ఓవర్ బ్రిడ్జి పనులను వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి బుధవారం ఆర్ & బి శాఖ అధికారులతో కలిసి పరిశీలించారు. పనుల పురోగతిపై అధికారులను అడిగి తెలుసుకున్న ఆయన, పనులను వేగవంతం చేసి త్వరగా ప్రజలకు అందుబాటులోకి తేవాలని ఆదేశించారు. మేడారం సమ్మక్క--సారలమ్మ జాతర దృష్ట్యా ట్రాఫిక్ ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకుంటున్నామని, కొంత జాప్యం ఉన్నప్పటికీ త్వరలోనే పనులు పూర్తి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, అధికారులు పాల్గొన్నారు.


# ప్రజా నిరసన ర్యాలీని అడ్డుకున్న పోలీసులు



నర్సంపేట జనవరి 21 (ప్రజా జ్యోతి) : నర్సంపేట బిఆర్ఎస్ పార్టీ తలపెట్టిన ప్రజా నిరసన ర్యాలీని పోలీసులతో అడ్డుకున్న కాంగ్రెస్ ప్రభుత్వం. అనుమతుల కోసం అప్లికేషన్ పెట్టిన బి ఆర్ ఎస్ పార్టీ నాయకత్వం నిన్న కార్యకమానికి అనుమతులు ఉన్నవి ర్యాలీ చేసుకోండి అని చెప్పిన నా పోలీసులు. కాంగ్రెస్ పార్టీ నాయకుల ఒత్తిడితో, నేడు తీర సమయానికి మీ ర్యాలీకి అనుమతి లేదు అని అడ్డుకున్న పోలీసులు కాంగ్రెస్ ప్రభుత్వం... నర్సంపేటలో రాజకీయ పార్టీల ర్యాలీలు నిషేధించారా.?లేదా ఈరోజు ఏమైనా ప్రత్యేక జీవోలు తీశారా ప్రజాస్వామ్యంలో ప్రతిపక్ష పార్టీలకు ప్రజల సమస్యలు ప్రభుత్వానికి తెలిసే విధంగా ర్యాలీలు నిరసనలు తెలిపే హక్కు ఉంది. ప్రజా ప్రభుత్వం అని చెప్పుకునే కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిపక్ష ర్యాలీలను అడ్డుకోవడం సిగ్గుచేటు. బిఆర్ఎస్ పార్టీకి ఉన్న ప్రజాబలాన్ని చూసి తట్టుకోలేక ప్రజా నిరసన ర్యాలీని అడ్డుకున్న కాంగ్రెస్ పార్టీకి మున్సిపాలిటీ ఎన్నికల్లో ఓడిపోతామని భయం పట్టుకుంది.

# మిర్యాలగూడ నూతన తహసీల్దార్ గా శ్రీనివాస్

మిర్యాలగూడ, జనవరి 21,( ప్రజాజ్యోతి ): మిర్యాలగూడ నూతన తహసీల్దారుగా పారునంది శ్రీనివాస్ బుధవారం బాధ్యతలు చేపట్టారు. గతంలో ఇక్కడ పనిచేసిన సురేష్



బదిలీపై వెళ్లగా, డి ఏ ఓ శ్రీనివాస్ శర్మ ఇంచార్జ్ బాధ్యతలు నిర్వహించారు. గుర్రంపోడు తహసీల్దారుగా పనిచేస్తున్న శ్రీనివాస్ బదిలీపై మిర్యాలగూడ వచ్చారు. నూతనంగా బాధ్యతలు చేపట్టిన తహసీల్దార్ కు డిటి ప్రవీణ్,ఆర్ ఐ రామకృష్ణ, జిపిఓలు,ఆఫీస్ సిబ్బంది సాధారంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అందరి సహకారంతో రెవిన్యూ సమస్యలు పరిష్కరిస్తానని,పలు రకాల సర్టిఫికెట్లు వీలైనంత తొందరలో అందించేందుకు కృషి చేస్తానన్నారు. ఎన్నికల నిర్వహణపై తనకు అనుభవం ఉన్నందున అధికారులు బదిలీపై తీసుకు వచ్చినట్లు తెలిపారు. సమస్య ఏదైనా నేరుగా తన దృష్టికి తీసుకురావాలని కోరారు.

# సీఎం కప్–2026 క్రీడా పోటీలు ప్రారంభం

మునగాల జనవరి 21 (ప్రజా జ్యోతి): మునగాల మండలం పరిధిలో సీఎం కప్–2026 కార్యక్రమంలో భాగంగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, బరాకతిగూడెం (ఆకుపాముల కాంప్లెక్స్) నందు వాలీబాల్ క్రీడలను మునగాల మండల ప్రజా పరిషత్ అభివృద్ధి అధికారి రమేష్ దీన్ దయాల్, మండల విద్యాధికారి పిడతల వెంకటేశ్వర్లు ఘనంగా ప్రారంభించారు. ఈ



సందర్భంగా ఎంపీడీవో రమేష్ దీన్ దయాల్ మాట్లాడుతూ క్రీడల ద్వారా క్రమశిక్షణ పెరుగుతుందని, శారీరక దారుఢ్యం అలవడుతుందని అన్నారు. యువత క్రీడల పట్ల ఆసక్తి పెంపొందించుకోవాలని సూచించారు. అదేవిధంగా మండల విద్యాధికారి పి. వెంకటేశ్వర్లు మాట్లాడుతూ క్రీడల ద్వారా యువత దురలవాట్లకు దూరంగా ఉండి, మంచి నడవడికతో సమాజానికి ఉపయోగపడే పౌరులుగా ఎదుగుతారని తెలిపారు. క్రీడల ద్వారా ఉద్యోగ అవకాశాలు కూడా లభిస్తాయని పేర్కొంటూ విద్యార్థులు క్రీడల్లో చురుకుగా పాల్గొనాలని ప్రోత్సహించారు. అనంతరం ఆకుపాముల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో కబడ్డీ క్రీడలను మండల విద్యాధికారి పి. వెంకటేశ్వర్లు, వ్యాయామ ఉపాధ్యాయులు అజామ్ బాబా, నరసమ్మ కలిసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో బరాకతిగూడెం గ్రామ సర్పంచ్ చల్ల గురవయ్య, ఎంపీవో నరేష్, బరాకతిగూడెం గ్రామ కార్యదర్శి శ్వేత, విద్యార్థులు మరియు గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

# హెల్మెట్, సీట్‌బెల్ట్‌తోనే సురక్షిత ప్రయాణం

## ఎస్ఐ భాస్కర్ రెడ్డి సూచన

భూదాన్ పోచంపల్లి, జనవరి 21 (ప్రజాజ్యోతి): రోడ్డు ప్రమాదాల నివారణకు రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన “అరైవ్ అలైవ్” కార్యక్రమంలో భాగంగా భూదాన్ పోచంపల్లి పోలీసులు, పోలీస్




స్టేషన్ పరిధిలోని బ్లాక్ స్పాట్‌లను గుర్తించి ప్రజలకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఐ కె. భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ, ద్విచక్ర వాహనాలపై ప్రయాణించే ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, కారులో ప్రయాణించే వారు సీట్ బెల్ట్ వినియోగించాలని సూచించారు. అలాగే మద్యం సేవించి వాహనాలు నడపరాదు, మొబైల్ ఫోన్ మాట్లాడుతూ వాహనాలు నడపరాదు, ట్రాఫిక్ నిబంధనలు తప్పనిసరిగా పాటించాలి, రాష్ డ్రైవింగ్ చేయకూడదు అని తెలిపారు. పలుచోట్ల నిర్వహించిన అరైవ్ అలైవ్ అవగాహన కార్యక్రమాల్లో రోడ్డు ప్రమాదాల వల్ల ఒక్క వ్యక్తికే కాకుండా మొత్తం కుటుంబం రోడ్డుపాలయ్యే ప్రమాదం ఉందని వివరించారు. రోడ్లపై ప్రయాణించే ప్రతి ఒక్కరూ తగిన జాగ్రత్తలు పాటించి తమ ప్రాణాలను కాపాడుకోవాలని పోలీసులు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక పోలీసులు పాల్గొన్నారు.





# దేశవ్యాప్తంగా క్రీడా సంస్కృతిని పెంపొందించడమే లక్ష్యం

## బిజెపి పార్టీ జిల్లా అధ్యక్షురాలు చల్ల శ్రీలత రెడ్డి, నియోజకవర్గ ఇన్చార్జి కడియం రామచంద్రయ్య

## వెంపటి లో సంసద్ ఖేల్ మహోత్సవ క్రీడలు ప్రారంభం


తుంగతుర్తి, జనవరి 21,(ప్రజా జ్యోతి): దేశవ్యాప్తంగా క్రీడా సంస్కృతిని పెంపొందించడం లక్ష్యంగా ప్రధానమంత్రి సంసద్ క్రీడా మహోత్సవం నరేంద్ర మోడీ ప్రేరణతో భువనగిరి పార్లమెంటు నియోజకవర్గ పరిధిలో ఓబిసి జాతీయ మోర్చా అధ్యక్షులు , రాజ్యసభ సభ్యులు డాక్టర్ లక్ష్మణ్ నాయకత్వంలో యువతలో క్రీడా స్ఫూర్తిని పెంపొందిస్తూ, ఆరోగ్యకరమైన సమాజ నిర్మాణానికి అడుగులు వేయడానికి క్రీడా మహోత్సవాలను నిర్వహిస్తున్నట్లు తుంగతుర్తి నియోజకవర్గ ఇన్చార్జ్ కడియం రామచంద్రయ్య తెలిపారు. బుధవారం మండల పరిధిలోని వెంపటి గ్రామంలో సంసద్ క్రీడా మహోత్సవంలో భాగంగా కబడ్డీ క్రీడలను తుంగతుర్తి నియోజకవర్గ ఇన్చార్జి కడియం రామచంద్రయ్య అధ్యక్షతన ఏర్పాటుచేసిన కార్యక్రమానికి జిల్లా అధ్యక్షురాలు చల్ల శీలత రెడ్డి ముఖ్య అతిథులుగా వచ్చి క్రీడలను ప్రారంభించి మాట్లాడారు.నేటి యువతలో కనిపిస్తున్న ఉత్సాహం క్రమశిక్షణ రేపటి వికసిత భారత్ కు అసలైన బలమని అన్నారు.కేవలం మైదానంలో పథకాలు గెలవడమే కాకుండా క్రీడల ద్వారా లభించే ఆత్మవిశ్వాసాన్ని జీవితంలోనూ విజయాలు సాధించేందుకు ఉపయోగించుకోవాలని యువతకు పిలుపునిచ్చారు. ఈ క్రీడా సంబరాలు గ్రామీణ స్థాయి క్రీడాకారులను వెలుగులోకి తీసుకురావడంలో కీలకపాత్ర పోషిస్తాయని పేర్కొన్నారు. సంసద్ ఖేల్ మహోత్సవం అనేది కేవలం పోటీల వేదిక మాత్రమే కాదని, ఇది యువతలో టీం వర్క్, నాయకత్వ లక్షణాలను పెంపొందించే గొప్ప ఉద్యమని పేర్కొన్నారు. రానున్న రోజుల్లో ఒలంపిక్స్ కు ఆతిథ్యమిచ్చే



దిశగా భారత్ అడుగులు వేస్తున్న తరుణంలో ఇలాంటి గ్రామీణ స్థాయి క్రీడా వేదికల ద్వారా వెలుగులోకి వచ్చే ప్రతిభావంతులే రేపటి భారత ఒలంపిక్ ఛాంపియన్లు అని వారు ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు, క్రీడల ఆర్గనైజర్ కంచర్ల నరసింహా రెడ్డి,ఉప సర్పంచ్ దాసరి మంజుల రామచంద్రు, బిజెపి గ్రామ శాఖ అధ్యక్షుడు గుండగాని మల్లయ్య, వార్డు సభ్యులు పొన్నం యశోద రాములు,రైతు కిసాన్ జిల్లా అధ్యక్షులు గుండగాని అంజయ్య, అబ్బగాని ఎల్లయ్య, గుండ్ల సత్యనారాయణ, మాజీ సర్పంచులు తునికి సాయిలు, కొండగడుపుల నాగయ్య, బిజెపి పార్టీ యువజన నాయకులు చిర్ర దిలీప్, గుండగాని జంపయ్య, వడ్లకొండ భరత్, కొండగడుపుల ఎల్లయ్య, రామణ బోయిన కొమరయ్య, బిజెపి నాయకులు, కార్యకర్తలు, క్రీడాకారులు క్రీడాభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# మునగాలలో యువత కోసం జిమ్ ఏర్పాటు చేయాలి

మునగాల జనవరి 21 (ప్రజా జ్యోతి): మునగాల గ్రామంలోని యువత గ్రామంలో శాశ్వత వ్యాయామ కేంద్రం (జిమ్) ఏర్పాటు చేయాలని బలంగా కోరుతున్నారు. గ్రామంలో పెరుగుతున్న యువత అవసరాలను దృష్టిలో ఉంచుకొని, శారీరక దారుఢ్యం పెంపొందించుకునేందుకు సరైన వసతులు కల్పించాలనే ఉద్దేశంతో ఈ విజ్ఞప్తి చేస్తున్నట్లు యువకులు తెలిపారు. మునగాల గ్రామ సర్పంచ్ నల్లపాటి ప్రమీల శ్రీనివాస్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొప్పుల జయపాల్ రెడ్డి, ఇతర ప్రజాప్రతినిధులు ఈ అంశంపై ప్రత్యేక చొరవ చూపి, కోదాడ నియోజకవర్గ ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డి సహకారంతో గ్రామంలో యువతకు ఉపయోగపడే విధంగా ఆధునిక వ్యాయామ కేంద్రం (జిమ్)ను ఏర్పాటు చేయాలని యువత విజ్ఞప్తి చేస్తున్నారు. గ్రామంలో జిమ్ ఏర్పాటు చేయడం వలన యువత పోలీస్ కానిస్టేబుల్, రైల్వే కానిస్టేబుల్, కేంద్ర బలగాలు (సీఆర్‌పీఎఫ్, బీఎస్ఎఫ్, సీఐఎస్ఎఫ్, ఐటిబిపి) వంటి ఉద్యోగాలకు శారీరకంగా సిద్ధమయ్యేందుకు ఎంతో ఉపయోగపడుతుందని యువకులు పేర్కొన్నారు. ముఖ్యంగా ప్రస్తుతం పోటీ పరీక్షల్లో శారీరక సామర్థ్య పరీక్షలు కీలకంగా మారిన నేపథ్యంలో, జిమ్ వంటి వ్యాయామ కేంద్రం యువత భవిష్యత్తును తీర్చిదిద్దే కీలక వసతిగా నిలుస్తుందని వారు అభిప్రాయపడ్డారు. అలాగే జిమ్ ఏర్పాటు వల్ల యువత దురలవాట్లకు దూరంగా ఉండి, ఆరోగ్యకరమైన జీవనశైలిని అలవర్చుకునే అవకాశం కలుగుతుందని తెలిపారు. క్రీడలు, వ్యాయామాల ద్వారా క్రమశిక్షణ, ఆత్మవిశ్వాసం, సామాజిక బాధ్యత పెరుగుతాయని యువత పేర్కొంది. కావున రాజకీయాలకు అతీతంగా



గ్రామంలోని ప్రతి ఒక్క నాయకుడు, ప్రజాప్రతినిధి, అధికార యంత్రాంగం కలిసి ముందుకు వచ్చి మునగాల గ్రామంలో వ్యాయామ కేంద్రం (జిమ్)ను ఏర్పాటు చేయాలని యువత విజ్ఞప్తి చేస్తోంది. ఇది గ్రామ యువతకు మాత్రమే కాకుండా రాబోయే తరాలకు కూడా ఉపయోగపడే శాశ్వత ఆస్తిగా నిలుస్తుందని వారు ఆశాభావం వ్యక్తం చేశారు

# గ్రామాల అభివృద్ధి దిశగా నూతన సర్పంచుల సుస్థిర పాలన

## మునగాల మండలంలో 22 గ్రామపంచాయతీల్లో అభివృద్ధికి కొత్త ఊపిరి

మునగాల జనవరి 21 (ప్రజా జ్యోతి): మునగాల మండలంలోని గ్రామాలు అభివృద్ధి దిశగా వేగంగా ముందుకు సాగుతున్నాయి. గ్రామాల సమగ్ర




అభివృద్ధిని లక్ష్యంగా పెట్టుకొని నూతనంగా ఎన్నికైన సర్పంచులు అనునిత్యం ప్రజల మధ్య ఉండి, గ్రామాభివృద్ధి కోసం కృషి చేస్తూ సుస్థిర పాలన అందిస్తున్నారు. గత సుమారు రెండు సంవత్సరాల పాటు సర్పంచుల పాలన లేక ప్రత్యేక అధికారుల పాలన కొనసాగిన నేపథ్యంలో అనేక గ్రామాల్లో మౌలిక సదుపాయాలు, అభివృద్ధి పనులు నిలిచిపోయాయి. ఈ పరిస్థితిని పూర్తిగా మార్చేందుకు నూతన సర్పంచులు బాధ్యతలు చేపట్టిన నాటి నుంచే చురుకైన చర్యలు ప్రారంభించారు. మునగాల మండలంలో మొత్తం 22 గ్రామపంచాయతీలు ఉండగా, ప్రతి గ్రామంలోనూ ప్రత్యేక అధికారుల పాలన కాలంలో పెండింగ్‌లో ఉన్న సమస్యలను పరిష్కరించడంపై నూతన సర్పంచులు దృష్టి సారించారు. తాగునీటి సమస్యలు, డ్రైనేజీ వ్యవస్థలో లోపాలు, అంతర్గత రహదారుల దుస్థితి, పారిశుద్ధ్య లోపాలు, వీధి దీపాల సమస్యలు, విద్యుత్ అంతరాయాలు వంటి ప్రజా సమస్యలను గుర్తించి, సంబంధిత శాఖల అధికారులతో సమన్వయం చేసుకుంటూ వేగంగా పరిష్కార చర్యలు చేపడుతున్నారు.

గ్రామస్థులతో నిత్యం సంప్రదింపులు జరుపుతూ, వారి అవసరాలు, సూచనలను ప్రత్యక్షంగా తెలుసుకొని నిర్ణయాలు తీసుకోవడం నూతన సర్పంచుల పాలనకు ప్రత్యేకతగా నిలుస్తోంది. గ్రామ సభలు, సమావేశాల ద్వారా ప్రజల భాగస్వామ్యంతో అభివృద్ధి ప్రణాళికలు రూపొందిస్తూ పారదర్శక పాలనకు పెద్దపీట వేస్తున్నారు. అదేవిధంగా ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో కూడా నూతన సర్పంచులు ముందుండి పనిచేస్తున్నారు. గ్రామాభివృద్ధి నిధులను సమర్థవంతంగా వినియోగిస్తూ సీసీ రోడ్ల నిర్మాణం, పాఠశాలల అభివృద్ధి, అంగన్‌వాడీ కేంద్రాల మరమ్మతులు, శ్మశాన వాటికల అభివృద్ధి, గ్రామ కార్యాలయాల సౌకర్యాల కల్పన, క్రీడా మైదానాల ఏర్పాటు వంటి పనులు చేపడుతున్నారు. ఈ చర్యలతో గ్రామాల్లో మౌలిక వసతులు మెరుగుపడి ప్రజలకు సౌకర్యవంతమైన జీవనం అందుబాటులోకి వస్తోంది. మొత్తంగా మునగాల మండలంలోని 22 గ్రామపంచాయతీల్లో నూతన సర్పంచుల చురుకైన, బాధ్యతాయుత పాలనతో అభివృద్ధి పనులు మళ్లీ ఊపందుకున్నాయని గ్రామ ప్రజలు పేర్కొంటున్నారు. గ్రామాలు శుభ్రంగా, సురక్షితంగా, మౌలిక సదుపాయాలతో అభివృద్ధి బాటలో ముందుకు సాగుతున్నాయని హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# రోడ్డు భద్రతపై విద్యార్థులకు అవగాహన

## హెల్మెట్ సీట్‌బెల్ట్‌తోనే భద్రత-ట్రాఫిక్ నియమాలే ప్రాణ రక్షణ

## వేగం తగ్గితే ప్రాణం నిలుస్తుంది: విద్యార్థులకు పోలీస్ సందేశం

గుండాల జనవరి 21 (ప్రజా జ్యోతి): రోడ్డు భద్రతా వారోత్సవాల్లో భాగంగా గుండాల మండలంలోని జడ్పీహెచ్ఎస్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా





ఎస్ఐ తేజం రెడ్డి మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నియమాలను తప్పనిసరిగా పాటించాలని సూచించారు.గ్రామాలు పట్టణాలు అనే భేదం లేకుండా ట్రాఫిక్ నియమాలను కచ్చితంగా పాటించేలా విస్తృత ప్రచారం అవసరమని అన్నారు. చిన్నపాటి నిర్లక్ష్యం కూడా ప్రాణాంతక ప్రమాదాలకు దారి తీసే అవకాశం ఉన్నందున ప్రతి ఒక్కరూ రోడ్డు నిబంధనలు పాటించడం తమ బాధ్యతగా భావించాలని సూచించారు వాహనాలు నడిపేటప్పుడు హెల్మెట్ ధరించడం,సీట్‌బెల్ట్ వినియోగం,వేగ నియంత్రణ,జీబ్రా క్రాసింగ్ ప్రాధాన్యత వంటి అంశాలపై విద్యార్థులకు వివరించారు.చిన్న వయసు నుంచే రోడ్డు భద్రతపై అవగాహన కలిగి ఉంటే ప్రమాదాలను నివారించవచ్చని తెలిపారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు గంధం చంద్రకళ, ఉపాధ్యాయులు, విద్యార్థులు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రజాజ్యోతి క్యాలెండర్ ను ఆవిష్కరించిన మోత్కూరు తహసీల్దార్

మోత్కూరు జనవరి 21 (ప్రజాజ్యోతి) యాదాద్రి భువనగిరి జిల్లా మోత్కూరు మండలంలో ప్రజాజ్యోతి జాతీయ తెలుగు దినపత్రిక క్యాలెండర్‌ను ఘనంగా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మోత్కూరు మండల తహసీల్దార్ జ్యోతి,



డిప్యూటీ తహ సీల్దార్, మండల సర్వేయర్‌తో పాటు రెవిన్యూ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు. ఈ సందర్భంగా తహసీల్దార్ జ్యోతి మాట్లాడుతూ, ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధిగా నిలుస్తూ, నిజాయితీతో నిర్భయంగా వార్తా కథనాలను ప్రచురిస్తున్న దమ్మున్న దినపత్రిక ప్రజాజ్యోతి అని ప్రశంసించారు. ప్రజలు ఎదుర్కొనే సమస్యలను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి, ప్రజాజ్యోతి దినపత్రిక ద్వారా పరిష్కారానికి కృషి చేయడం అభినందనీయమని అన్నారు. అలాగే ప్రజలతో, రాజకీయ నాయకులతో, వివిధ ప్రభుత్వ విభాగాల అధికారులతో సత్సంబంధాలు కొనసాగిస్తూ ప్రజల పక్షాన నిలిచే ప్రజాజ్యోతి దినపత్రిక భవిష్యత్తులో మరిన్ని ప్రజాప్రయోజన వార్తా కథనాలను ప్రచురించాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా జర్నలిస్ట్ చింతల నర్సయ్యను అభినందించారు. ఇలాంటి ప్రజాపక్ష పత్రికకు తాను తహసీల్దార్‌గా, అలాగే రెవిన్యూ సంఘం తరఫున ఎల్లప్పుడూ సహకారం అందిస్తామని తెలిపారు.

## పాతరికార్డు పరిశీలించి నిర్ణయం తీసుకుంటాం: అధికారులు స్పష్టం





**ఇందల్వాయి( ప్రజా జ్యోతి న్యూస్) జనవరి.21** మండల కేంద్రంలోని గన్నారం గ్రామానికి చెందిన నాని గంగారం నాయన లక్ష్మి మేము కబ్జాలో ఉన్న 857. సర్వే నంబర్ భూమిని సాగు చేసుకుంటున్నట్టు తెలిపారు. అయితే అదే గ్రామానికి చెందిన నాయిని సాయిలు, నాయని మోహన్ ఆ భూమి తమదేనంటూ ఇటీవల సర్వే కోసం దరఖాస్తు చేసుకున్నారు ఈ విషయంలో నాయన సాయిలు నాయన మోహన్ వద్ద సరైన ఆధారాలు లేవని వారి వద్ద ఉన్న పాత రికార్డు చెల్లవని గ్రామస్తులు పేర్కొంటున్నారు. భూమికి సంబంధించిన పట్టా పాస్బుక్ ఎవరి వద్ద ఉందో వారిదేనని నిబంధనల ప్రకారం స్పష్టంగా ఉందని తెలిపారు. అయినా సరే నాయిమోహన్ నాయుడు సాయిలు 9సార్లు సర్వే నిర్వహించారని గ్రామస్తులు తెలిపారు వారి వద్ద ఎలాంటి ఆధారాలు కనిపించకపోవడంతో. పాత రెవెన్యూ రికార్డులు పరిశీలించి నిర్ణయం తీసుకుంటామని అధికారులు అన్నారు. రికార్డులో ఏ విధంగా ఉంటే ఆ విధంగా న్యాయం చేస్తామని ఎడి అన్నారు. ఈ భూ వివాదం గ్రామంలో చర్చనీయంగా మారగా అధికారులు న్యాయ సమతంగా నిర్ణయం తీసుకోవాలని రైతులు కోరారు

## బీజేపీ ఆధ్వర్యంలో ఎల్ఓసీ చెక్కు పంపిణీ



**ఇందల్వాయి ( ప్రజా జ్యోతి న్యూస్) జనవరి 21** ఇందల్వాయి మండల కేంద్రంలోని మల్లాపూర్ గ్రామానికి చెందిన పెంబడి స్వర్ణకు ఆర్మూర్ ఎమ్మెల్యే శ్రీ పైడి రాకేష్ రెడ్డి గారి సహకారంతో, జిల్లా బీజేపీ అధ్యక్షులు శ్రీ దినేష్ కూలచారి గారి చొరవతో మల్లాపూర్ గ్రామనికి చెందిన పెంబడి సువర్ణకు ఆపరేషన్ కోసం కావాల్సిన 2లక్షల రూపాయల గూజ చెక్కును మల్లాపూర్ బీజేపీ నాయకులు ఈరోజు బాధిత కుటుంబానికి అందజేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ జెల్లెల్ల శ్రీనివాస్, బూత్ అధ్యక్షులు సాంబారు రవి, వార్డు సభ్యులు దశరథం, రాజేశ్వర్, గంగాధర్ గౌడ్, రాజమోహన్, సీనియర్ నాయకులు జలేందర్, పెద్ద లింబాద్రి, అనిల్, నారాయణ, రవి, సత్యప్రసాద్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆర్మూర్ ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి గారికి, జిల్లా అధ్యక్షులు దినేష్ కులచారి గారి లబ్ధిదారులు ధన్యవాదాలు తెలపడం జరిగినది.

## కమ్మర్‌పల్లి పాలక వర్గానికి సన్మానం





**కమ్మర్‌పల్లి జనవరి 21,ప్రజా జ్యోతి.** కమ్మర్‌పల్లి మండల సమైక్య కార్యాలయంలో కమ్మర్ పెల్లి మహిళా గ్రామ సమైక్యల సంఘాల ప్రతినిధులతో నూతనంగా ఎన్నుకోబడిన సర్పంచు, ఉపసర్పంచ్ మరియు వార్డ్ మెంబర్లకు ఘనంగా సన్మానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగం గా సర్పంచ్ కొత్తపల్లి హారిక, ఉప సర్పంచ్ కొత్తపల్లి అశోక్ హార్థిక శుభాకాంక్షలు తెలిపారు.. నూతనం గా 4 గ్రామ సమైక్యల బిల్డింగ్ కన్స్ట్రక్షన్ కోసం స్థల సేకరణలో ఎమ్మార్వో ద్వారా మాట్లాడి స్థల కేటాయింపు జరిగే విధంగా చూస్తామని హామీ ఇవ్వడం జరిగింది. మన గ్రామ అభివృద్ధిలో మీ మహిళా సంఘాల సహకారం ఉండాలని ఈ సందర్భంగా వారు కోరడమైనది. ఈ కార్యక్రమంలో ఏపిఎం గోపి కిరణ్ కుమార్ సీసీ నవీన్ కుమార్, పీరియ నాయక్ అలేఖ్య, గంగా లలిత, వార్డు మెంబర్లు అన్ని గ్రామ సంఘాల పదాధికారులు, వివోఏలు పాల్గొన్నారు

### శ్రీ పవన్ స్కూల్లో
## రోడ్డు భద్రత అవగాహన కార్యక్రమం



**మెండోరా: జనవరి/21 (ప్రజా జ్యోతి)** మెండోరా మండలంలో గల బుస్సాపూర్ గ్రామంలోని శ్రీ పవన్ స్కూల్ లో ఎన్.హెచ్ నిర్మల్ బాట్ బృందం ఆధ్వర్యంలో రోడ్డు భద్రతపై అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఇందులో భాగంగా రోడ్డు భద్రతపై పిల్లలకు వ్యాసరచన, చిత్రలేఖన, ఉపన్యాస పోటీలను నిర్వహించి బహుమతులను ప్రధానం చేశారు ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ దయానంద్, అకాడమిక్ ఇంచార్జ్ సతీష్ గౌడ్, ఫైర్ సేఫ్టీ ఆఫీసర్ బడుగు స్వామి, సైట్ ఇంజనీర్ కోటేశ్వరరావు, పెట్రోలింగ్ టీం ప్రేమ్ కుమార్, సదానంద్ పాఠశాల అధ్యాపక బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు ప్రతిభ పరీక్ష



**కమ్మర్‌పల్లి జనవరి 21,ప్రజా జ్యోతి.** సోషల్ ఫోరం నిజామాబాద్ ఆధ్వర్యంలో బుధవారం రోజున సాంఘిక శాస్త్ర ప్రతిభ పరీక్ష ఎమ్మార్సీ కమ్మర్పల్లి నందు మండలంలోని అన్ని జడ్పీహెచస్ పాఠశాలల నుండి ముగ్గురు చొప్పున పరీక్షకు హాజరైనారు, ఇందులో ఇంగ్లీష్ మీడియం మొదటి స్థానంలో సట్ట ప్రణవి చౌటుపల్లి , ద్వితీయ స్థానం శాలిని, తెలుగు మీడియం లో రుచిత మొదటి స్థానం ఉప్పులూరు, తృతీయ స్థానంలో జి రాజేశ్వరి కోనసముందర్ విజయం సాధించార. ఇట్టి కార్యక్రమంలో ముఖ్య అతిథి ఆంధ్రయ్య ఏం ఈ ఓ , కాంప్లెక్స్ హెడ్మాస్టర్ సాయన్న, పి జి హెచ్ ఎం రాజన్న మరియు సోషల్ పురం మండల అధ్యక్షుడు రమేష్ కన్వీనర్ అంబటి నరసయ్య పాల్గొన్నారు. నేటి సమాజంలో సాంఘిక శాస్త్రం యొక్క ప్రాధాన్యతను గుర్తించి సమాజ అభివృద్ధి కోసం పాటుపడాలని పేర్కొన్నారు.

## రైతు రిజిస్ట్రేషన్ తప్పనిసరి



**బీబీపేట్ మండల్ ప్రజా జ్యోతి జనవరి 21** బీబీపేట మండలంలోనీ యాడారం గ్రామంలో ఫార్మర్ రిజిస్ట్రేషన్ ప్రతి రైతు తప్పనిసరిగా చేసుకోవాలని ఏ ఈ ఓ సంతోష్ సూచించడం జరిగింది. కేంద్ర ప్రభుత్వ పథకాలు సకాలంలో రావాలంటే భూమి కలిగిన ప్రతి రైతు ఫార్మర్ రిజిస్ట్రేషన్ తప్పనిసరిగా చేసుకోవాలని ప్రతి రైతు గుర్తింపు కార్డు పొందాలని తెలపడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో సర్పంచ్ గొబ్బూరి సుధారాణి బాపురెడ్డి, మాజీ సర్పంచ్ చేన్నమనేని వెంకట్రావు, మండల వెంకటి , మరియు గ్రామ రైతులు పాల్గొనడం జరిగింది

# మున్సిపల్ ఎన్నికలకు అన్ని ఏర్పాట్లతో సిద్ధంగా ఉన్నాం

### – జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్





**కామారెడ్డి ప్రతినిధి జనవరి 21. (ప్రజాజ్యోతి)** రాబోయే మున్సిపల్ ఎన్నికలకు అన్ని ఏర్పాట్లతో సిద్ధంగా ఉన్నామని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అన్నారు. బుధవారం మున్సిపల్ ఎన్నికల కు సంబంధించి రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణి కుముదిని నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా ఎన్నికల అధికారి – కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ మాట్లాడుతూ జిల్లాలోని నాలుగు మున్సిపల్ లో కామారెడ్డి మున్సిపల్ పరిధిలో వార్డులు 49, బిచ్కుంద మున్సిపల్ పరిధిలో 12 వార్డులు, బాన్సువాడ మున్సిపల్ పరిధిలో 19 వార్డులు, ఎల్లారెడ్డి మున్సిపల్ పరిధిలో 12 వార్డులలో ఎన్నికల సంఘం నిబంధనల ప్రకారం ఎన్నికలు నిర్వహించేందుకు పూర్తి ఏర్పాట్లతో సిద్ధంగా ఉన్నామని తెలిపారు. పోలింగ్ కేంద్రాలు కామారెడ్డి 152, ఎల్లారెడ్డి 24, బాన్సువాడ 39, బిచ్కుంద 24 కేంద్రాలలో అన్ని ఏర్పాట్లు చేయడంతో పాటు నామినేషన్ కేంద్రాలలో సీసీ కెమెరా లను ఏర్పాటు చేయడం జరుగుతోందని తెలిపారు. ఎన్నికల నిర్వహణలో భాగంగా వెబ్ కాస్టింగ్, నోడల్ అధికారులు, జోనల్ అధికారులు, రిటర్నింగ్, సహాయ రిటర్నింగ్ అధికారులు, పి ఓ లు, ఓ పి ఓల నియామకం, శిక్షణ, ఎన్నికల సామాగ్రి పంపిణీ, స్వీకరణ కేంద్రాలు, స్ట్రాంగ్ రూమ్, కౌంటింగ్ కేంద్రాల ఏర్పాట్లు చేయడం జరుగుతుందని అలాగే బి.ఎన్.ఎస్ 163 సెక్షన్ అమలు చేయడం జరుగుతుందని తెలిపారు. మున్సిపల్ ఎన్నికల నిర్వహణకు అన్ని ఏర్పాట్లతో సిద్ధంగా ఉన్నామని, అధికారుల సమన్వయంతో ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు నిర్వహిస్తామని తెలిపారు. ఈ సందర్భంగా మున్సిపల్ ఎన్నికల నిర్వహణకు పూర్తి ఏర్పాట్లతో సిద్ధంగా ఉండాలని రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణి కుముదిని అన్నారు. బుధవారం హైదరాబాద్ నుండి కామారెడ్డి , ఖమ్మం, నిజామాబాద్, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల ఎన్నికల అధికారులు/కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు, మున్సిపల్ కమిషనర్లతో మున్సిపల్ ఎన్నికల నిర్వహణ ఏర్పాట్ల పై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఎన్నికల కమిషనర్ మాట్లాడుతూ మున్సిపల్ ఎన్నికల నిర్వహణకు అవసరమైన ఏర్పాట్లతో సిద్ధంగా ఉండాలని తెలిపారు. ఎన్నికలలో వినియోగించే బ్యాలెట్ బాక్సులు, సామాగ్రి, బ్యాలెట్ ప్రింటింగ్ కు అవసరమైన ఏర్పాట్లు, నామినేషన్ స్వీకరణ కేంద్రంలో ఏర్పాట్లు చేయాలని తెలిపారు. రిటర్నింగ్, సహాయ రిటర్నింగ్ అధికారులు, నోడల్ అధికారులు, జోనల్ అధికారులు, ఫ్లయింగ్, స్టాటిస్టిక్ సర్వేయలెన్స్ బృందాలు, పి ఓ, ఓ పి ఓ లకు శిక్షణ, సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలలో వెబ్ కాస్టింగ్, సామాగ్రి పంపిణీ, స్వీకరణ కేంద్రాలు, కౌంటింగ్ కేంద్రం, స్ట్రాంగ్ రూమ్ లలో అవసరమైన ఏర్పాట్లు చేయాలని తెలిపారు. ఎన్నికల ప్రక్రియ ప్రశాంత వాతావరణంలో సజావుగా సాగేందుకు అవసరమైన పూర్తి ఏర్పాట్లతో సిద్ధంగా ఉండాలని తెలిపారు. వీడియో కాన్ఫరెన్స్ లో అదనపు కలెక్టర్లు విక్టర్, మధుమొహన్, ఆర్డీవోలు, మున్సిపల్ కమిషనర్లు, సంబంధిత నోడల్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

### తెలంగాణ విశ్వవిద్యాలయ డైరెక్టర్
## (పీఆర్ఓ)గా డాక్టర్ రమణాచారి నియామకం





**నిజామాబాద్ రూరల్: జనవరి, 21 (ప్రజా జ్యోతి)** తెలంగాణ విశ్వవిద్యాలయ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ టి. యాదగిరి రావు ఆదేశాల మేరకు డాక్టర్ కే.వి. రమణాచారిని డైరెక్టర్ (పబ్లిక్ రిలేషన్స్ ఆఫీసర్--పీఆర్ఓ)గా నియమిస్తూ విశ్వవిద్యాలయ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ ఎం. యాదగిరి ఉత్తర్వులు జారీ చేశారు. డాక్టర్ రమణాచారి గతంలో విశ్వవిద్యాలయంలో బీసీ సెల్ డైరెక్టర్గా, అడిషనల్ కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ (యూజీ)గా సేవలందించారు. ప్రస్తుతం కాంపిటేటివ్ సెల్ డైరెక్టర్గా కూడా బాధ్యతలు నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా తనపై నమ్మకం ఉంచి ఈ బాధ్యతను అప్పగించిన వైస్ ఛాన్సలర్, రిజిస్ట్రార్‌లకు డాక్టర్ రమణాచారి కృతజ్ఞతలు తెలిపారు. తనను అభినందించిన అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బందికి ధన్యవాదాలు తెలియజేశారు.

### ఇస్రోజీవాడి సర్పంచ్ ఉప
## సర్పంచ్‌ను సన్మానించిన అంగన్వాడీ సిబ్బంది



**కామారెడ్డి రూరల్ జనవరి 21 ప్రజజ్యోతి** ఇస్రోజీవాడి గ్రామంలో గ్రామాభివృద్ధికి నిరంతరం కృషి చేస్తున్న గ్రామ సర్పంచ్ చిందం మల్లేష్, ఉపసర్పంచ్ సిద్ధం స్వామిలను అంగన్వాడీ సిబ్బంది ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా అంగన్వాడీ కార్యకర్తలు కృపారాణి, భాగ్యలక్ష్మి, భార్గవి ఆధ్వర్యంలో శాలువాలు, పుష్పగుచ్ఛాలతో సర్పంచ్--ఉపసర్పంచ్‌లకు ఘన సత్కారం నిర్వహించారు. గ్రామంలో అంగన్వాడీ కేంద్రాల అభివృద్ధి, మౌలిక వసతుల కల్పన, మహిళలు--శిశువుల సంక్షేమానికి గ్రామ పాలకవర్గం అందిస్తున్న సహకారానికి కృతజ్ఞతగా ఈ సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించినట్లు అంగన్వాడీ సిబ్బంది తెలిపారు. ముఖ్యంగా చిన్నారుల పోషణ, ఆరోగ్యం, విద్యా సంబంధిత కార్యక్రమాలకు సర్పంచ్, ఉపసర్పంచ్‌ల మద్దతు ప్రశంసనీయమని పేర్కొన్నారు. సందర్భంగా సర్పంచ్ చిందం మల్లేష్ మాట్లాడుతూ, గ్రామ అభివృద్ధిలో అంగన్వాడీ సిబ్బంది పాత్ర ఎంతో కీలకమని, భవిష్యత్తులో కూడా వారి సమస్యల పరిష్కారానికి గ్రామ పంచాయతీ పూర్తి సహకారం అందిస్తుందని హామీ ఇచ్చారు. ఉపసర్పంచ్ సిద్ధం స్వామి మాట్లాడుతూ, మహిళలు పిల్లల సంక్షేమానికి సంబంధించిన కార్యక్రమాలను మరింత బలోపేతం చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆశ వర్కర్ లు కొత్త కల్పన సిద్ధం సావిత్రి గ్రామ పెద్దలు, మహిళలు, స్థానికులు తదితరులు పాల్గొని అభినందనలు తెలిపారు.

## రహదారి భద్రత పై అవగాహన సదస్సులు



**కామారెడ్డి ప్రతినిధి జనవరి 21. (ప్రజాజ్యోతి)** జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాలు--



2026ను పురస్కరించుకొని జిల్లా రవాణా శాఖ ఆధ్వర్యంలో కామారెడ్డి జిల్లా పరిధిలోని చిన్న మల్లరెడ్డి, తాడ్వాయి మరియు డొంగ్లీ ప్రాంతాల్లో ఉన్న పలు పాఠశాలల్లో రహదారి భద్రతపై అవగాహన సదస్సులు నిర్వహించారు. ఈ కార్యక్రమాలు జెడ్ పి హెచ్ ఎస్ బాలికల పాఠశాల (చిన్న మల్లరెడ్డి), తాడ్వాయి కేజీబీవీ, సోషల్ వెల్ఫేర్ పాఠశాలలు మరియు డొంగ్లీ జెడ్ పి హెచ్ ఎస్ పాఠశాలలో నిర్వహించబడ్డాయి. ఈ సందర్భంగా సహాయక మోటార్ వాహనాల తనిఖీ అధికారులు శంకర్, స్నిగ్ధ, రఫీ, శ్రవణ్, ఉదయ్ మరియు మధుకర్ మాట్లాడుతూ ప్రతి విద్యార్థి రహదారి భద్రతకు ప్రచారకర్తగా మారాలని సూచించారు. రోడ్డు ప్రమాదాల్లో గాయపడిన వారి ప్రాణాలను కాపాడడంలో 'గోల్డెన్ అవర్' అత్యంత కీలకమైనదని వివరించారు. అలాగే ప్రతి విద్యార్థి ప్రథమ చికిత్సపై ప్రాథమిక అవగాహన కలిగి ఉండటం ఎంతో అవసరమని తెలిపారు. రోడ్డు ప్రమాద బాధితులకు సహాయం చేసే గుడ్ సమారిటన్ లకు ప్రభుత్వం అందిస్తున్న చట్టపరమైన రక్షణలు మరియు ప్రోత్సాహకాలను విద్యార్థులకు వివరించారు. రహదారి భద్రతా నియమాలను ప్రతి ఒక్కరూ కచ్చితంగా పాటించాలని, ఈ అవగాహనను తమ తల్లిదండ్రులు మరియు కుటుంబ సభ్యులకు కూడా చేరవేయాలని సూచించారు. అనంతరం విద్యార్థులతో రహదారి భద్రతపై ప్రతిజ్ఞ చేయించారు. చిన్న వయసులోనే రహదారి భద్రతపై అవగాహన కల్పించడం ద్వారా రోడ్డు ప్రమాదాలను గణనీయంగా తగ్గించవచ్చని అధికారులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమాల్లో సహాయక మోటార్ వాహనాల తనిఖీ అధికారులు, ఉపాధ్యాయులు, సిబ్బంది మరియు విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

### ఇస్రోజీవాడిలో రైతుల కోసం
## పార్మర్ రిజిస్ట్రేషన్ కార్యక్రమం

– రైతులు తప్పనిసరిగా నమోదు చేసుకోవాలి

– సర్పంచ్ చిందం మల్లేష్ ఏఈఓ దేవేంద్ర



**కామారెడ్డి రూరల్, జనవరి 21 (ప్రజా జ్యోతి):** కామారెడ్డి మండలంలోని ఇస్రోజీవాడి గ్రామంలో రైతుల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని పార్మర్ రిజిస్ట్రేషన్ కార్యక్రమాన్ని శనివారం విస్తృతంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ చిందం మల్లేష్ పాల్గొని రైతులతో మాట్లాడారు. ఈ సందర్భంగా సర్పంచ్ చిందం మల్లేష్ మాట్లాడుతూ, రైతులు ప్రభుత్వ పథకాల లబ్ధి పొందాలంటే పార్మర్ రిజిస్ట్రేషన్ అత్యంత అవసరమని స్పష్టం చేశారు. పంట బీమా, రైతు బంధు, రైతు భరోసా, విత్తనాలు, ఎరువుల సబ్సిడీ వంటి పథకాలు పొందాలంటే ప్రతి రైతు తన వివరాలను నమోదు చేసుకోవాలని సూచించారు. గ్రామంలో ఒక్క రైతు కూడా రిజిస్ట్రేషన్ లేకుండా మిగిలిపోకూడదని, అధికారులు మరియు గ్రామ పాలకవర్గం సమన్వయంతో ప్రతి రైతుకు సహాయం అందిస్తామని హామీ ఇచ్చారు. రైతుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లేందుకు ఈ రిజిస్ట్రేషన్ ప్రక్రియ ఎంతో దోహదపడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామానికి చెందిన రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొని తమ భూముల వివరాలు, ఆధార్ సమాచారం తదితర వివరాలను నమోదు చేసుకున్నారు. కార్యక్రమం పట్ల రైతులు సంతృప్తి వ్యక్తం చేస్తూ, గ్రామస్థాయిలో ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమని పేర్కొన్నారు. గ్రామంలో రైతుల అభివృద్ధే లక్ష్యంగా ఇలాంటి కార్యక్రమాలు భవిష్యత్తులో కూడా కొనసాగిస్తామని సర్పంచ్ చిందం మల్లేష్ పేర్కొన్నారు

### పాతంగల్, బీర్కూర్108 అంబులెన్సు
## అకస్మిక తనిఖీ చేసిన ప్రోగ్రాం మేనేజర్ జనార్ధన్

**బాన్సువాడ ఆర్‌సి జనవరి 21( ప్రజా జ్యోతి)** పొతంగల్, బీర్కూర్ అంబులెన్సులను ఆకస్మికంగా తనిఖీ చేసి అందులో నిలువచేసే మందులను మరియు పరికరాలను రికార్డులను క్షుణంగా పరిశీలించారు. అంతేకాకుండా రోజు జరుగుతున్న కేసులను ట్రీట్మెంట్ ఏ విధంగా జరుగుతుంది అని ఈఎంటి కే నారాయణ ను పైలట్ ఎండి కలీంను అడిగి తెలుసుకున్నారు. పోతంగల్ మండలం చుట్టుపక్కల గ్రామాల నుంచి వస్తున్న కేసులను వారికి ఇచ్చిన ట్రీట్మెంట్ ఏ విధంగా జరుగుతుందని అడిగి తెలుసుకున్నారు. అంబులెన్స్ లో ఉన్న రికార్డులను క్షుణంగా





పరిశీలించి ఎప్పటికప్పుడు నిల్వ ఉన్న మందులను పరిశీలించి కాలం చెల్లిన మందులను పరిశీలించారు. చుట్టుపక్కల గ్రామాల నుంచి వస్తున్న కేసులను కేసులను త్వరగా తీసుకొని ఇన్ టైం లో ట్రీట్మెంట్ అందే విధంగా అంతేకాకుండా హాస్పిటల్ కి త్వరగా తరలించే విధంగా చూడాలని పైలెట్ కి ఇఎంటికి సూచనలు ఇవ్వడం జరిగింది. అంబులెన్స్ లో నిల్వ ఉన్న పరికరాలను పనితీరును పరిశీలించడం జరిగింది. అనంతరం 108 సిబ్బందిని అభినందించారు.

# యువత క్రీడలల్లో రాణించాలి

– మ్యాచ్ ప్రైజ్ మనీ 30 వేలు అందించిన సర్పంచ్ నాయిని వెంకగౌడ్









**కొల్చారం (ప్రజాజ్యోతి) జనవరి 21 :** యువత చెడు వ్యసనాల బారిన పడకుండా క్రీడలల్లో రాణించాలని సర్పంచ్ నాయిని వెంకట్ గౌడ్ ( గజినీ) అన్నారు. బుధవారం అప్పాజీపల్లి యువకులు తొలిసారి ప్రారంభించిన ప్రేమియర్ లీగ్ సీజన్ 1 లో విజేతలైన సన్ రైస్ టీమ్ కు మ్యాచ్ ప్రైజ్ మనీ 30,000 సర్పంచ్ నాయిని వెంకగౌడ్ ( గజినీ) అందజేశారు. ఉపసర్పంచ్ చెలం నర్సింలు 6 వేలు, కొంగోటి వీరేశం 6 వేలు,వార్డ్ సభ్యులు సదాల నర్సింలు మన అఫ్ ది మ్యాచ్ ప్రైజెస్, వార్డ్ మెంబెర్ మానేపల్లి సావిత్రి 5 వేలు అందించారు. ఈ సందర్భంగా సర్పంచ్ వెంకట్ గౌడ్ మాట్లాడుతూ గ్రామంలోని యువకులు తమ ప్రతిభను చాటి మండల జిల్లా స్థాయిలో క్రీడలల్లో పాల్గొని గ్రామానికి మంచి పేరు ప్రతిష్ట లు తీసుకురావాలన్నారు. యువకులకు తన సహాయ సహకారాలు ఎల్లపుడు ఉంటాయని సర్పంచ్ స్పష్టం చేశారు. ప్రభుత్వం క్రీడలకు సంబందించిన స్థలాన్ని గుర్తించిన చదును చేయడతో పాటు అవసరమైన క్రీడా సామాగ్రిని సమాకుర్చుతానని సర్పంచ్ హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమాన్ని అనునిత్యం దగ్గరుండి విజయవంతం చేసిన చింతల సురేందర్, ఏగొండ, సదాలరవి,దాది కృష్ణ. సదాల శీను లను అభినందించారు.

# ప్రజల హక్కుల కోసం పోరాడే మాజీ మంత్రి

– ఎమ్మెల్యే హరీష్ రావును సిట్ విచారణ పేరుతో ఇబ్బంది పెడితే సహించం
– ప్రజల మద్దతుతో పోరాడుతాం
– జియంఆర్ ఫౌండేషన్ ఛైర్మన్ బిఆర్ఎస్ పార్టీ నాయకులు గుజ్జుపు మచ్చేందర్







**నారాయణఖేడ్ జనవరి 22 (ప్రజా జ్యోతి)** ప్రజల హక్కుల కోసం పోరాడే మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీష్ రావు ను సిట్ విచారణ పేరుతో ఇబ్బంది పెడితే సహించం అని ప్రజల మద్దతుతో పోరాడుతాం అని జి యం ఆర్ ఫౌండేషన్ ఛైర్మన్ బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు గుజ్జుపు మచ్చేందర్ తెలిపారు. గురువారం సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ పట్టణం లోని బి ఆర్ ఎస్ పార్టీ కార్యాలయంలో మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా గుజ్జుపు మచ్చేందర్ మాట్లాడుతూ.... విచారణ పేరుతో జననేత హరీష్ రావు కు ఇబ్బంది పెడితే ప్రజలతో మమేకమై ప్రభుత్వం తో పోరాటానికి సిద్ధమైతమున్నారు. ఆయన నిప్పు లాంటి వారని ఆయన పారదర్శక పాలన అందించారని ప్రజలకు ఏ ఇబ్బంది కలిగించే ఏ సమస్యనైనా ముందుండి తిరుస్తారని చిన్నపాటి నాయకుడికి పై ఎలాంటి ముందస్తు నోటీసులు ఇవ్వకుండా ఇలా విచారణ పేరుతో ప్రతిపక్ష నాయకులను వేధించటం సబబు కాదన్నారు.మీరు ఎన్ని జిత్తుల నాటకాలు వేసిన క్లీన్ చిట్ గా వచ్చే నాయకుడు మా హరీష్ అన్న అన్నారు. మీరు ఎన్ని కుట్రలు పన్నినా, ఎన్ని కేసులు పెట్టినా..నీ అవినీతి,దోపిడీపై బీఆర్ఎస్ గొంతులు సింహంలా గర్జిస్తూనే ఉంటారన్నారు.రాష్ట్ర ప్రజల పక్షాన అడుగుతు... ప్రశ్నిస్తూనే ఉంటాం అన్నారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర మాజీ ఆత్మ కమిటీ డైరెక్టర్ అనుముల మారుతి, నారాయణఖేడ్ మండల రైతు సమన్వయ సమితి మాజీ అధ్యక్షులు సత్యపాల్ రెడ్డి, కంగ్టి మండల బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు గంగారం ముదిరాజ్,మాజీ ఎంపీటీసీ అమర్ నాయక్, ముత్యాల సాయిలు, మాజీ సర్పంచ్లు దామరగిద్ద శంకర్, నాగూర్ కె మాజీ సర్పంచ్ ఈరప్ప, బి ఆర్ ఎస్ నాయకులు ఉసిరికేపల్లి వెంకట రావు,మహిపాల్ రెడ్డి,భోరంచ సంగారెడ్డి, శ్రీకాంత్, ఇస్మాయిల్, నరేష్, తుకారాం, పవన్, సందీప్, కార్తీక్, రాజు, హన్మండ్లు, శివాజీ, తదితర నాయకులు, యువత పాల్గొన్నారు.

మునిసిపల్ ఎన్నికల సమీక్షా

## సమావేశాన్ని నిర్వహించిన ఎంపీ సురేష్ కుమార్ షెట్కార్

– మాజీ మంత్రివర్యులు జహీరాబాద్ ఇంచార్జ్ చంద్రశేఖర్
– సెట్విన్ ఛైర్మన్ గిరిధర్ రెడ్డి





**జహీరాబాద్, జనవరి 21( ప్రజా జ్యోతి న్యూస్ )** పట్టణంలోని ఎంపీ క్యాంపు కార్యాలయంలో జహీరాబాద్ మున్సిపాలిటీ మరియు నూతనంగా ఏర్పాటు చేసిన కోహిర్ మునిసిపాల్టీల ఎన్నికల సమీక్షా సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది.ఈ సమావేశంలో మాజీ మంత్రివర్యులు డాఎచంద్రశేఖర్ ప్రసంగిస్తూ రానున్న మునిసిపల్ ఎన్నికల్లో అందరూ నాయకులు కార్యకర్తలు సమీక్షిగా పని చేసి కాంగ్రెస్ జెండా ఎగరవేయలని కొరకు, అలాగే ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థుల పార్టీ పరంగా సమన్వయం పాటించి అధి ష్టానం మొగ్గు చూపినా వారికే ఈ ఎన్నికల్లో పని చేసి ప్రతిఒక్కరికి మన కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమా పథకాలను వివరించి జరుగుతున్న అభివృద్ధి ని చూపిస్తూ అభ్యర్థుల గెలుపు దిశగా కృషి చేసి జహీరాబాద్ లో, కోహిర్ లో కాంగ్రెస్ జెండా ఎగరేవేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ ఇండస్ట్రియల్ చైర్మెన్ తన్వీర్, కాంగ్రెస్ నాయకులు ఉజ్వల్ రెడ్డి ఆత్మ కమిటీ చైర్మన్ రామ లింగారెడ్డి, పట్టణ అధ్యక్షులు కండేం. నర్సింలు, మండల అధ్యక్షులు హన్మంత్ రావ్ పాటిల్, మాక్సూద్ అహ్మద్, నరసింహా రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఆర్షద్ అలీ, మహిళ కాంగ్రెస్ అధ్యక్షురాలు అస్మా తబ్బాసుం, కాంగ్రెస్ నాయకులు మంకల్ శుభాష్, హుగ్గెల్లి రాములు, కోహిర్ పట్టణ అధ్యక్షులు శంషీర్, మాజీ ఎంపీపీ షౌకత్ అలీ తదితరులు పాల్గొన్నారు.

# హెల్మెట్ సీటుబెల్ట్‌తోనే ప్రాణాల రక్షణ

– వెల్దుర్తిలో రోడ్డు భద్రతపై విస్తృత అవగాహన కార్యక్రమం: ఎస్సై రాజు





**వెల్దుర్తి (ప్రజాజ్యోతి జనవరి 21** వెల్దుర్తి పట్టణంలో బుధవారం స్థానిక ఎల్లమ్మ గుడి సమీపంలో ఎస్సై రాజు ఆధ్వర్యంలో రోడ్డు భద్రత అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇందులో భాగంగా ఎస్సై మాట్లాడుతూ పెరుగుతున్న రోడ్డు ప్రమాదాలను తగ్గించడమే లక్ష్యంగా ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నామని అన్నారు.ఈ సందర్భంగా ట్రాఫిక్ నిబంధనలు పాటించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని స్పష్టం చేశారు. ముఖ్యంగా ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, నాలుగు చక్రాల వాహనదారులు సీటుబెల్ట్ వినియోగాన్ని అలవాటు చేసుకోవాలని సూచించారు. మద్యం సేవించి వాహనం నడపడం వల్ల కుటుంబాలు రోడ్డు ప్రమాదాల్లో తమ ఆప్తులను కోల్పోతున్నారని, అలాంటి ఘటనలు పునరావృతం కాకుండా ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రతా పై అవగాహన కలిగి ఉండాలని హెచ్చరించారు.అలాగే, వేగ పరిమితులను అతిక్రమించడం, మొబైల్ ఫోన్ ఉపయోగిస్తూ వాహనం నడపడం వంటి అలవాట్లు ప్రమాదాలకు ప్రధాన కారణాలని తెలిపారు. చిన్నపాటి నిర్లక్ష్యం కూడా ప్రాణాంతక ప్రమాదంగా మారే అవకాశం ఉందని, అందుకే రోడ్డు భద్రతపై అవగాహన కలిగి ఉండటం అత్యంత అవసరమని అన్నారు. రోడ్డు భద్రత పాటిస్తేనే కుటుంబాలకు భద్రత,రోడ్డు భద్రత ప్రతి ఒక్కరి బాధ్యత, నిబంధనలు పాటిస్తేనే ప్రాణాలకు రక్షణ కలుగుతుందని ఈ సందర్భంగా ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్సై రాజు తో పాటు పోలీస్ సిబ్బంది స్థానిక ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ప్రజల ఆరోగ్యమే లక్ష్యంగా






**చిన్నకోడూరు, జనవరి21,(ప్రజా జ్యోతి):-** ప్రజల సంపూర్ణ ఆరోగ్యమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నామని మెట్ పల్లి సర్పంచ్ తిరుపతి రెడ్డి తెలిపారు.శుద్ధమైన త్రాగునీటిని అందించేందుకు బాలవికాస వాటర్ ప్లాంటును ప్రారంభించారు. తాగునీరు ఆరోగ్యానికి అత్యంత కీలకమని, గ్రామంలోని ప్రతి కుటుంబానికి నాణ్యమైన నీరు అందేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు.ఈకార్యక్రమంలో గ్రామస్తులు తదితరులున్నారు.

# శాస్త్రీయంగా జంతుగణన

– జిల్లా అదనపు కలెక్టర్ నగేష్







**మెదక్ (ప్రజాజ్యోతి ) జనవరి 21 :** నాలుగు ఏళ్లకు ఒకసారి జరిగే ఆల్ ఇండియా టైగర్ ఎస్టిమేషన్ (ఏఐటీఈ )మెదక్ జిల్లా వ్యాప్తంగా అటవీ ప్రాంతాల్లో ముమ్మరంగా కొనసాగుతుంది. ఈ సందర్భంగా మెదక్ అదనపు కలెక్టర్ నగేష్, జిల్లా అటవీశాఖ అధికారి జోజీ తో కలిసి ఉదయం పోచారం అభయాఅరణ్యం కింద ఉన్న బూరుగుపల్లి అటవీ ప్రాంతంలో శాస్త్రీయ పద్ధతిలో జరుగుతున్న జంతు గణన ను పరిశీలించారు.మూడు రోజులపాటు మాంసాహార జంతువుల గణన తదనంతరం మరో మూడు రోజులపాటు శాకాహార జంతువుల గణన ఉంటుందని అదనపు కలెక్టర్ మేంచు నగేష్ తెలిపారు. జిల్లా అటవీశాఖ అధికారి జో జీ మాట్లాడుతూ..మెదక్ జిల్లాలో ఆరు రేంజ్ లు, 98 బిట్ ల లో మాంసాహార జంతు గణన కొనసాగుతుందన్నారు.. చిరుత పులులు ఎలుగుబంటి, నిల్ గాయి, కొండ గొర్రె తదితర జంతువుల పాదముద్రలను విసర్జితలు,జంతువుల వెంట్రుకలు,గోళ్ళు, తదితరాలను ఏం స్ట్రిప్ట్ యాప్ లో నమోదు చేస్తున్నారాని తెలిపారు. ఈ కార్యక్రమంలో డి పి ఆర్ ఓ రామచంద్ర రాజు, మెదక్ తహసిల్దార్ లక్ష్మణ్ బాబు, ఆర్ ఐ లక్ష్మణ్, డి టి చరణ్, ఎఫ్ ఆర్ ఓ మనోజ్ కుమార్ , డి ఆర్ ఓ వేణు ,ఫారెస్ట్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## రసులాబాద్‌లో ఉపాధి హామీ కరువు పనుల ప్రారంభం



**కొమురవెల్లి జనవరి 21 (ప్రజాజ్యోతి):-** మండలంలోని రసులాబాద్ గ్రామంలో గ్రామ సర్పంచ్ పచ్చిమడ్ల అనూష స్వామి గౌడ్ ఆధ్వర్యంలో ఉపాధి హామీ పథకంలో భాగంగా కరువు పనులను బుధవారం నాడు అధికారికంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ అనూష స్వామి గౌడ్ మాట్లాడుతూ గ్రామంలో ఉపాధి జాబ్ కార్డు కలిగిన ప్రతి ఒక్కరూ ఉపాధి పనులకు హాజరై పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. గ్రామంలో ఉపాధి హామీ పనుల ద్వారా గ్రామాభివృద్ధితో పాటు నిరుద్యోగ సమస్యకు పరిష్కారం లభిస్తుందని ఆమె పేర్కొన్నారు. ప్రభుత్వం కల్పిస్తున్న అవకాశాలను గ్రామస్తులు పూర్తిగా వినియోగించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉప సర్పంచ్ ఎర్రోళ్ల సుదర్శన్, మాజీ సర్పంచ్ పచ్చిమడ్ల స్వామి, వార్డు మెంబర్ చింతల పరుశు రాములు బహదూర్, కారోబార్ రాజు, జనగాం శ్రీకాంత్, కాజాబీ మహిళలు, ఉపాధి కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

# ఫార్మా కాలేజీ అసిస్టెంట్ ప్రొఫెసర్ నాగరాణికి డాక్టరేట్

**సిద్దిపేట,జనవరి 21, (ప్రజాజ్యోతి):** శ్రీకృపా ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఫార్మాస్యూటికల్ సైన్సెస్‌లో అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా సేవలందిస్తున్న సిద్దిపేటకు చెందిన బి. నాగరాణి గీతం యూనివర్సిటీ నుంచి డాక్టరేట్ పట్టా పొందారు. గీతం విశ్వవిద్యాలయానికి చెందిన ప్రముఖ శాస్త్రవేత్త డా. జి.వి. రాధా మార్గదర్శకత్వంలో ఆమె పరిశోధనను విజయవంతంగా పూర్తి చేశారు. నిరంతర శ్రమ, అంకితభావంతో సాగిన పరిశోధనకు డాక్టరేట్ లభించడం అభినందనీయం అని కళాశాల వర్గాలు పేర్కొన్నాయి. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డా. ఎస్.వై. మంజునాథ్, యాజమాన్యం, అధ్యాపక బృందం, విద్యార్థులు డా. నాగరాణిని హృదయపూర్వకంగా అభినందించారు. భవిష్యత్తులోనూ మరిన్ని పరిశోధనలు చేసి ఫార్మాస్యూటికల్ విద్యా రంగానికి విశేష సేవలు అందించాలని ఆకాంక్షించారు.



# లిటిల్ ఫ్లవర్ హైస్కూల్లో స్పోర్ట్స్ డే








**నంగునూర్ జనవరి 21(ప్రజా జ్యోతి):-** స్పోర్ట్స్ డే సందర్భంగా మండల పరిధిలోని పాలమాకుల గ్రామంలోని లిటిల్ ఫ్లవర్ హైస్కూల్లో బుధవారం నాడు స్పోర్ట్స్ డే సందర్భంగా పాఠశాలలో ముఖ్యఅతిథిగా హోమియో దేశ్ రెడ్డి పాల్గొని జెండా ఆవిష్కరించారు అనంతరం రాజగోపాల్పేట తస్మా అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి బ్యాండ్ ను వెలిగించారు సర్పంచ్ ఓటిల్ ఉపసర్పంచ్ చంద్రం పాఠశాల ప్రిన్సిపాల్ వర్గీస్ డైరెక్టర్ సత్యం టోజీ ఓంకార్ భాస్కర్ రెడ్డి లు క్రీడలను ప్రారంభించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ క్రీడలు విద్యార్థులకు మానసిక ఎదుగుదలకు ఆరోగ్యానికి శారీరక దృఢత్వానికి మానసిక ఉల్లాసానికి ఎంత దోహదపడతాయన్నారు విద్యార్థులు అన్ని రంగాలలో ముందుండాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# మోటారు వాహనాల చట్టం పై అవగాహన సదస్సు

– సీనియర్ సివిల్ జడ్జి కవిత దేవి



**జహీరాబాద్, జనవరి 21 ప్రజాజ్యోతి న్యూస్** స్థానిక పస్తాపూర్ ఎస్ కన్వెన్షన్ హాల్ లో మోటారు వాహనాల చట్టం పై నిర్వ హించిన అవగాహన సదస్సుకు సీనియర్ సివిల్ జడ్జి, మండల లీగల్ సర్వీసెస్ కమిటీ చైర్మన్ జి.కవిత దేవి ముఖ్యఅతిథిగా హాజరై వాహనదారులకు మోటారు వాహనాల చట్టంపై అవగాహన కల్పించారు. వాహనాల రిజిస్ట్రేషన్, లైసెన్స్ పొందే విధానం, డ్రైవింగ్ నియంత్రణ, డ్రైవింగ్ లో తీసుకోవలసిన జాగ్రత్తలు, ప్రమాదాల నియంత్రణ తదితర అంశాలపై వివరించారు. మైనర్లు వాహనాలు నడిపితే తల్లిదండ్రులు శిక్షర్హులని సూచించారు. వాహనదారులు లైసెన్స్ హెల్మెట్ లేకుండా వాహనాలను నడపవద్దని అలాగే ఫోన్లో మాట్లాడుతూ గాని, మద్యం సేవించి గాని వాహనాలు నడపవద్దని సూచించారు. పైన పేర్కొన్నవిధంగా వాహనాలు గనక నడిపితే కఠిన శిక్షలకు గురియవడమే కాకుండ జరిమానాలకు కారకులవుతారని పేర్కొన్నారు. కార్యక్రమంలో పోలీసు ఉన్నతాధికారులతో పాటు స్థానిక ఆర్టీవో, ఆర్టీవో పాల్గొన్నారు.



## ఫైనాన్షియల్ లిటరసీపై అవగాహన సదస్సు

**సిద్దిపేట రూరల్, జనవరి 21, (ప్రజాజ్యోతి):** గ్రామీణ విద్యార్థుల్లో ఆర్థిక అవగాహన పెంచే లక్ష్యంతో చింతమడక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో ఫైనాన్షియల్ లిటరసీపై ప్రత్యేక సదస్సు నిర్వహించారు. స్టేట్ డైరెక్టర్ జమ్మూ నాయక్ నాయకత్వంలో జరిగిన ఈ కార్యక్రమంలో పొదుపు ప్రాముఖ్యత, బ్యాంకు ఖాతాల వినియోగం, ఏటీఎం సేవలు, డిజిటల్ లావాదేవీలు, సైబర్ మోసాల నుంచి రక్షణపై విద్యార్థులకు సరళంగా అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమానికి ప్రధానోపాధ్యాయులు కొత్త రాజిరెడ్డి అధ్యక్షత వహించగా, గ్రామ సర్పంచ్ లతా శంకర్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఉపాధ్యాయులు, అధికారులు హాజరై కార్యక్రమానికి మద్దతు తెలిపారు.డిజిటల్ యుగంలో ఆర్థిక, డిజిటల్ లిటరసీ అవసరమని వక్తలు పేర్కొన్నారు. ఈ సదస్సు విద్యార్థుల్లో ఆర్థిక చైతన్యాన్ని పెంచిందని నిర్వాహకులు తెలిపారు.

## కరీంపూర్ గ్రామంలో రాజకీయాలకు అతీతంగా

# ఉచిత పథకాలు

- పెళ్లి కానుకలు వైద్య సహాయం అంత్యక్రియలకు ఆర్థిక సాయం
- బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు సుందరి అనిల్ ప్రజాహిత కార్యక్రమాలు



**వికారాబాద్ ప్రతినిధి, జనవరి 21(ప్రజా జ్యోతి) :** కరీంపూర్ గ్రామ ప్రజలకు శుభవార్తగా, కోటపల్లి మండల బిఆరచవతీతీచస్ పార్టీ అధ్యక్షుడు, కరీంపూర్ మాజీ సర్పంచ్ సుందరి అనిల్ రాజకీయాలకు అతీతంగా, కులమత భేదం లేకుండా అనేక ప్రజాహిత పథకాలను అమలు చేస్తూ ఆదర్శంగా నిలుస్తున్నారు. గ్రామంలో నివసిస్తున్న ప్రతి ఆడపిల్ల వివాహానికి రూ.1,05,116 తో పాటు ప్రతి అబ్బాయి వివాహానికి రూ.55,116 నగదు సహాయం అందించనున్నట్లు ప్రకటించారు. అదేవిధంగా గ్రామ ప్రజలకు పెళ్లిళ్లు, ఎంగేజ్మెంట్లు, బర్త్?డేలు తదితర శుభకార్యాల కోసం ఫంక్షన్ హాల్?ను ఉచితంగా అందజేయనున్నారు. అదేవిధంగా గ్రామంలో ఎవరు మరణించినా దహన సంస్కారాల కోసం రూ.11,000 ఆర్థిక సహాయం, అనారోగ్యంతో ఆపరేషన్ అవసరమైన వారికి రూ.15,000 వైద్య సహాయం అందించనున్నట్లు తెలిపారు. సొంత ఇల్లు నిర్మించుకునే సమయంలో స్లాబ్ దశలో రూ.21,000 ఆర్థిక సాయం చేయనున్నారు. ప్రతి సంవత్సరం రంజాన్ పండుగ సందర్భంగా గ్రామస్తులందరికీ ఇఫ్తార్ విందు, మొహరం పండుగ సందర్భంగా అన్నదానం నిర్వహించడం ఈ పథకాలలో భాగమే. ఇచ్చిన మాట ప్రకారం ఇటీవల కరీంపూర్ గ్రామానికి చెందిన లాల్ బీ వాహేద్ కుమార్తె వివాహానికి రూ.1,05,116 తో పాటు లాల్ బీ నవాబ్ కుమారుడు నిసార్ వివాహానికి రూ.55,116 పెళ్లి కానుకగా అందజేశారు. గ్రామ ప్రజలు మాట్లాడుతూ, "రాజకీయాలకు అతీతంగా ప్రతి ఒక్కరికి సమానంగా సహాయం చేయడం నిజంగా అభినందనీయం. సుందరి అనిల్ మాట నిలబెట్టుకునే నాయకుడు" అని ప్రశంసలు కురిపించారు. ఈ సందర్భంగా సుందరి అనిల్ మాట్లాడుతూ, గ్రామస్తులు తనపై చూపుతున్న ప్రేమాభిమానాలకు కృతజ్ఞతలు తెలుపుతూ, "ఇలాగే భవిష్యత్తులో కూడా



కరీంపూర్ గ్రామ అభివృద్ధి, ప్రజల సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తాను" అని తెలిపారు.

## చెంగోల్ గ్రామ సభలో గ్రామ అభివృద్ధిపై చర్చలు

- గ్రామ ప్రజల సహకారంతోనే అభివృద్ధి సాధ్యం
- సర్పంచ్ నర్సమ్మ



**తాండూరు జనవరి 21 ప్రజా జ్యోతి :** తాండూరు మండలం చెంగోల్ గ్రామ సర్పంచ్ మాల నర్సమ్మ అధ్యక్షతన గ్రామ సభ సమావేశము జరిగింది. ఇట్టి సమావేశంలో సర్పంచ్ ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ గ్రామాన్ని అన్ని విధాల అభివృద్ధి పరచడంలో గ్రామ ప్రజల సహకారం కూడా అవసరమని చెప్పారు. గ్రామంలో ఉన్న సమస్యలను తన దృష్టికి తీసుకువస్తే ఆ సమస్య పరిష్కారం కోసం కృషి చేస్తానని హామీ ఇచ్చారు. గ్రామంలో ప్రజల కనీస అవసరాలు మంచినీరు, విద్యుత్, పరిశుభ్రత పై ప్రత్యేక చర్యలు తీసుకుంటానని చెప్పారు. ఇట్టి సమావేశంలో పంచాయతీ కార్యదర్శి అశోక్ పలు సూచనలు చేశారు. గ్రామపంచాయతీ పాలకవర్గం ప్రతి సమావేశానికి హాజరు కావడంతో ఆయా వార్డులో నెలకొన్న సమస్యలను గుర్తించవచ్చని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ అనిత, వార్డు సభ్యులు,గ్రామ పెద్దలు, మాజీ ప్రజాప్రతినిధులు,స్థానిక యువకులు,పాఠశాల ప్రధానోపాధ్యాయులు, అధికారులు,గ్రామ పెద్దలు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## గణతంత్ర దినోత్సవ ఏర్పాట్లు పకడ్బందీగా పూర్తి చేయాలి

### - జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్





**వికారాబాద్ ప్రతినిధి, జనవరి 21(ప్రజా జ్యోతి) :** జిల్లాలో గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లను సకాలంలో పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ సంబంధిత అధికారులను ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాలులో అన్ని శాఖల అధికారులతో ఏర్పాటు చేసిన సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడారు. వేడుకలు ఎలాంటి లోటుపాట్లు లేకుండా సజావుగా జరిగేలా అన్ని శాఖలు సమన్వయంతో పని చేయాలన్నారు. కలెక్టరేట్ ఆవరణలో నిర్వహించే వేడుకలకు వేదిక, సీటింగ్, బారికేడ్లు, లైటింగ్ ఏర్పాట్లను పక్కాగా చేయాలని సూచించారు. ప్రోటోకాల్ ప్రకారం అతిథులకు ఆహ్వానాలు పంపాలని, విద్యార్థులచే జాతీయ భావం పెంపొందించే సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేయాలన్నారు. జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా వీడియో కాన్ఫరెన్స్ ద్వారా పాల్గొని గణతంత్ర దినోత్సవానికి పూర్తి స్థాయి పోలీస్ బందోబస్త్ ఏర్పాటు చేస్తామని తెలిపారు. ఈ సమావేశంలో ఇంచార్జి అదనపు కలెక్టర్ రాజేశ్వరి, డీఆరచవతీతీచ మంగీలాల్, ఆర్డీఓ వాసు చంద్ర, కలెక్టరేట్ అడ్మినిస్ట్రేషన్ అధికారి ఫర్హీన్ బేగం, జిల్లా స్థాయి అధికారులు పాల్గొన్నారు.

## రాయితీ పై అందిస్తున్న వ్యవసాయ పరికరాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలి

### జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్

**వికారాబాద్ ప్రతినిధి జనవరి 21(ప్రజా జ్యోతి):** ప్రభుత్వం రాయితీపై అందజేస్తున్న వ్యవసాయ పరికరాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ తెలిపారు. బుధవారం కలెక్టరేట్ ఆవరణలో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో వ్యవసాయ యాంత్రీకరణ పథకం ద్వారా రాయితీపై వ్యవసాయ పరికరాల పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టడం జరిగింది. వ్యవసాయ పరికరాల నిమిత్తం దరఖాస్తు చేసుకున్న 43 మంది రైతులకు జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ చేతుల మీదుగా రొటావేటర్, కల్టివేటర్, తైవాన్ స్ప్రేయర్లను అందజేయడం జరిగింది.

ఈ సందర్భంగా రైతులను ఉద్దేశించి కలెక్టర్ మాట్లాడుతూ... రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయ యాంత్రికరణ పథకం ద్వారా రాయితీపై వ్యవసాయ పరికరాలను అందించడం జరుగుతుందని, రైతులు ఈ సదావకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. రైతులు వ్యవసాయానికి వాడుకునే పరికరాల కొనుగోలుకు



ఇబ్బంది పడుతున్న నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం రాయితీపై వ్యవసాయ పరికరాలతో పాటు పిచికారి యంత్రాలను కూడా అందజేయడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. అర్హులైన రైతులు వ్యవసాయ పరికరాల నిమిత్తం దరఖాస్తు చేసుకోవాలని అదేవిధంగా చిన్న సన్నకారు రైతులు కూడా ఈ అవకాశాన్ని సద్వినియోగం



చేసుకోవాలని కలెక్టర్ సూచించారు. వ్యవసాయ పరికరాల పంపిణీ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి రాజారత్నం, జిల్లా ఉద్యానవన అధికారి సత్తార్, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ లు శ్రీనివాస్, మహేందర్ రెడ్డి, అంజయ్య, విజయ భాస్కర్ రెడ్డి, వ్యవసాయ శాఖ అధికారులు పాల్గొన్నారు.

## తాండూర్ మున్సిపల్ కమిషనర్ యాదగిరి బదిలీ

### - నూతన కమిషనర్‌గా రానున్న మధుసూదన్ రెడ్డి



**తాండూరు జనవరి 21 ప్రజా జ్యోతి :** వికారాబాద్ జిల్లా తాండూరు పురపాలక సంఘం కమిషనర్ గా బాధ్యతలు నిర్వహించిన యాదగిరి బదిలీ అయ్యారు. ప్రస్తుతం జరగనున్న మున్సిపల్ ఎన్నికల సమయంలో బదిలీలు కావడం సర్వసాధారణమైనప్పటికీ కొంతకాలం క్రితమే ఆయన ఇక్కడ బాధ్యతలు చేపట్టారు. అతి కొంత కాలంలోనే బదిలీ కావడంతో ఇక్కడి పట్టణ ప్రజలు, ప్రజా ప్రతినిధులు సైతం ఆశ్చర్యాన్ని వ్యక్తం చేస్తున్నారు. ప్రస్తుత కమిషనర్ గా ఉన్న యాదగిరి బదిలీ కావడంతో ఆయన స్థానంలో మధుసూదన్ రెడ్డి నూతన కమిషనర్ గా బాధ్యతలు చేపట్టే అవకాశం ఉంది.

## పరిగిలో రైతు విజ్ఞాన కేంద్రం ఏర్పాటు

# రైతులకు వరం : ఎమ్మెల్యే టిఆర్ఆర్

**పరిగి, జనవరి 21 (ప్రజాజ్యోతి) :** పరిగి పట్టణంలోని ఎంపీడీవో కార్యాలయ ఆవరణలో బుధవారం ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం (పిజెటిఎస్ఏయు) ఆధ్వర్యంలో తెలంగాణ రైతు విజ్ఞాన కేంద్రం (కృషి విజ్ఞాన కేంద్రం), వికారాబాద్ జిల్లా కార్యాలయాన్ని ఎమ్మెల్యే డాక్టర్ టి.రామ్మోహన్ రెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి పిజెటిఎసయు వైస్ ఛాన్సలర్ డా.అల్డస్ జానయ్య ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా రైతులకు ఆధునిక వ్యవసాయ పనిముట్లు, పంటల పెంపకానికి అవసరమైన చెట్ల మొక్కలను పంపిణీ చేశారు. అనంతరం పరిగి ఎమ్మెల్యే మాట్లాడుతూ...తాను ఒక రైతు బిడ్డనైనందున తెలంగాణ రైతు విజ్ఞాన కేంద్రాన్ని పరిగి నియోజకవర్గంలో ఏర్పాటు చేయడం చాలా ఆనందంగా ఉందని తెలిపారు. పిజెటిఎసచవతీతీచయు వైస్ ఛాన్సలర్ డా.అల్డస్ జానయ్య రైతుల అభివృద్ధి కోసం తన జీవితకాలం అనేక పరిశోధనలు, సంస్కరణలు చేపట్టిన గొప్ప వ్యక్తి అని కొనియాడారు. రంగంపల్లి గ్రామం సమీపంలో 20 ఎకరాల విస్తీర్ణంలో పండ్లు, ఫ్రూట్స్, ఫ్లవర్స్ ఎస్టాబ్లిష్ చేయడానికి జిల్లా కలెక్టర్?తో చర్చలు జరిగాయని చెప్పారు.ఇది పరిగి ప్రాంత రైతులకు ఆదాయ వనరుగా మారుతుందని తెలిపారు. బీజేపీ ప్రభుత్వం తీసుకువచ్చిన నల్ల చట్టాలపై రాహుల్ గాంధీ పోరాటం చేసి రైతులకు బాసటగా నిలిచారని గుర్తు చేశారు. రైతులు అభివృద్ధి చెందాలంటే.. రైతు విజ్ఞాన కేంద్రాలు ఉండాలి, సరైన సలహాలు, సూచనలు ఇవ్వాలని, శాస్త్రీయ పద్ధతుల్లో సాగు చేయాలని అన్నారు. ఈ కేంద్రం పరిగి నియోజకవర్గ రైతులకే కాకుండా వికారాబాద్ జిల్లా పరిధిలోని కొడంగల్, తాండూర్, వికారాబాద్ నియోజకవర్గ రైతులకు కూడా



ఉపయోగపడేలా అభివృద్ధి చేస్తామని తెలిపారు. ఈ ప్రాంతంలో ఒక పెద్ద షెడ్డును ఎమ్మెల్యే నిధుల ద్వారా ఏర్పాటు చేయనున్నట్లు ప్రకటించారు. రైతులందరూ ఆధునిక టెక్నాలజీ వినియోగించుకోవాలని, శాస్త్రవేత్తలు, వ్యవసాయ శాఖ అధికారుల సూచనలు తీసుకోవాలని సూచించారు. అదే విధంగా వ్యవసాయంలో అధిక దిగుబడులు సాధించవచ్చని తెలిపారు. గత ప్రభుత్వం రైతులను పట్టించుకోలేదని, కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్ రెడ్డి రైతుల అభివృద్ధి కోసం సబ్సిడీలతో పనిముట్లు, పరికరాలు పెద్ద ఎత్తున పంపిణీ చేస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ శాఖ, హార్టికల్చర్ జిల్లా అధికారులు, యూనివర్సిటీ కి సంబంధించిన వ్యవసాయ శాఖ శాస్త్రవేత్తలు, మున్సిపల్ కమిషనర్, అధికారులు, బ్లాక్ అధ్యక్షులు పార్థసారథి పంతులు, పరిగి మార్కెట్ కమిటీ చైర్మన్ పరశురాం రెడ్డి, కుల్కచర్ల మార్కెట్ కమిటీ చైర్మన్ ఆంజనేయులు ముదిరాజ్, ఆత్మ కమిటీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి, పట్టణ అధ్యక్షులు ఎర్రగడ్డ పల్లి కృష్ణ, పరిగి మార్కెట్ కమిటీ వైస్



చైర్మన్ ఎండి.అయూబ్, డిసిసి ఉపాధ్యక్షులు లాల్ కృష్ణ, అన్ని మండలాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు దండు అశోక్, అనెం ఆంజనేయులు, పాలాది శ్రీనివాస్ గుప్తా, గోపాల్, కుడుముల వెంకటేష్, తౌరియా నాయక్, చిన్న నర్సింలు, మాధవ రెడ్డి, యువజన కాంగ్రెస్ నాయకులు జగన్, రామకృష్ణారెడ్డి, రవికాంత్ రెడ్డి, అయూబ్, ఆనంద్, వెంకటేష్, భాస్కర్ రెడ్డి, శ్రీధర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# పేదల పథకానికి తూట్లు కొడుతున్న కేంద్రం

- కోవిడ్ వంటి విపత్కర కాలంలో పేదలను ఆదుకున్న పథకం
- పేరు మార్చి దారి తప్పిస్తున్న కేంద్ర సర్కార్ - తాండూరు ఎమ్మెల్యే బీఎంఆర్





**పెద్దేముల్ జనవరి 21 ప్రజా జ్యోతి :** వికారాబాద్ జిల్లా పెద్దేముల్ మండలం కందనెల్లి గ్రామంలో మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం (యంజి ఎన్ ఆర్ ఈ జి ఎస్) పథకాన్ని కాపాడాలని చేపట్టిన సభకు తాండూరు ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ యంజి ఎన్ ఆర్ ఈ జి ఎస్ అనే సులువైన పేరును తొలగించి కేంద్రంలోని బిజెపి సర్కార్ వీబీ జీరాంజీ అనే పేరుతో పథకాన్ని మార్చడంతో ఎంతోమంది పేద కూలీలు ఇబ్బందులు పడే అవకాశం ఉందని చెప్పారు. దీనికి వ్యతిరేకంగా నిర్వహించే ర్యాలీలో పాల్గొన్న ఎమ్మెల్యే గతంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన జాతీయ ఉపాధి హామీ పథకాన్ని ఎందుకు మార్చారని నిలదీశారు. 2005లో కేంద్రంలోని యు పి ఎ ఛైర్పర్సన్ సోనియాగాంధీ, అప్పటి ప్రధాని డాక్టర్ మన్మోహన్ సింగ్ దేశంలోని పేదరికాన్ని తగ్గించడానికి, పేదల ప్రజల సంక్షేమం కోసం తీసుకొచ్చిందే ఈ పథకమని చెప్పారు.పేదలు రెండు పూటల అన్నం తినాలనే ఉద్దేశంతో, బొంబాయి, పూణే ప్రధాన నగరాలకు ప్రజలు వలసలు వెళ్లకుండా తగ్గించడానికి 100 శాతం కేంద్ర నిధులతో (ఎంసీఎఎస్) మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకాన్ని అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకొచ్చిందన్నారు. ఉమ్మడి రంగారెడ్డి జిల్లాలోని చేవెళ్ల నియోజకవర్గం ఆలూరు గ్రామ సమీపంలో దేశం మొత్తం గర్వించే విధంగా ఈ పథకాన్ని ప్రారంభించారని గుర్తు చేశారు. అధికారంలో ఇప్పుడున్న బీజేపీ ప్రభుత్వం పేదలకు వ్యతిరేకంగా పథకాన్ని నిర్వీర్యం చేయాలనే ఉద్దేశంతో మహాత్మా గాంధీ అనే పేరును ప్రధాన అంశంగా భావిస్తూ ఉన్న చట్టాన్ని మార్చి జీ రామ్ జీ చట్టాన్ని తీసుకు వచ్చిందని ఆవేదన వ్యక్తపరిచారు. 2020 సంవత్సరంలో కోవిడ్ మహమ్మరితో దేశంలోని అన్ని పరిశ్రమలు మూతపడ్డ సమయంలో కూడ పల్లెల్లో ప్రజలకు ఉపాధి కల్పించిందని దీమా వ్యక్తం చేశారు. అప్పట్లో 100 శాతం కేంద్ర ప్రభుత్వ నిధులతో నిర్వహిస్తున్న పథకాన్ని 40 శాతం రాష్ట్ర ప్రభుత్వం ఇవ్వాలనే ప్రవేశ పెట్టిన పథకాన్ని చాప కింద నీరులా బీజేపీ ప్రభుత్వం వ్యవహరిస్తుందని విమర్శించారు.దేశంలోని పేదోన్ని కొట్టి బడా వ్యాపారులకు దోచిపెడుతుంది కేంద్రమని విమర్శించారు. పేదోడి కోసం కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుందని కానీ గొప్పోడి కోసమే బీజేపీ కష్టపడుతోందన్నారు. రైతు వ్యతిరేకంగా తెచ్చిన రైతు నల్ల చట్టాలు ఏ విధంగా ఐతే రద్దు చేశారో అదేవిధంగా గ్రామీణ పేదలకు వ్యతిరేకంగా ఉన్న జీ రామ్ జీ చట్టాన్ని కూడా తొలగించాలని డిమాండ్ చేశారు.ప్రస్తుతం తెచ్చిన కొత్త చట్టాన్ని రద్దు చేసేంత వరకు పోరాటం చేద్దామని పిలుపునిచ్చారు. అన్ని గ్రామ సభల్లో కూడ ఈ పథకాన్ని రద్దు చేయాలనే తీర్మానం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా డీసీసీ అధ్యక్షుడు ధారసింగ్, పెద్దేముల్ మండల ప్రజాప్రతినిధులు, గ్రామ సర్పంచ్,గ్రామ నాయకులు పాల్గొన్నారు.

## గల్లీ గల్లీలో పనిచేసేది కాంగ్రెస్ ప్రభుత్వమే

### వెలిచాల రాజేందర్ రావు

కరీంనగర్ బ్యూరో, జనవరి 21 (ప్రజాజ్యోతి)
గల్లీ గల్లీలో అభివృద్ధి పనులు జరిగేది కాంగ్రెస్ ప్రభుత్వంతోనేనని, ఢిల్లీలో ఉన్న బీజేపీకి ఓటు వేసినా గల్లీ స్థాయిలో ఉపయోగం ఉండదని కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గ ఇన్‌చార్జి వెలిచాల రాజేందర్ రావు అన్నారు. రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వంతోనే కరీంనగర్ అభివృద్ధి



సాధ్యమని స్పష్టం చేశారు.కరీంనగర్ 13వ డివిజన్ సప్తగిరి కాలనీ, మార్కండేయ నగర్లో నిర్వహించిన మార్కండేయ జయంతి కార్యక్రమంలో ఆయన పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా పద్మశాలి సంఘం నాయకులు, మహిళలు ఆయనకు ఘన స్వాగతం పలికారు. వెలిచాల రాజేందర్ రావు మాట్లాడుతూ పారిశుద్ధ్యం, రోడ్లు, తాగునీరు, మౌలిక వసతులు, పోలీస్, రెవెన్యూ శాఖల పనులు కాంగ్రెస్ ప్రభుత్వంతోనే సాధ్యమని తెలిపారు. కార్పొరేషన్ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థిని గెలిపించాలని ప్రజలను కోరారు. రాహుల్ గాంధీ ఆలోచనల మేరకు కాంగ్రెస్ పార్టీ ముందుకు సాగుతోందని, "జిస్కు జిత్నా ఉసుకు ఉత్నా" సూత్రం ప్రకారం సామాజిక వర్గాలకు తగిన ప్రాతినిధ్యం కల్పిస్తామని చెప్పారు. పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో కరీంనగర్‌కు గుండు సున్నానే మిగిలిందని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో పద్మశాలి సంఘం ప్రతినిధులు, కాంగ్రెస్ నేతలు, మహిళలు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ముస్తాబాద్ లో "నో హెల్మెట్ – నో పెట్రోల్"

ముస్తాబాద్, జనవరి 21 (ప్రజా జ్యోతి):
రోడ్డు ప్రమాదాలను నివారించి ప్రయాణికుల ప్రాణ భద్రతను కాపాడేందుకు ముస్తాబాద్‌లో "నో హెల్మెట్ – నో పెట్రోల్" కార్యక్రమాన్ని ప్రారంభించారు. ముస్తాబాద్ ఎస్సై గణేష్ సూచనల మేరకు మండల కేంద్రంలోని హెచ్‌పీ పెట్రోల్




బంకుల వద్ద హెల్మెట్ ధరించని ద్విచక్ర వాహనదారులకు పెట్రోల్ ఇవ్వకుండా నిబంధనలు కఠినంగా అమలు చేశారు. ఈ సందర్భంగా హెల్మెట్ ధరించడం వల్ల కలిగే ప్రయోజనాలు, హెల్మెట్ లేకుండా ప్రయాణిస్తే జరిగే ప్రమాదాలపై వాహనదారులకు అవగాహన కల్పించారు. అలాగే పెట్రోల్ బంక్ సిబ్బంది నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని ఎస్సై గణేష్ సూచించారు.ప్రతి వాహన దారుడు హెల్మెట్ ధరించి ట్రాఫిక్ నియమాలు పాటించడం ద్వారా తమతో పాటు ఇతరుల ప్రాణాలను కాపాడాలని ఆయన కోరారు.

## రాజన్న కోడెలను సంరక్షించాలి

### రాజన్న కోడెలను పక్కదారి పట్టించే వారిపై చర్యలు తీసుకుంటాం

### ఇంచార్జి కలెక్టర్ గరీమ అగ్రవాల్

వేములవాడ, జనవరి 21 (ప్రజాజ్యోతి):
వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి గోశాల నుంచి అందుకున్న కోడెలను



రైతులు సముచితంగా సంరక్షించాలని ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ సూచించారు. తిప్పాపూర్ గోశాలలో అర్హులైన రైతులకు బుధవారం 103 జతల కోడెలను ఉచితంగా పంపిణీ చేశారు. ఆన్‌లైన్ ద్వారా వచ్చిన 238 దరఖాస్తులను రెవెన్యూ, వ్యవసాయ, పశు సంవర్ధక శాఖల అధికారులు క్షుణ్ణంగా పరిశీలించిన అనంతరమే కోడెల పంపిణీ చేసినట్లు తెలిపారు. కోడెలను రాజన్న ప్రసాదంగా భావించి గడ్డి, దాణా అందజేస్తూ పెంచాలని సూచించారు. వాటిని పక్కదారి పట్టిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.అదనపు కలెక్టర్ గడ్డం నగేష్, ఆలయ ఈఓ రమాదేవి, వేములవాడ ఆర్డీఓ రాధా భాయ్, జిల్లా పశు సంవర్ధక శాఖ అధికారి రవీందర్ రెడ్డి, వ్యవసాయ అధికారి అఫ్జల్ బేగం, తహసీల్దార్ విజయ ప్రకాష్ రావు, గోశాల బాధ్యులు తదిత రులు పాల్గొన్నారు.

## ఘనంగా మార్కండేయ జయంతి

ఎల్లారెడ్డిపేట, జనవరి 21 (ప్రజాజ్యోతి) ఎల్లారెడ్డిపేట మండలంలోని రాచర్ల గొల్లపల్లిలోని మార్కండేయ దేవాలయంలో ఘనంగా మార్కండేయ జయంతి పూజలు నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమంలో గొల్లపల్లి మార్కండేయ పద్మశాలి సంఘం సభ్యులు పాల్గొన్నారు.



## పకడ్బందీగా ఇంటర్ పరీక్షల నిర్వహణ: అదనపు కలెక్టర్ వేణు

పెద్దపల్లి ప్రతినిధి, జనవరి 21(ప్రజాజ్యోతి) :
జిల్లాలో జరిగే ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలని అదనపు కలెక్టర్ డి. వేణు సంబంధిత అధికారులను ఆదేశించారు. బుధవారం సమీకృత జిల్లా కలెక్టరేట్‌లో ఇంటర్ పరీక్షల నిర్వహణపై వివిధ శాఖల అధికారులతో ఆయన సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, ఫిబ్రవరి 25 నుంచి మార్చి 18 వరకు జిల్లాలో ఇంటర్ థియరీ పరీక్షలు నిర్వహించనున్నట్లు తెలిపారు. జనరల్, వొకేషనల్ విభాగాలకు చెందిన మొత్తం 7,965 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరవుతున్నారని చెప్పారు. ఇందుకోసం జిల్లాలో 22 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు పరీక్షలు జరుగుతాయని తెలిపారు. పరీక్షల నిర్వహణలో అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పని చేసి ఎలాంటి లోపాలు తలెత్తకుండా చూడాలని ఆదేశించారు. ప్రతి పరీక్షా కేంద్రంలో నిరంతర విద్యుత్ సరఫరా ఉండేలా చర్యలు తీసుకోవాలని, తాగునీరు, ఫ్యాన్లు, మరుగుదొడ్లు వంటి మౌలిక సదుపాయాలు కల్పించాలని సూచించారు.
విద్యార్థుల సౌకర్యార్థం పరీక్షా సమయానికి అనుగుణంగా ఆర్టీసీ ప్రత్యేక బస్సులు నడపాలని, పరీక్షా కేంద్రాల రూట్లలో రవాణా ఇబ్బందులు లేకుండా చూడాలని ఆదేశించారు.
రెసిడెన్షియల్ విద్యా సంస్థల్లో చదివే విద్యార్థులు సమయానికి పరీక్షా కేంద్రాలకు చేరుకునేలా ప్రత్యేక ఏర్పాట్లు చేయాలని అన్నారు.
పరీక్షా కేంద్రాల్లో ఇన్విజిలేటర్లకు ముందస్తు శిక్షణ అందించాలని, ప్రతి కేంద్రంలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి పర్యవేక్షణ పెంచాలని తెలిపారు. ప్రశ్నాపత్రాల లీకేజీకి అవకాశం లేకుండా చీఫ్ సూపరింటెండెంట్ ఆధ్వర్యంలో సీసీ కెమెరాల సమక్షంలోనే ప్రశ్నాపత్రాల కవర్లు తెరవాలని, ఆ సమయంలో అధికారులు





సెల్‌ఫోన్లు తీసుకురాకుండా కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు.
ప్రతి పరీక్షా కేంద్రం వద్ద ఓఆర్ఎస్ ప్యాకెట్లు, కనీస మందులతో పాటా మెడికల్ సిబ్బంది అందుబాటులో ఉండేలా వైద్య శాఖ చర్యలు తీసుకోవాలని, పరీక్షా కేంద్రాల్లో పారిశుద్ధ్య నిర్వహణపై స్థానిక సంస్థలు పర్యవేక్షణ చేయాలని తెలిపారు.
ఈ సమావేశంలో జిల్లా ఇంటర్మీడియట్ బోర్డు అధికారి కల్పన, పెద్దపల్లి ఆర్డీవో గంగయ్య, ఏసీపీ జి. కృష్ణ, కలెక్టరేట్ పరిపాలన అధికారి బి. ప్రకాష్, మున్సిపల్ కమిషనర్లు వెంకటేష్, రమేష్‌తో పాటు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## గోపాలరావుపేటలో ఫైనాన్స్ ఫియర్..

**వడ్డీ ఉచ్చులో విలవిల లాడుతున్న గ్రామం**

**రూల్స్ లేని ఫైనాన్స్... అదే దందా...**

**వ్యాపారస్తులే లక్ష్యంగా అక్రమ అప్పుల దందా**

**ఖాళీ చెక్కులు, బాండ్ పత్రాలతో బెదిరింపులు**

**కుటుంబాలను చీల్చుతున్న వడ్డీ మాఫియా**

రామడుగు, ప్రజాజ్యోతి:
రామడుగు మండలం గోపాలరావుపేట గ్రామం ప్రస్తుతం అక్రమ ఫైనాన్స్ దందా కారణంగా భయాందోళనల మధ్య ఉంది.తక్షణ అవసరాల పేరుతో అప్పులు ఇచ్చి,అధిక వడ్డీలతో దోపిడీ చేయడం, తిరిగి చెల్లింపుల విషయంలో బెదిరింపులకు దిగడం వంటి ఘటనలు గ్రామంలో నిత్యకృత్యంగా మారాయి. ఈ వడ్డీ మాఫియా ఆగడాలు గ్రామ ప్రజల ప్రశాంత జీవనాన్ని ఛిన్నాభిన్నం చేస్తున్నాయి.


'ఇప్పుడే డబ్బు' మాటలతో వడ్డీ ఉచ్చు:

బ్యాంకులు, సహకార సంఘాల రుణాలు అందని నిరుపేదలు, కూలీలు, చిన్న రైతులే ఫైనాన్స్ దందా నిర్వాహకుల ప్రధాన లక్ష్యంగా మారుతున్నారు. 'డాక్యుమెంట్లు అవసరం లేదు', 'తక్షణమే డబ్బు' అంటూ ఆకర్షణీయ మాటలతో అప్పులు ఇచ్చి, వారానికి లేదా నెలకు ఊహించని స్థాయిలో వడ్డీలు వసూలు చేస్తున్నట్లు గ్రామస్తులు ఆరోపిస్తున్నారు.

వడ్డీ చెల్లించినా తీరని అప్పులు:

అప్పు తీసుకున్న గ్రామస్తులు నెలల తరబడి వడ్డీలు చెల్లించినా కూడా అసలు మొత్తం తగ్గకపోవడం తీవ్ర సమస్యగా మారింది. కొన్ని కుటుంబాలు తీసుకున్న అప్పు కన్నా రెండింతల వరకు వడ్డీ చెల్లించినా ఇంకా బాకీ ఉందని చెప్పడం వడ్డీ వ్యవస్థ ఎంత దారుణంగా ఉందో తెలియజేస్తోంది.

ఖాళీ చెక్కులు, బాండ్ పత్రాలతో ఒత్తిళ్లు:



అప్పు ఇచ్చే సమయంలో ఖాళీ చెక్కులు, ప్రామిసరీ నోట్లు తీసుకుని, చెల్లింపులు ఆలస్యమైతే కేసులు పెడతామని బెదిరించడం జరుగుతోందని బాధితులు చెబుతున్నారు. కొందరి ఇళ్ల వద్దకు వెళ్లి బహిరంగంగా గొడవలు పెట్టడం, అవమానించడం వంటి ఘటనలు గ్రామంలో ఉద్రిక్తతలకు దారితీస్తున్నాయి.

కుటుంబాలపై పెరుగుతున్న ఆర్థిక భారం:

ఈ అక్రమ ఫైనాన్స్ దందా కారణంగా అనేక కుటుంబాలు తీవ్ర మానసిక ఒత్తిడికి గురవుతున్నాయి. అప్పులు తీర్చేందుకు పశువులు, భూమి భాగాలు, విలువైన వస్తువులు అమ్ముకోవాల్సిన పరిస్థితి ఏర్పడింది. యువత కూడా అప్పుల ఊబిలో కూరుకుపోయి చదువులు, ఉద్యోగాలపై దృష్టి కోల్పోతున్నారని గ్రామ పెద్దలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

లైసెన్స్ లేకుంటే ఫైనాన్స్ కాదు..:

నిబంధనల ప్రకారం డబ్బు అప్పుగా ఇచ్చే ప్రతి ఫైనాన్స్ కార్యకలాపానికి సంబంధిత శాఖల అనుమతి,లైసెన్స్ తప్పనిసరి.ఇవి లేకుండా వడ్డీకి డబ్బు ఇచ్చే వ్యవహారం పూర్తిగా అక్రమమని అధికారులు చెబుతున్నారు.
ఈ రంగాన్ని నియంత్రించే ప్రధాన సంస్థగా రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా మార్గదర్శకాలు జారీ చేస్తుందని నిపుణులు గుర్తుచేస్తున్నారు.

ఇష్టారాజ్యంగా వడ్డీలు:

ఇష్టారాజ్యంగా వడ్డీలు విధించడానికి అవకాశం లేదు. చట్టబద్ధ ఫైనాన్స్‌లో వడ్డీకి స్పష్టమైన పరిమితులు ఉంటాయి.రోజువారీ, వారపు అధిక వడ్డీలు విధించడం, వడ్డీపై వడ్డీ వేయడం పూర్తిగా నిషేధమని అధికారులు అంటున్నారు.గ్రామాల్లో ఈ నిబంధనలను అతిక్రమించడమే ఫైనాన్స్ దందా రూపం దాలుస్తోందని వ్యాఖ్యానిస్తున్నారు. దీనికి తోడు తీసుకున్న వారు కట్టకుంటే షూరిటీ పెట్టిన వారిపై ఒత్తిళ్లు చేస్తూ భయభ్రాంతులకు గురి చేస్తున్నట్లు స్థానికులు తెలుపుతున్నారు.

అధికారుల జోక్యం అవసరం:

గోపాలరావుపేటలో సాగుతున్న ఫైనాన్స్ దందాపై సంబంధిత శాఖల అధికారులు,పోలీసులు దృష్టి సారించాలని గ్రామస్తులు కోరుతున్నారు.అక్రమ వడ్డీ వ్యాపారాన్ని అరికట్టి,బాధితులకు రక్షణ కల్పించాల్సిన అవసరం ఉందని వారు అభిప్రాయపడుతున్నారు.లేకపోతే ఈ దందా మరింత పెరిగి గ్రామ సామాజిక వ్యవస్థనే దెబ్బతీసే ప్రమాదం ఉందని హెచ్చరిస్తున్నారు.

## పారిశుద్ధ్య నిర్వహణను ప్రశంసించిన రాజస్థాన్ బృందం

రామడుగు, జనవరి 21( ప్రజాజ్యోతి):
కరీంనగర్ జిల్లాలోని పలు గ్రామాల్లో పారిశుద్ధ్య నిర్వహణ తీరును రాజస్థాన్ అధికారుల బృందం పరిశీలించి ప్రశంసించింది.రామడుగు మండలం వెలిచాల గ్రామంలో ఈ బృందం అధికారులు సందర్శించి అక్కడ చెత్త సేకరిస్తున్న విధానాన్ని పరిశీలించారు. ఇంటింటికి వెళ్లి పారిశుద్ధ్య సిబ్బంది చెత్తను సేకరించడం, గ్రామస్తులు తడి పొడి చెత్తను వేరువేరుగా ఉంచి పారిశుద్ధ్య వాహనానికి అందించడం, సేకరించిన చెత్తతో ఎరువుల తయారీ విధానం తదితర అంశాలను ఈ బృందం అధికారులు పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం



కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో జిల్లా కలెక్టర్ పమేలా సత్పతిని, అడిషనల్ కలెక్టర్ అశ్విని తానాజీ వాకడేను కలిశారు. జిల్లాలో పారిశుద్ధ్య నిర్వహణ తీరును, పారిశుద్ధ్య కార్మికుల సంక్షేమం, ఆరోగ్యం కోసం తీసుకుంటున్న చర్యలను గురించి బృందం సభ్యులకు కలెక్టర్ వివరించారు. జిల్లాలో మల్టీపర్పస్ వర్కర్లకు, పారిశుద్ధ్య కార్మికులకు అందజేస్తున్న రక్షణ కవచాలు, బీమా సౌకర్యం తదితర విషయాలను గురించి సభ్యులతో చర్చించారు. రాజస్థాన్ బృందం సభ్యుల్లో స్వచ్ఛభారత్ మిషన్ రాజస్థాన్ డైరెక్టర్ సాలోని కెంకా, గంగానగర్ జెడ్పీ సీఈవో గిరిధర్, బర్మార్ జెడ్పి సీఈవో రవికుమార్, ఎస్ బి ఎం బ్యాంక్ డైరెక్టర్ మురళి లాల్ శర్మ, ఈఈ రాజేష్ కుమార్ ఉన్నారు.ఈ కార్యక్రమంలో డి ఆర్ డి ఓ శ్రీధర్, రూరల్ వాటర్ సప్లై, పంచాయతీరాజ్ తదితర అధికారులు పాల్గొన్నారు.

## యువతకు ప్రణాళికబద్ధంగా ఉపాధి అవకాశాలు పెంచాలి

### జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష ఆదేశం

పెద్దపల్లి ప్రతినిధి, జనవరి 21 (ప్రజాజ్యోతి):
జిల్లాలో యువతకు ఉపాధి అవకాశాలు మరింత విస్తరించేలా ప్రణాళికాబద్ధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అధికారులను ఆదేశించారు. బుధవారం సమీకృత జిల్లా కలెక్టరేట్‌లో నిర్వహించిన జిల్లా పరిశ్రమల ప్రమోషన్ కమిటీ /



జిల్లా స్థాయి మానిటరింగ్ కమిటీ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, టీజీ ఐపాస్ కింద నూతన పరిశ్రమల స్థాపనకు వచ్చిన ప్రతి దరఖాస్తును జాగ్రత్తగా పరిశీలించి నిర్దిష్ట గడువులోగా అనుమతులు జారీ చేయాలని సూచించారు. ప్రతి శాఖ వద్ద ఫైల్ మూమెంట్ ఆగిపోకుండా చూడాలని, అధికారులు నిబంధనలను పాటిస్తూ టైం బౌండ్ విధానంలో పని చేయాలని స్పష్టం చేశారు. పరిశ్రమల అభివృద్ధి ద్వారా యువతకు స్థిరమైన ఉపాధి కల్పించాలన్న లక్ష్యంతో లీడ్ బ్యాంక్ మేనేజర్, పరిశ్రమల శాఖ అధికారులు, టాస్క్ అధికారులు సమన్వయంతో పని చేయాలని కలెక్టర్ ఆదేశించారు. పరిశ్రమలకు అవసరమైన నైపుణ్యాలను ముందుగానే గుర్తించి, వాటికి అనుగుణంగా జిల్లాలోని విద్యార్థులకు శిక్షణ కార్యక్రమాలు అమలు చేయాలని సూచించారు. ఈ సమావేశంలో జిల్లా పరిశ్రమల అధికారి కీర్తి కాంత్, లీడ్ బ్యాంక్ మేనేజర్ వెంకటేష్‌తో పాటు సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

## సింగరేణి టెండర్ దోపిడీపై సి పి ఐ దర్యాప్తుకు డిమాండ్

గోదావరిఖని, జనవరి 21( ప్రజాజ్యోతి):
తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు మిర్యాల రాజిరెడ్డి, మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్ బుధవారం సింగరేణి జీఎం కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించి, టెండర్లలో జరిగిన దోపిడీపై సి బి ఐ దర్యాప్తు చేపట్టాలని డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా అయన మాట్లాడుతూసింగరేణి రాష్ట్ర అభివృద్ధికి వెన్నముకగా నిలిచినప్పటికీ, ప్రస్తుత ప్రభుత్వం దానిని అన్యాయంగా మార్చిందని ఆక్షేపించారు. కొత్త సైట్ విజిటింగ్ సర్టిఫికెట్ విధానం ద్వారా ఒరిస్సా నైనీ బ్లాక్ గనులు, సింగరేణిని దోచుకునే కుట్రలు జరుగుతున్నాయని ఆరోపించారు. గతంలో డీజిల్ బల్క్ సరఫరా చేసేది ప్రభుత్వం, ఇప్పుడు కాంట్రాక్టర్లకే కేటాయించడం ద్వారా దోపిడీ జరుగుతోందని ఆరోపించారు. వీరు కేంద్ర బొగ్గు మంత్రి కిషన్ రెడ్డి ఎందుకు స్పందించలేదని, సంబంధిత అధికారులను, కాంగ్రెస్ పెద్దలను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు.కార్యక్రమంలో టీబీజీకెఎస్ రాష్ట్ర నాయకులు మాదాసి రామమూర్తి, నూనె కొమురయ్య, పర్లపల్లి రవి, వడ్డేపల్లి శంకర్, నడిపల్లి అభిషేక్ రావు, చెల్పూరి సతీష్, పొలాడి శ్రీనివాసరావు, మోదం పల్లి రాజేశం, వాసర్ల జోసెఫ్, కవితా సరోజన, తోట వేణు, చిరంజీవి, నూతి తిరుపతి, తోకల రమేష్, జనగాం మల్లేష్, ఉపులేటి తిరుపతి, మీస రాజు, మురళీకృష్ణ రాజు, ఆరిఫ్, కొప్పుల శ్రీనివాస్, రవీందర్, కరట రాములు, దేవేందర్ మల్లారెడ్డి, వేణు ప్రసాద్, కుమార్ సుకుమార్, శ్రీకాంత్ ప్రసాద్, ఎండి మజార్, మధు, సందీప్, వేణు సుకుమార్ పాల్గొన్నారు.



# విశ్రాంత ఉద్యోగుల కంటి పరీక్షలు



**సత్తుపల్లి జనవరి21(ప్రజా జ్యోతి)** సత్తుపల్లి పట్టణ పరిధిలోగల తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల సంఘ భవనంలో ఉచిత కంటి పరీక్షలు నిర్వహించారు. బుధవారం జరిగిన ఈ కార్యాలయంలో శరత్ ఐ మాక్స్ విజన్ ఖమ్మం ఆసుపత్రి వైద్య సిబ్బంది దేవేందర్, శ్రీకాంత్ లు ఇరవై మందికి కంటి పరీక్షలు నిర్వహించి, నలుగురికి శస్త్రచికిత్స అవసరమని గుర్తించినట్లు తెలిపారు. హెల్త్ కార్డుగల ఉద్యోగులు,పెన్షనర్లతో పాటు తెల్ల రేషన్ కార్డు గల వారికి ఉచిత శస్త్రచికిత్స నిర్వహిస్తామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో విశ్రాంత ఉద్యోగుల సంఘ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కేశవరెడ్డి, ప్రకాశరావు, గౌరవ అధ్యక్షులు, గౌరవ వర్కింగ్ ప్రెసిడెంట్ రామిశెట్టి సుబ్బారావు, అద్దంకి వెంకటరత్నం, ఇతర నాయకులు బూరుగు దాసు, సుందరయ్య, యోగానంద్, కమల కుమారి, మధుసూదన రాజు ఆదాము, యోహాను, సాంబశివరావు తదితరులు పాల్గొన్నారు.

## లైన్స్ క్లబ్ సేవలను
# అభినందించిన ఎంవిఐ జొన్నలగడ్డ

– లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో అల్పాహారం అప్పుడే చేసిన జొన్నలగడ్డ శ్రీనివాసరావు



**సత్తుపల్లి జనవరి21(ప్రజా జ్యోతి)** లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉచితంగా అల్పాహారం అందజేస్తున్న లైన్స్ క్లబ్ సేవలు అభినందనీయమని మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ జొన్నలగడ్డ శ్రీనివాసరావు అన్నారు. బుధవారం పట్టణంలో ని అల్పాహారం పంపిణీ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై,అల్పాహారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతిరోజు ఉదయం 7:30 నిమిషాలకు నిరుపేదల ఆకలి తీర్చటం ఎంతో భాగ్యం అని, 800 రోజుల నుంచి రోజుకి 150 మందికి అల్పాహారం అందించటం మామూలు విషయం కాదని, భవిష్యత్తులో ఇంకా మరిన్ని సేవలు చేసి ఇంకా మంచి పేరు తెచ్చుకోవాలని వారిని కొనియాడారు. మీల్స్ ఆన్ వీల్స్ కార్యక్రమం విజయవంతం అవుతుంది కాబట్టి సంతోషం వ్యక్తం చేశారు. ఈలాంటి కార్యక్రమానికి దాతగా సేవ చేయటం ఆనందంగా ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో లైన్స్ బాధ్యులు ఉన్నారు.

# భక్తుల ఇంటికే సమ్మక్క సారలమ్మ ప్రసాదం

– రూ. 299 రూపాయలకే ప్రసాదం పంపిణీ
– డిఎం లక్ష్మీనారాయణ



**సత్తుపల్లి జనవరి21(ప్రజా జ్యోతి)** కేవలం 299 రూపాయలకే భక్తుల ఇంటి వద్దకు సమ్మక్క సారలమ్మ ప్రసాదం (బంగారం) సత్తుపల్లి డిపో టి జే ఎస్ ఆర్ టి సి లాజిస్టిక్స్ ద్వారా అందించనున్నట్లు డిపో మేనేజర్ గురిజాల లక్ష్మీనారాయణ అన్నారు. బుధవారం డిపో మేనేజర్ కార్యాలయంలో మేడారం సమ్మక్క సారలమ్మ ప్రసాద పంపిణీ బ్రోచర్లను ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మేడారం వెళ్లలేని భక్తుల సౌకర్యార్థం టీజీఎస ర్టిసి భక్తుల ఇంటి వద్దకే నేరుగా కేవలం రూ..299 రూపాయలతో సమ్మక్క సారలమ్మ ప్రసాదాన్ని పంపిణీ చేయనున్నట్లు ఆయన వివరించారు. దేవాదాయ శాఖ సహకారంతో,అమ్మవార్ల ప్రసాదంతో పాటు దేవతల ఫోటో, పసుపు కుంకుమలు అందించనున్నట్లు ఆయన తెలిపారు. మేడారం బంగారాన్ని ఆన్లైన్లో ద్వారా కూడా బుకింగ్ చేసుకోవచ్చు అని అన్నారు. వెబ్సైట్ టి.జి.ఎస్.ఆర్.టి.సి లాజిస్టిక్స్. కో.ఇన్ ద్వారా బుకింగ్ చేసుకునే సదుపాయాన్ని కల్పించినట్లు డిపో మేనేజర్ తెలిపారు. మరిన్ని వివరాలకు 9154298585, 9154298594 సంప్రదించవచ్చునని ఆయన తెలిపారు. సత్తుపల్లి డిపో పరిధిలోని భక్తులందరూ ఈ సదా అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని లక్ష్మీనారాయణ భక్తులను కోరారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ మేనేజర్ పి ప్రవీణ్ కుమార్, డిపో మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్ ఎస్కె మునీర్ పాషా, అకౌంటెంట్ హుస్సేన్, డిసి గురవయ్య, సీనియర్ అసిస్టెంట్ బాబురావు, వి. బి. వో ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

# 1 హెచ్‌పి బోరు మోటర్
# ఆలయానికి విరాళంగా సర్పంచ్, ఉప సర్పంచ్



**రఘునాథపాలెం ప్రజా జ్యోతి** ఖమ్మం జిల్లా రఘునాదపాలెం మండలం హరియాతండా గ్రామపంచాయితీలో జెత్యతండా గ్రామములో నిర్మాణం లో ఉన్న శ్రీ అభయ అంజనేయ స్వామి ఆలయంల నీటి సరఫరా వంటి అవసరాలకు త్రాగునీరు సదుపాయం లేక ఇబ్బంది పడుతున్న భక్తులకు ఇబ్బంది కలిగే విధంగా లేకుండా అలయానికి గ్రామపంచాయితీ సర్పంచ్ బానోతు స్వాతి రమేష్,ఉపసర్పంచ్ బానోతు శ్రీను విరాళంగా 35వేల రూపాయలు 1 హెచ్, పి, మోటరు ఇప్పించి, మోటరు ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్, ఉపసర్పంచ్ మాట్లాడుతూ. గ్రామ అభివృద్ధికోసం నిరంతరం కృషి చేస్తామని గ్రామ అభివృద్దె మా ధ్యేయంగా పనిచేస్తామని, యల్ల వేళలా గ్రామస్థులకు అందుబాటులో ఉంటామని గ్రామప్రజలకు భరోసా ఇచ్చారు. బోరు మోటర్ ఇప్పించడం పట్ల చేసిన మంచిపనికి గ్రామస్థులు హర్శం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బానోతు నాగులు గాంధీ,శ్రీను,సురేష్ మంగీలాల్,రమేష్ గ్రామప్రజలు పాల్గొన్నారు.

# మండల క్లస్టర్ సీఎం కప్ కార్యక్రమంను ప్రారంభం





**రఘునాథపాలెం : ప్రజా జ్యోతి** తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టత్మాకంగా తీసుకున్న సీఎం కప్ కార్యక్రమం మంచుకొండ క్లస్టర్ కార్యక్రమం మంచుకొండ ప్రభుత్వ పాఠశాల లో ప్రారంభం అయ్యాయి ఈ కార్యక్రమం లో మంచుకొండ సర్పంచ్ శంకర్ నాయక్, పువ్వాడ నగర్ సర్పంచ్ షేక్ సిద్దిక్ ఇరు గ్రామాల కార్యదర్శిలు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు ప్రారంభించారు. ఈ సందర్బంగా సర్పంచ్ షేక్ సిద్దిక్ మాట్లాడుతూ క్రీడలు ఆడడం వల్లను ఆరోగ్యాన్ని మెరుగు పరుచుకోవచ్చని, క్రీడలతో పాటు చదువు ను మంచి చదవాలని తెలిపారు. ఈ సందర్భంగా పాల్గొంటున్నారు ప్రతి వక్కరికి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా పువ్వాడ నగర్ గ్రామం నుండి ఈ కార్యక్రమం లో పాల్గొననున్న టీం ను సర్పంచ్ షేక్ సిద్దిక్ అభినందనలు తెలిపి గ్రామానికి క్రీడా రంగం లో మంచి పేరు తీసుకుని రావాలని తెలిపారు..

## జిల్లాలోని అన్ని మున్సిపాలిటీలను
# కైవసం చేసుకోవాలి: నూతి సత్యనారాయణ గౌడ్



**ఖమ్మం ప్రతినిధి ప్రజాజ్యోతి** జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో జరిగిన సమావేశంలో జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్ మాట్లాడుతూ మన జిల్లాలోని మున్సిపాలిటీ ఎన్నికల కొరకు తెలంగాణ రాష్ట్ర అటవీ,దేవాదాయశాఖ మంత్రి వర్యులు కొండా సురేఖ ని ఖమ్మం పార్లమెంటరీ ఇంచార్జిగా పార్టీ అధిష్టానం నియమించారని,అదే విధంగా బుధవారం జరిగిన టి పి సి సి జూమ్ మీటింగ్ లో టి పి సి సి అధ్యక్షులు మహేష్ గౌడ్ మాట్లాడుతూ మున్సిపల్ ఎన్నికల కొరకు ఇంచార్జిలను నియమించామని అట్టి కమిటీలో జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు కన్వీనర్ గా ఉంటారని తెలిపారని,జిల్లా లోని మున్సిపల్ పరిధిలోని నాయకులు,కార్యకర్తలు,అభిమానులు నియజకవర్గ శాసనసభ సభ్యుల సహకారంతో సూచన మేరకు సమావేశమై తద్వారా కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు న్యాయం జరిగే విధంగా అందరు కలిసి కట్టుగా ఉండి జిల్లాలోని అన్ని మున్సిపాలిటీలలో విజయకేతనం ఎగురవేయాలని కోరారు.

## చీఫ్ మినిస్టర్ కప్
# పోటీలను ప్రారంభించిన ఎమ్మెల్యే రాగమయి





**సత్తుపల్లి జనవరి21(ప్రజా జ్యోతి)** మండల పరిధిలోని రుద్రాక్ష పల్లి,కాకర్లపల్లి,బుగ్గపాడు, రేగళ్లపాడు,కిష్టారం, చెరుకుపల్లి,గ్రామాలలో చీఫ్ మినిస్టర్ కప్ క్రీడా పోటీలను సత్తుపల్లి శాసన సభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ బుధవారం ప్రారంభించారు. అనంతరం టాస్ వేసి కాసేపు క్రీడాకారులతో పరిచయం చేసుకొని,వాలీబాల్ ఆడినారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం సీఎం రేవంత్ రెడ్డి పల్లెల నుంచి ప్రపంచ విజేతలుగా నిలవడానికి తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వ పాఠశాలను ఇటువంటి మంచి క్రీడాకారము ప్రవేశపెడుతున్నందుకు ఆయనకు ధన్యవాదాలు తెలియజేశారు. ఇలాంటి అవకాశం క్రీడాకారులకు పాఠశాల విద్యార్థిని విద్యార్థులకు, గ్రామ యువతకు,చక్కని అవకాశం అని ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరు వినియోగించుకొని విజేతగా మంచి క్రీడాకారులుగా ఉన్నత స్థాయికి ఎదగాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు క్రీడాకారులు కార్యకర్తలు ఉన్నారు.

# గురుకులాలలో ప్రవేశాలకై దరఖాస్తు గడువు పెంపు



**పాల్వంచ: కొత్తగూడెం కలెక్టరేట్: జనవరి 21: ప్రజాజ్యోతి** గురుకుల విద్యాలయాలలో 5వ తరగతి , 6 నుండి 9వ తరగతి వరకు బ్యాక్ లాగ్ వెకెన్సీ ప్రవేశాలకై నిర్వహించనున్న టి జి వి , సి ఈ టి-- 2026 పరీక్షకు సంబంధించి ఆన్లైన్ దరఖాస్తుల గడువును 25-01-2026 వరకు పొడిగించడం జరిగిందనీ , ఇప్పటివరకు వివిధ కారణాల వల్ల దరఖాస్తు చేసుకోలేని విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని, గడువు లోపల ఆన్లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని కిన్నెరసాని గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ శ్రీ.ఎస్ . శ్యామ్ కుమార్ బుధవారం తెలిపారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని ఈ నిర్ణయం తీసుకోవడం జరిగిందని, రాష్ట్రవ్యాప్తంగా ఉన్న గురుకుల పాఠశాలల్లో ఈ ప్రవేశ పరీక్ష ద్వారా విద్యార్థులకు ఉచిత నాణ్యమైన విద్య, వసతి , భోజన సదుపాయాలు పాఠ్య పుస్తకాలు, యూనిఫాం క్రమశిక్షణతో కూడిన ఉత్తమ విద్యా , మంచి వాతావరణంలో హాస్టల్ వసతి, పోటీ పరీక్షలకు అవసరమైన మార్గదర్శకత్వం అందించబడతాయని, అర్హత కలిగిన గిరిజన విద్యార్థులు తప్పనిసరిగా ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరుతున్నామని. దరఖాస్తులు ఆన్లైన్ విధానంలో మాత్రమే స్వీకరించబడతాయని, క్రింద తెలిపిన వెబ్సైట్ లో దరఖాస్తు పెట్టుకోవాలని సూచించారు....వెబ్‌సైట్: https://tgcet.cgg.gov.in ఈ సందర్భంగా వివిధ మండలాల పరిధిలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు ఈ సమాచారాన్ని విద్యార్థులకు విస్తృతంగా తెలియజేసి, ఎక్కువ మంది గిరిజన విద్యార్థులు దరఖాస్తు చేసుకునేలా ప్రోత్సహించాలని ప్రిన్సిపాల్ శ్యామ్ కుమార్ కోరారు

## స్వచ్ఛత, హరితంలో
# మోరంపల్లి బంజర్ పాఠశాలకు అవార్డు



**బూర్గంపహాడ్, జనవరి 21, (ప్రజా జ్యోతి):** స్వచ్ఛత మరియు హరిత విద్యాలయ కార్యక్రమంలో భాగంగా జిల్లాస్థాయిలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన మోరంపల్లి బంజర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు ప్రతిష్టాత్మక అవార్డు దక్కింది. బుధవారం పాఠశాల ప్రధానోపాధ్యాయులు లక్ష్మణరావు జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ చేతుల మీదుగా అవార్డును స్వీకరించారు. పాఠశాలలో పరిశుభ్రత,జలసంరక్షణ, పర్యావరణ పరిరక్షణ, హరిత కార్యక్రమాల అమలులో చూపిన నిబద్ధత, విద్యార్థుల్లో బాధ్యతాయుత దృక్పథాన్ని పెంపొందించడంలో చేసిన కృషికి ఈ గుర్తింపు లభించిందని అధికారులు తెలిపారు. పాఠశాల ప్రాంగణంలో మొక్కల పెంపకం, స్వచ్ఛతపై అవగాహన కార్యక్రమాలు, విద్యార్థుల చురుకైన భాగస్వామ్యం అభినందనీయమని కలెక్టర్ ప్రశంసించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు లక్ష్మణరావు గారు మాట్లాడుతూ, ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు, తల్లిదండ్రుల సమిష్టి సహకారంతోనే ఈ అవార్డు సాధ్యమైందని తెలిపారు. భవిష్యత్తులో మరిన్ని వినూత్న కార్యక్రమాలతో పాఠశాలను ఆదర్శంగా నిలుపుతామని అన్నారు. ఈ ఘనతతో మోరంపల్లి బంజర్ గ్రామంతో పాటు జిల్లా విద్యారంగంలో ప్రత్యేక గుర్తింపు పొందిందని స్థానికులు హర్షం వ్యక్తం చేశారు.

# గణతంత్ర దినోత్సవ వేడుకలకు విస్తృత ఏర్పాట్లు చేయాలి

– జిల్లా కలెక్టర్ జితేష్ పాటిల్



**పాల్వంచ: కొత్తగూడెం కలెక్టరేట్: జనవరి 21: ప్రజా జ్యోతి** 77 వ గణతంత్ర దినోత్సవ వేడుకలను పురస్కరించుకుని అన్ని ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ అధికారులను ఆదేశించారు. బుధవారం ఐ డి ఓ సి కార్యాలయం సమావేశ మందిరం లో అదనపు కలెక్టర్ డి. వేణుగోపాల్ తో కలసి అన్ని శాఖల అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. కొత్తగూడెం ప్రగతి మైదానంలో జరిగే రిపబ్లిక్ డే వేడుక సందర్భంగా చేపట్టాల్సిన కార్యక్రమాల గురించి ఆయా శాఖల వారీగా అధికారులకు పలు సూచనలు చేశారు,. ఎలాంటి లోటుపాట్లకు తావులేకుండా ఘనంగా వేడుకలు జరిగేలా ఆయా శాఖలు సమన్వయంతో పని చేయాలని సూచించారు. వివిధ వర్గాల వారి కోసం ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు ప్రతిబింబించేలా సమగ్ర వివరాలతో జిల్లా ప్రగతి నివేదిక రూపొందించాలని ఆదేశించారు. ఉత్తమ ఉద్యోగులకు ప్రశంసాపత్రాలు అందించేందుకు గాను శాఖల వారీగా పరిమితితో కూడిన ప్రతిపాదనలు పంపించాలని అన్నారు. సమర్ధవంతంగా విధులు నిర్వహించిన సిబ్బందికి ప్రాధాన్యతనిస్తూ పేర్లను ప్రతిపాదనల రూపంలో సిఫార్సు చేయాలని అధికారులకు సూచించారు. గణతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా దేశభక్తిని చాటేలా ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల విద్యార్థులచే సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేయాలని జిల్లా విద్యా శాఖ అధికారికి సూచించారు. ప్రథమ చికిత్స కిట్ అందుబాటులో ఉంచాలని వైద్య శాఖ అధికారులను ఆదేశించారు. ఫైర్ ఇంజెన్ అందుబాటులో ఉండాలని ఫైర్ శాఖ అధికారిని ఆదేశించారు. ఎలాంటి సమస్యలు తలెత్తకుండా ప్రోటోకాల్ ను పాటిస్తూ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించాలన్నారు. ఈ సమావేశం లో అన్ని శాఖల అధికారులు పాల్గొన్నారు.

## ప్రతి ఇంటికి
# త్రాగునీరు అందించడమే లక్ష్యం

జల్ శక్తి అంకల్‌ను పకడ్బందీగా అమలు చేయాలి
– జిల్లా కలెక్టర్ జితేష్ పాటిల్






**పాల్వంచ, కొత్తగూడెం కలెక్టరేట్, జనవరి 21,ప్రజా జ్యోతి** ప్రతి ఇంటికి నాణ్యమైన త్రాగునీరు అందించడమే లక్ష్యంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ప్రతిష్టాత్మక జల్ జీవన్ మిషన్ కార్యక్రమంలో భాగంగా "జల్ శక్తి అంకల్" ప్రత్యేక కార్యక్రమాన్ని రూపొందించడం జరిగిందని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ తెలిపారు. బుధవారం ఐడీఓసీ కార్యాలయంలోని కలెక్టర్ ఛాంబర్ లో జిల్లా స్థాయి త్రాగునీటి సరఫరా పర్యవేక్షణ కమిటీ సమావేశాన్ని జిల్లా కలెక్టర్ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఫిబ్రవరి 1వ తేదీ నుండి 20 రోజులపాటు ప్రత్యేక కార్యాచరణగా జల్ శక్తి అంకల్ కార్యక్రమాన్ని అమలు చేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమం ద్వారా ప్రతి ఇంటికి త్రాగునీటి సరఫరాలో ఉన్న లోపాలను గుర్తించి, వెంటనే పరిష్కరించేలా కార్యాచరణ రూపొందించామని చెప్పారు. ఈ కార్యక్రమాన్ని సమర్థవంతంగా అమలు చేయడానికి గ్రామ, మండల స్థాయిలలో ప్రత్యేక కమిటీలను ఏర్పాటు చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. జిల్లా వ్యాప్తంగా ఉన్న అంగన్వాడీ కేంద్రాలు, ప్రభుత్వ పాఠశాలల్లో త్రాగునీటి సరఫరా పరిస్థితిని పరిశీలించి, ఎక్కడైనా సమస్యలు ఉన్నట్లయితే తక్షణమే గుర్తించి సమగ్ర నివేదికలు సమర్పించాలని సూచించారు. జిల్లా వ్యాప్తంగా నీటి ఎద్దడి ఉన్న ప్రాంతాలను గుర్తించి, వివరాలతో కూడిన నివేదికలు తయారు చేయాలని ఆదేశించారు. త్రాగునీటి సమస్య పరిష్కారానికి అవసరమైన చోట కొత్త వాటర్ ట్యాంకుల నిర్మాణం, మరమ్మత్తులు, అదనపు వనరుల ఏర్పాటు కోసం ప్రతిపాదనలు సమర్పించాలని తెలిపారు. ప్రజలకు నీటి వృధా నివారణపై విస్తృత స్థాయిలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని కలెక్టర్ సూచించారు. రహదారుల వెంట, పైపులైన్ల ద్వారా జరుగుతున్న నీటి లీకేజీలను వెంటనే గుర్తించి మరమ్మత్తులు చేపట్టాలని ఆదేశించారు. రానున్న వేసవి కాలంలో నీటి ఎద్దడి తలెత్తకుండా ముందస్తు కార్యాచరణ రూపొందించి, త్రాగునీటి సమస్యలు ఉత్పన్నం కాకుండా సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో ప్రణాళికాబద్ధంగా పనిచేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు, ఈ సమావేశంలో విద్యాశాఖ అధికారి నాగలక్ష్మి, మిషన్ భగీరథ ఈఈలు, తిరుమలేష్, నళిని, జిల్లా పంచాయతీ అధికారి సుధీర్, మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారి స్వర్ణలత లెనినా అదనపు డిఆర్డిఓ రవి, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# స్వచ్ఛత పచ్చదనానికి గుర్తింపు

బుడ్డగూడెం పాఠశాలకు జిల్లా స్థాయి ప్రథమ బహుమతి



**కొత్తగూడెం, జనవరి 21. ప్రజాజ్యోతి :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో 2025 - 26 విద్యా సంవత్సరానికి గాను నిర్వహించిన స్వచ్ఛ - హరిత విద్యాలయ రేటింగ్ కార్యక్రమంలో బూర్గంపాడు మండలంలోని ఎంపీపీ ఎస్ బుడ్డగూడెం పాఠశాల విశేష ప్రతిభ కనబరిచి జిల్లా స్థాయిలో ప్రథమ అవార్డును కైవసం చేసుకుంది. ప్రాథమిక పాఠశాలల విభాగంలో ఉత్తమ పాఠశాలగా ఎంపికైన బుడ్డగూడెం పాఠశాలకు జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ జిల్లా కేంద్రంలోని ఆనందగని పాఠశాల ప్రాంగణంలో నిర్వహించిన కార్యక్రమంలో అవార్డును అందజేశారు. పాఠశాల పరిసరాల పరిశుభ్రత, విస్తృత పచ్చదనం, పర్యావరణ పరిరక్షణ చర్యలు, విద్యార్థుల్లో స్వచ్ఛతపై అవగాహన పెంపొందించడంలో పాఠశాల చేసిన కృషిని పరిగణనలోకి తీసుకుని ఈ అవార్డును ప్రకటించినట్లు అధికారులు తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా అధికారులు పాఠశాల ఉపాధ్యాయ బృందాన్ని అభినందించగా, విద్యార్థులు ఆనందం వ్యక్తం చేశారు. స్వచ్ఛత, పర్యావరణ పరిరక్షణలో బుడ్డగూడెం పాఠశాల ఇతర పాఠశాలలకు ఆదర్శంగా నిలుస్తోందని అధికారులు ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో పినపాక పట్టణ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు ఉషారాణి, బుడ్డగూడెం పాఠశాల ప్రధానోపాధ్యాయులు టి. ఈశ్వర్, ఉపాధ్యాయులు మధుతో పాటు ఇతర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# ఐరోపా దేశాల తీరుపై ట్రంప్ అసహనం

మొదటిపేజీ తరువాయి..

రెండేళ్ల క్రితం మాది నిర్జీవ ఆర్థిక వ్యవస్థగా ఉండేది. ఇప్పుడు మళ్లీ సజీవంగా మారింది. ఐరోపాలో కొన్ని ప్రాంతాలకు ఇంకా గుర్తింపు లేదు. ఈ ఖండం అంటే నాకు చాలా ఇష్టం. కానీ, అది సరైన దిశలో వెళ్లడం లేదు. గతంలో జరిగిన నష్టాలను పునరుద్ధరించుకునేందుకు విదేశాలపై సుంకాలు పెంచుతున్నాం. ఇప్పటికే చాలా వాణిజ్య ఒప్పందాలు కుదుర్చుకున్నాం అని వివరించారు. అమెరికా వృద్ధిపథంలో దూసుకెళ్తోంది. ఎంతో కాలం వెనెజువెలా కూడా అద్భుతంగా ఉండేది. కానీ, సొంత విధానాలతో వాళ్లకు వాళ్లే నాశనం చేసుకున్నారు. దాడి తర్వాత మాతో డీల్ కుదుర్చుకున్నారు. విండ్‌మిల్స్‌ను తయారు చేసి ఐరోపాకు అమ్ముతున్న చైనా భారీగా లాభాలు పొందుతోంది. పక్షులకు హాని కలిగించే, ప్రకృతిని నాశనం చేసే వాటిని తెలివితక్కువ వారే కొంటారు. ఎనర్జీతో నగదు సంపాదించుకోవాలి కానీ కోల్పోకూడదు అని ట్రంప్ హితవు పలికారు. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తన సామ్రాజ్యవాద ధోరణిని కొనసాగిస్తున్నారు. ఇటీవలే వెనిజువెలా అధ్యక్షుడిని కిడ్నాప్ చేసి.. అక్కడి ప్రభుత్వాన్ని తన గుప్పిట్లోకి తెచ్చుకున్న ట్రంప్.. ఈసారి దావోస్ సదస్సులో గ్రీన్‌లాండ్‌ను హస్తగతం చేసుకుంటామని తేల్చి చెప్పారు. ప్రపంచ నేతల ముందే తాము మంచుముక్కను మాత్రమే అడుగుతున్నామని, అది కూడా గ్రీన్‌లాండ్‌కు రక్షణకోసమేనని ఆయన అన్నారు. అంతేకాదు ప్రపంచ ఆర్థిక సదస్సు సాక్షిగా 'భారత్, పాకిస్థాన్ యుద్ధాన్ని నేనే ఆపాను' అని ట్రంప్ పాత పాటే మళ్లీ పాడారు. ఈ ప్రపంచంలో గ్రీన్‌లాండ్‌ను సురక్షింతంగా చూసుకోగల దేశం అమెరికా మాత్రమే. వ్యూహాత్మక స్థావరమైన ఈ దేశాన్ని మేము కొనేందుకు సిద్దంగా ఉన్నాం. మా ప్రతిపాదనకు అవును, కాదు అని ఎంతమంది చెబుతారు. ఏదిఏమైనా అమెరికా మాత్రం గ్రీన్‌లాండ్‌ను వదులుకోదు. ఇక నాటోకు మేము చాలా నిధులు ఇస్తున్నాం. కానీ, బదులుగా మెరికాకు ఏమాత్రం లబ్ది చేకూరడం లేదు. యూరప్ సరైన మార్గంలో వెళ్లడం లేదు. కానీ, యూరప్ సంరక్షణకు అమెరికా ఎల్లప్పుడూ ప్రాధాన్యమిస్తుంది. అయితే.. వామపక్ష విధానాల కారణంగా యూరప్ శక్తిసామర్ధ్యాలు దారుణంగా తగ్గిపోయాయి. గ్రీన్ ఎనర్జీ, భారీగా వలసలు.. ఆ ప్రాంతాన్ని ఘోరంగా దెబ్బతీశాయి' అని ట్రంప్ వెల్లడించారు.

## దావోస్ వేదికపై చిరు ప్రత్యక్షం

మొదటిపేజీ తరువాయి..

చిరంజీవి పాల్గొన్నారు. చిరంజీవి తన కుటుంబంతో కలిసి విహారయాత్ర కోసం స్విట్జర్లాండ్‌కు వెళ్లారు. ఈ సమయంలోనే దావోస్ లో ప్రపంచ ఆర్థిక సదస్సు జరుగుతుండటంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి.. చిరంజీవిని అక్కడికి ఆహ్వానించారు. చిరంజీవి ఆ దేశంలోని జ్యూరిక్‌లో ఉన్నారని తెలుసుకున్న ముఖ్యమంత్రి.. సదస్సుకు రావాలని ఆహ్వానించడంతో ఆయన కూడా హాజరయ్యారు. సదస్సు వేదికపై ఆవిష్కరించిన తెలంగాణ రైజింగ్–2047 విజన్ డాక్యుమెంట్ ను చిరంజీవి చూశారు. అంతర్జాతీయ వేదికపై తెలంగాణ అభివృద్ధి దృక్పథాన్ని ఈ డాక్యుమెంట్ ప్రతిబింబించింది. అనంతరం చిరంజీవితో రేవంత్ మాట్లాడుతూ ..కుటుంబసభ్యులతో కలిసి 'మన శంకరవరప్రసాద్ గారు' సినిమా చూశానని.. ఎంతో ఆస్వాదించానని తెలిపారు. ఈ సందర్భంగా చిరంజీవికి సిఎం అభినందనలు తెలిపారు.

# మున్సిపల్ ఎన్నికలకు జాగృతి దూరం

మొదటిపేజీ తరువాయి..

చేరుతుందనే నమ్మకం తనకు లేదన్నారు. తనలాంటి బాధితులకు న్యాయం జరిగే అవకాశం లేదని చెప్పారు. కావాలనే హరీశ్‌రావుకు సిట్ నోటీసులు ఇచ్చి డైవర్షన్ చేస్తున్నారన్నారు. ఫోన్ ట్యాపింగ్ కేసుకు సంబంధించి కీలక వ్యాఖ్యలు చేశారు. గుంపు మేస్త్రీ, గుంట నక్క కలిసే ఉన్నారంటూ విమర్శించారు. ఫోన్ ట్యాపింగ్ పేరుతో డ్రామా మొదలుపెట్టారని ఆరోపించారు. మున్సిపల్ ఎన్నికల సమయంలోనే ఎందుకు విచారణ చేపట్టారని ఆమె ప్రశ్నించారు. ఫోన్ ట్యాపింగ్ ఇప్పట్లో తుది దశకు చేరుతుందని తాను అనుకోవడంలేదని ఆమె చెప్పారు. విచారణ వల్ల తనలాంటి బాధితులకు న్యాయం జరుగుతుందని భావించటంలేదని కవిత అన్నారు. పొలిటికల్ పవర్ బలహీన వర్గాలకు వచ్చినప్పుడే ఆ సమాజం బాగుపడుతుందన్నారు. చాలామంది ఎన్నికల్లో పోటీచేస్తామని అడుగుతున్నారని.. కానీ జాగృతి పూర్తిస్థాయి రాజకీయ పార్టీ కాలేదని వెల్లడించారు. యువత, మహిళలు ఎక్కడ పోటీచేసినా జాగృతి మద్దతిస్తుందని ఆమె స్పష్టం చేశారు. బీఆర్ఎస్, కాంగ్రెస్ నేతలు బీసీలను మభ్యపెడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. మున్సిపల్ ఎన్నికల్లో బీసీలకు 42 శాతం వాటా ఇవ్వకుండానే ప్రభుత్వం ఎన్నికలకు వెళుతోందని విమర్శించారు. జిల్లాల పునర్విభజన ఎప్పుడు జరిగినా సికింద్రాబాద్‌ను జిల్లా చేయాల్సిందేనని కవిత డిమాండ్ చేశారు. పీవీ.నరసింహారావు పేరు ఏదో ఒక జిల్లాకు పెట్టాలని కూడా కవిత కోరారు.కొత్త జిల్లాల ఏర్పాటుతో ఉద్యోగులు, యువతకు నష్టం జరిగిందని కవిత విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక ఐదు శాతం ఓపెన్ కోటాను నాన్ లోకల్‌గా మార్చడంతో రాష్ట్ర యువతకు నష్టం జరుగుతోందని తెలిపారు. జాగృతి తరఫున అధ్యయనం చేస్తున్నామని.. జిల్లాల పునర్విభజన కమిషన్ ఏర్పాటు చేస్తే నివేదిక ఇస్తామని తెలిపారు. కొత్త పార్టీ ఏర్పాటు కసరత్తు వేగంగా జరుగుతోందని.. జీహెచ్ఎంసీ ఎన్నికల నాటికి పక్రియ పూర్తవుతుందో లేదో చూడాలని కవిత అన్నారు. ఎన్నికల కమిషన్ వద్ద కూడా అడ్డంకులు సృష్టించే అవకాశం లేకపోలేదని తెలిపారు. పార్టీకి ఇంకా ఏ పేరు అనుకోలేదని.. తెలంగాణ రాష్ట్ర జాగృతి సమితి అని కొందరు సూచించారన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో ఏ అంశానికి కూడా న్యాయం చేస్తారన్న నమ్మకం తనకు లేదని అన్నారు. నైని బొగ్గు గని అంశం కంటే సింగరేణికి కొత్త బొగ్గు గనులు వచ్చేలా చూడాలని డిమాండ్ చేశారు. సింగరేణిలో సైట్ విజిటింగ్ సర్టిఫికెట్ విధానం ఎప్పటి నుంచో ఉందని.. కాంగ్రెస్ వచ్చిన తర్వాత దాన్ని ప్రధాన నిబంధనగా పెట్టారని.. కొంత మందికి మాత్రమే సెలెక్టివ్‌గా ఇస్తున్నారని తెలిపారు. విచారణ చేయించాల్సిన కాంగ్రెస్ నేతలు లేఖ రాయాలని కోరడం విడ్డూరంగా ఉందని అన్నారు. జాగృతి అధికారంలోకి వచ్చిన తర్వాత.. 2014 నుంచి సమగ్ర విచారణ చేస్తామని తెలిపారు.గతంలో సర్పంచ్‌లను కలవని వారు ఇప్పుడు వారితో కలిసి ఫోటోలు దిగుతున్నారని.. ఇది సంతోషించదగ్గ విషయమన్నారు .

# అర్హులైన ప్రతి పేదవాడికి సొం త ఇల్లు కల్పించడమే ప్రభుత్వ లక్ష్యం

## నూతన గృహాన్ని ప్రారంభించి న రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క

## దంతన్ పల్లిలో వైభవంగా గృ హా ప్రవేశ మహోత్సవం

ఆదిలాబాద్ బ్యూరో, జనవరి 21, (ప్రజా జ్యోతి):





ఆరుగులైన ప్రతి పేదవాడికి అంత ఇల్లు కల్పించడమే ప్రభు త్వ లక్ష్యమని తెలంగా ణరాష్ట్ర ఉప ముఖ్యమంత్రి బట్టి బట్టి విక్రమార్క స్పష్టం చేశారు. ఆది లాబాద్ జిల్లా ఉట్నూర్ మండ ల పరిధిలోని దంతన్‌పల్లి గ్రా మంలో బుధవారం పండుగ వాతావరణం నెలకొంది. గ్రా మానికి చెందిన లింగంపెల్లితా రమ్మ నూతనంగా నిర్మించుకు న్న ఇందిరమ్మ గృహానికి నిర్వ హించిన గృహ ప్రవేశ మహో త్సవం అత్యంత వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమానికి రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మ ల్లు భట్టి విక్రమార్క ముఖ్య అ తిథిగా హాజరై, నూతన గృహా న్ని ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా గృహ యజ మాని తారమ్మను పట్టు చీర అందించి సత్కరించారు. ఈ సందర్భంగా ఉప ముఖ్యమం త్రి మాట్లాడుతూ, అర్హులైన ప్ర తి నిరుపేదకు సొంత ఇల్లు క ల్పించడమే ప్రభుత్వ ప్రధాన ల క్ష్యం అని స్పష్టం చేశారు. గతం లో ఇచ్చిన హామీ మేరకు రా ష్ట్రవ్యాప్తంగా 4 లక్షల 50 వేల ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేశామని, ప్రతి నియోజక వ ర్గానికి 3,500 ఇళ్ల చొప్పున కే టాయించామని తెలిపారు. ప్ర త్యేకంగా ఆదిలాబాద్ జిల్లా అ భివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందని పేర్కొంటూ, ఇప్పటి వ రకు జిల్లాకు రూ.150 కోట్ల ని ధులను మంజూరు చేసినట్లు వెల్లడించారు.





ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలను వేగవంతం చే స్తూ, పనుల పురోగతిని బట్టి వారం వారం లబ్ధిదారుల ఖా తాల్లో నేరుగా నిధులు జమ చేస్తున్నామని తెలిపారు. ఇంది రమ్మ ఇళ్ల మంజూరు ఒక నిరం తర ప్రక్రియగా కొనసాగుతుంద ని, అర్హులైన ప్రతి ఒక్కరికీ దశ లవారీగా ఇళ్లు మంజూరు చే స్తామని భరోసా ఇచ్చారు. ఈ సందర్భంగా ప్రజలందరికీ నూ తన సంవత్సర, సంక్రాంతి శు భాకాంక్షలు తెలియజేశారు. అంతకుముందు గ్రామానికి చే రుకున్న ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్కకు, మం త్రి లక్ష్మణ్, ఎమ్మెల్యే వెడ్మ బొ జ్జు పటేల్‌కు గ్రామస్తులు డప్పు వాయిద్యాలు, పూలతో ఘన స్వాగతం పలికారు. అనంత రం గ్రామంలోని డా. బి.ఆర్. అంబేద్కర్ విగ్రహానికి పూల మాలలు వేసి ఘనంగా నివా ళులర్పించారు. గృహ యజ మాని తారమ్మతో పాటు వారి కుటుంబ సభ్యులకు మంత్రు లు ప్రత్యేకంగా శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఉప ముఖ్యమంత్రి కి అంబేద్కర్ చిత్రపటాన్ని అందించి సత్క రించారు. ఈ కార్య క్రమంలో జిల్లా కలెక్టర్ రాజర్షి షా, ఎస్పీ అఖిల్ మహాజన్, ఐటీడీఏ పీవో యు వరాజ్ మర్మట్, సం బంధిత శా ఖల అధికారులు, ప్రజా ప్రతినిధులు, పెద్ద సంఖ్య లో గ్రామస్థులు పాల్గొన్నారు.

## 47 మంది కమిషనర్ల బదిలీ

మొదటిపేజీ తరువాయి..

ప్రభుత్వ ఆదేశాలను పాటించకపోతే క్రమశిక్షణా చర్యలు తప్పవని కూడా హెచ్చరించింది. ఎలక్షన్ కమిషన్ నిబంధనల మేరకు సొంత జిల్లాల్లో ఉ న్నవారిని, అలాగే ఒకే చోట మూడేళ్లు దాటిన వారిని మార్చేసినట్లు ప్రభుత్వ వర్గాలు చెబుతున్నాయి. బదిలీ అయిన వివరాలు ఇలా ఉన్నాయి. సి.వి.ఎన్. రాజు, మున్సిపల్ కమిషనర్ (గ్రేడ్-ఎంఎ), ఆదిలాబాద్ మున్సిపాలిటీ, ఉమా మహేశ్వర్ రావు, మున్సిపల్ కమిషనర్ (గ్రేడ్-ఎఎ), ప్రస్తుతం రామగుండం మున్సిపల్ కార్పొరేషన్‌లో సెక్రటరీగా పని చేస్తున్నారు., కె. సమ్మయ్య, సెక్షన్ ఆఫీసర్, సచివాలయం హుజురాబాద్ మున్సిపల్ కమిషనర్‌గా బదిలీ అయ్యారు. కీర్తి నాగరాజు, మున్సిపల్ కమిషనర్ (గ్రేడ్-ఎంఎ), చొప్పదండి మున్సిపాలిటీకి, టి. మనోహర్, మేనేజర్, రాయికల్ మున్సిపాలిటీలో మున్సిపల్ కమిషనర్‌గా విధులు.ఎ. శ్రీనివాసరావు, ఎంపీడీఓ, ఎదులాపురం మున్సిపాలిటీలో మున్సిపల్ కమిషనర్‌గా విధులు.ఎం. రామదుర్గ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ (గ్రేడ్-ఎఎ), హాలియా మున్సిపాలిటీ.నజీబ్, మేనేజర్, భూత్పూర్ మున్సిపాలిటీలో మున్సిపల్ కమిషనర్‌గా (ఓడీ ప్రాతిపదికన).నాగరాజు, మున్సిపల్ కమిషనర్ (గ్రేడ్-ఎంఎ), అమర్చింత మున్సిపాలిటీ.కె. సంపత్ కుమార్, మున్సిపల్ కమిషనర్ (గ్రేడ్-ఎంఎ), మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్.టి. రమేష్, మేనేజర్, బెల్లంపల్లి మున్సిపాలిటీలో మున్సిపల్ కమిషనర్‌జె. సంపత్, మున్సిపల్ కమిషనర్ (గ్రేడ్-ఎంఎ), ములుగు మున్సిపాలిటీ.ఎం. రామచంద్రరావు, ఎంపీఓ, కల్లూరు మున్సిపాలిటీ మున్సిపల్ కమిషనర్‌గా (ఓడీ ప్రాతిపదికన). ఎం. మునావర్ అలీ, మున్సిపల్ కమిషనర్ (గ్రేడ్-ఎంఎ), తిరుమలగిరి మున్సిపాలిటీ.జి. రాజు, మున్సిపల్ కమిషనర్ (గ్రేడ్-ఎఎ), క్యాతనపల్లి మున్సిపాలిటీ.పి. చంద్రశేఖర్ రావు, మున్సిపల్ కమిషనర్ (గ్రేడ్-ఎఎ), కొల్లాపూర్ మున్సిపాలిటీకి బదిలీ అయ్యారు.

# రాజకీయ ప్రయోగశాలగా సింగరేణి

మొదటిపేజీ తరువాయి..

ఉత్పత్తిలో సింగరేణి కీలకపాత్ర పోషిస్తోందని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి అన్నారు. అయితే, తెలంగాణ వచ్చాక సింగరేణికి ఇబ్బందులు ఎదురవుతున్నాయని చెప్పారు. సింగరేణి విషయంలో వివాదం నెలకొన్న నేపథ్యంలో ఆయన మీడియాతో మాట్లాడారు. బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలు సింగరేణిని అన్ని రకాలుగా విధ్వంసం చేశాయని ఆరోపించారు. నైనీ కోల్ బ్లాక్ విషయంలో బీఆర్ఎస్ బాటలోనే కాంగ్రెస్ వెళ్తోందని విమర్శించారు. సింగరేణి రాజకీయ ప్రయోగశాలగా మారిందన్నారు. బీఆర్ఎస్ హయాంలో అనేక రకాల అక్రమాలు జరిగాయి. రాష్ట్ర విద్యుత్ సంస్థలకు విద్యుత్ కోసం తెలంగాణకు నైనీ కోల్ బ్లాక్ కేటాయించారు. దానికి కేంద్రం నుంచి అన్ని రకాల సహాయ



సహకారాలున్నాయి. గతంలో నైనీ కోల్ బ్లాక్ టెండర్ల పక్రియలో సీఎం జోక్యం చేసుకొని రద్దు చేశారు. సింగరేణి మైనింగ్‌కు ముందుకొస్తే బీఆర్ఎస్ ప్రైవేటు సంస్థకు కట్టబెట్టిందన్నారు. బొగ్గు గనుల కొరత ఉ ందని తెలిసి ప్రైవేటు వ్యక్తులకు ఎలా ఇస్తారని కిషన్ రెడ్డి ప్రశ్నించారు. సింగరేణి, నైనీ కోల్ బ్లాక్ అక్రమాలపై చర్చ జరగాలని, సీబీఐ దర్యాప్తునకు రాష్ట్రం ముందుకొస్తే కేంద్రం పరిశీలిస్తుందని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి తెలిపారు. ఒడిశాలో బీజేపీ వచ్చాక అక్కడి ప్రభుత్వంతో అనుమతులపై చర్చించాను. నైనీ బొగ్గు గనులకు చివరి పర్మిషన్ వచ్చాక పనులు ఎందుకు ఆలస్యం చేశారు? బీఆర్ఎస్ హయాంలోనూ అనేక అక్రమాలు జరిగాయి. ఆరోజు కొందరు వ్యక్తులకు లాభంగా చేకూరేలా వ్యవహరించారు. సింగరేణి అక్రమాలపై సీబీఐదర్యాప్తు జరగాలి. రాష్ట్రం ముందుకొస్తే కేంద్రం పరిశీలిస్తుంది. సింగరేణి మైనింగ్కు ముందుకు వస్తే, చెయ్యలేమని ప్రైవేట్ కు కట్టబెట్టారు. సంస్థని బెదిరించి లేఖ రాయించారు. ఈ వివాదంలోకి నన్ను కూడా లాగుతున్నారు. బీఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు ఏం చేసింది.. సింగరేణి భవిష్యత్తు ప్రమాదకరంగా మార్చారు. సంస్థను పూర్తిగా ప్రక్షాళన చేయాలని అన్నారు. కలో ఇండియాలో విలీనంపై మాట్లాడుతూ పరిశీలిస్తున్నామని అన్నారు. మెట్రో రెండో దశ తదితర అంవాలపైనా ఆయన తన అభిప్రాయాలు వెల్లడించారు. అందుకే సిఎంకు లేఖరాశానని అన్నారు.

# మేడారంలో జాతర సందడి

మొదటిపేజీ తరువాయి..

– అంగరంగ వైభవంగా నిర్వహించారు. బుధవారంఉదయాన్నే మేడారం సమ్మక్క దేవత పూజరులు సిద్దబోయిన, కొక్కెర, మ్లలెల, వంశీయులు, నె రాలమ్మ పూజారులు కాక వంశీయులు వారి వారి ఇళ్లను శుభ్రం చేసుకున్నారు. అనంతరం పిల్లాపాపలతో సహా పవిత్ర స్నానాలు చేశారు. సమ్మక్క పూజారులు మేడారం గుడికి సారల మ్మపూజారులు కన్నెపెల్లి గుడికి వెళ్లి గుడులను పవిత్ర గోదావరి జలంతో శుద్ధి చేశారు. అనంతరం సమ్మక్క పూజారి ఆయన సిద్ధబో యిన నితిన్, సారలమ్మ పూజారి అయిన కాక సారయ్య ఇండ్ల వద్ద డోలు వాయిద్యాల నడుమ మామిడాకు తోరణాలను కట్టారు. అక్కడినుం డి పూజారులు ఆడపడుచులు (ఆడబిడ్డలు) పూజా సామగ్రితో మంగళ హారతులతో ఆయా గుడులకు చేరుకున్నారు. ఆడబిడ్డలు అడవి నుంచి తెచ్చిన పుట్ట మన్నుతో గుడులను అలికి ముగ్గులు వేశారు. అనంతరం పూజారులు డోలు వాయిద్యాల నడుమ బొడ్రాయి, ముత్యా లమ్మ, భూలక్ష్మి, మహాలక్ష్మి లకు నూతన వస్త్రా లు పెట్టి పసుపు కుంకుమ పెట్టి కొబ్బరికాయలు కొట్టి పూజలు చేశారు. అక్కడ



నుంచి నేరుగా ఆలయం ముందు బురికా స్తంభాలతో తోరణా నికి చీడపీడలు రాకుండా కోడిపిల్ల, సొరకాయ, మిరపకాయ, మామిడి, వేప మండలు కట్టి తోరణం కట్టారు. అనంతరం గ్రామ పొలిమే రలల్లో బూరిక చెట్లతో తోరణాలు కట్టారు. సాయంత్రం డోలు వాయిద్యాల నడుమ గద్దెల వద్దకు చేరుకొని రహస్య పూజలు చేశారు. దీంతో మహాజాతరకు అంతా సిద్ధమ ని పూజారులు తెలిపారు. ఇదిలావుంటే గత వారం రోజులుగా భక్తుల పెద్ద ఎత్తున పోటెత్తారు. భారీగా తరలి వస్తున్నారు. దీంతో పోలీసులు ప్రత్యేక చర్యలు తీసుకున్నారు.



# రుచుల రారాజు 'కార్తికేయ రెస్టారెంట్ అండ్ కేఫ్'

## దినదిన అభివృద్ధి చెందుతూ ప్రజలను మన్నుల పొందుతున్న కార్తికేయ రెస్టారెంట్ అండ్ కేఫ్

## అనతికాలంలోనే నూతన కౌంటర్ ప్రారంభం

ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి:

నూతన బస్టాండ్ దగ్గరలో ప్రజల మన్ననలతో విజయపథంలో కార్తికేయ రెస్టారెంట్ అచ్చమైన తెలుగు రుచులకు,నాణ్యమైన భోజనానికి కేరాఫ్ అడ్రస్‌గా నిలుస్తున్న కార్తికేయ రెస్టారెంట్ అండ్ కేఫ్ అనతి కాలంలోనే విశేష ప్రజాదరణ పొందింది. కస్టమర్ల అభిరుచులకు అనుగుణంగా,ఇంటి భోజనాన్ని తలపించేలా అందిస్తున్న రుచులు ఈ హోటల్‌ను దినదిన ప్రవర్ధమానంగా అభివృద్ధి చేస్తున్నాయి. మరొక మైలురాయి నూతన కౌంటర్ ప్రారంభం కార్తికేయ గ్రూప్ ఆధ్వర్యంలో ఇప్పటికే విజయవంతంగా నడుస్తున్న సెల్ పాయింట్,రెస్టారెంట్ వరుస విజయాలను అందుకుంటున్నాయి. ఈ క్రమంలో, కస్టమర్ల తాకిడి మరియు వారి అభ్యర్థన మేరకు కార్తికేయ యాజమాన్యం మరొక నూతన కౌంటర్‌ను ఘనంగా ప్రారంభించింది. దీని ద్వారా మరిన్ని వైవిధ్యభరి తమైన వంటకాలను, వేగవంతమైన సేవలను ప్రజలకు అందుబాటులోకి తీసుకురావడం జరిగింది. యాజమాన్యం స్పందన ఈ సందర్భంగా బొజ్జ వినోద్ కుమార్ మాట్లాడుతూ, తమ సంస్థపై ప్రజలు చూపిస్తున్న ఆదరాభిమా నాల పట్ల హర్షం వ్యక్తం చేశారు. ఆయన మాట్లాడుతూ కార్తికేయ రెస్టారెంట్ అండ్ కేఫ్‌ను ఇంతగా ఆదరిస్తున్న ప్రతి ఒక్కరికీ పేరుపేరునా ధన్యవాదాలు.కస్టమర్ల నమ్మకమే మా విజయ రహస్యం. తెలుగు వారి ప్రాచుర్యం పొందిన రుచులను, పరిశుభ్రమైన వాతావర ణంలో అందించడమే మా లక్ష్యం. ఈ నూతన కౌంటర్ ప్రారంభోత్సవం సందర్భంగా మా శ్రేయోభిలాషులకు, కస్టమర్లకు ప్రత్యేక శుభాకాంక్షలు తెలియజేస్తున్నాను," అని పేర్కొన్నారు.ప్రత్యేకతలు నమ్మకమైన నాణ్యత, సరసమైన ధరలు ప్రతి వంటకంలోనూ అచ్చమైన తెలుగుదనం.నగరంలోనే అత్యుత్తమ సర్వీస్ అందించే కార్తికేయ రెస్టారెంట్.అండ్ కేఫ్అభివృద్ధి పథంలో దూసుకుపోతున్న కార్తికేయ సంస్థ భవిష్యత్తులో మరిన్ని శాఖలను విస్తరించి, ప్రజలకు మంచి ఆహారం అందించాలని ప్రజలు దీవెనలు నాపై ఉండాలని కోరుకుంటున్నా రెస్టారెంట్ కె అధినేత వినోద్ కుమార్ అన్నారు.

Printed and Published by V. SRINIVAS REDDY on behalf of M/S SAI KRISHNA PUBLICATIONS Owned by M/S SAI KRISHNA PUBLICATIONS Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industrial Estate, IDA, Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at H.No. 1-2-79/4/A, Shanthi Nagar, Adilabad, Adilabad Dist, Telangana. Editor: V. SRINIVAS REDDY, RNI No. TELTEL/2008/24799, Ph No: 9440231967